అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :200 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 25 - జనవరి - 2026

## 20 వేల మంది విద్యార్థులతో 'వందేమాతరం' - ప్రత్యేక ఆకర్షణగా భారీ త్రివర్ణ పతాకం



విశాఖకు చెందిన యునైటెడ్ స్టూడెంట్స్ నెట్ వర్క్ సంస్థ ఆధ్వర్యంలో 25 వేల చదరపు అడుగుల త్రివర్ణ పతాక ప్రదర్శన

వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో వేడుకలు

స్వాతంత్ర్య ఉద్యమంలో దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలోని నన్నయ విశ్వవిద్యాలయంలో భారీ వేడుకలు నిర్వహించారు. దాదాపు 20 వేల మందికి పైగా విద్యార్థులతో వందేమాతరం గీతాలాపన చేశారు. నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రసన్నశ్రీ ఆధ్వర్యంలో అనుబంధ కళాశాలల నుంచి కూడా అనేక మంది విద్యార్థులు తరలివచ్చారు. వచ్చిన విద్యార్థులు కూడా సామూహిక వందేమాతరం గేయం ఆరాధనలో పాల్గొన్నారు. విశాఖకు చెందిన యునైటెడ్ స్టూడెంట్స్ నెట్ వర్క్ సంస్థ ఆధ్వర్యంలో సుమారు 25 వేల చదరపు అడుగుల త్రివర్ణ పతాకాన్ని మిగతా..2లో

## నాంపల్లిలోని ఫర్నిచర్ దుకాణంలో అగ్నిప్రమాదం



4 ఫైరింజన్లతో మంటలు అదుపుచేస్తున్న అగ్నిమాపక సిబ్బంది, భవనంలో ఇద్దరు పిల్లలు, తల్లి చిక్కుకున్నట్లు స్థానికుల వెల్లడి

హైదరాబాద్ నాంపల్లిలోని ఓ ఫర్నిచర్ గోడౌన్ లో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు, హైడ్రా, విపత్తు నిర్వహణ బృందం సహాయక చర్యలు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది 4 ఫైర్ ఇంజిన్ వాహనాలు, స్కైలిఫ్ట్ క్రేన్ సహాయంతో మంటలు ఆర్పుతున్నారు. కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్ : నాంపల్లిలోని బచ్చా క్రిస్టల్ ఫర్నిచర్ గోడౌన్ లో మధ్యాహ్నం మంటలు చెలరేగాయి. నాలుగంతస్తులున్న ఈ భవనంలోని అన్ని ఫ్లోర్లకు మంటలు వ్యాపించాయి. అగ్ని ప్రమాదంలో మొత్తం 6 మంది ప్రమాదంలో చిక్కుకోగా అందులో వాచ్ మెన్ కుటుంబంలోని ఇద్దరు పిల్లలు, మరో కుటుంబంలోని నలుగురు పెద్దవారు ఉన్నారు. పిల్లల తల్లిదండ్రులు లక్ష్మి, యాదమ పని నిమిత్తం బయటకు వెళ్లారు. మిగతా..2లో

## నైనీ టెండర్ రద్దు చేశారంటే స్కాం జరిగినట్టే కదా



★ తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

★ నైనీ టెండర్ రద్దు చేశారంటే.. స్కాం జరిగినట్టే కదా అని ప్రశ్నించారు.

హైదరాబాద్, జనవరి24 : తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. నైనీ టెండర్ రద్దు చేశారంటే.. స్కాం జరిగినట్టే కదా? అని ప్రశ్నిస్తూ.. మిగతా..2లో

## నేతగా కాదు వ్యూహకర్తగా కవిత: మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ ప్రయోగం...

- ఉమ్మడి కరీంనగర్ నుంచే ప్రభావం..? సింహం గుర్తుతో మళ్లీ రాజకీయ చర్చ
- మున్సిపల్ ఎన్నికలే లక్ష్యం...ఫార్వర్డ్ బ్లాక్ బీఫాంలపై కవిత పట్టు...
- సింహం గుర్తు చుట్టూ కవిత వ్యూహం..
- మున్సిపల్ ఎన్నికల్లో కొత్త రాజకీయ సమీకరణలు...



మిగతాది 2లో



తెలంగాణబ్యూరో/ జనవరి 24 : తెలంగాణ రాజకీయాలు మరోసారి కీలక మలుపు తిరుగుతున్నాయి. జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాజకీయ వ్యూహాలు రాష్ట్రవ్యాప్తంగా చర్చకు కేంద్ర బిందువుగా మారాయి. రాబోయే మున్సిపల్ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని సింహం గుర్తు చుట్టూ కొత్త రాజకీయ సమీకరణాలను ఆమె రూపొందిస్తున్నట్టు రాజకీయ వర్గాల్లో బలమైన సంకేతాలు వినిపిస్తున్నాయి. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో కుదిరిన తాజా అవగాహన ఒప్పందం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఉత్కంఠను రేపుతోంది. హైదరాబాద్‌లో శుక్రవారం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర అధ్యక్షుడు సహా ముఖ్య నేతలతో కల్వకుంట్ల కవిత నిర్వహించిన భేటీ రాజకీయంగా అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయి



- కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ షాకింగ్ కామెంట్స్ చేశారు.
- గతంలో కేసీఆర్ కుటుంబమే సింగరేణిని దోచుకుందని ఆరోపించారు.

హైదరాబాద్, జనవరి24 : కాంగ్రెస్ , బీఆర్ఎస్ కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ షాకింగ్ కామెంట్స్ చేశారు. మిగతా..2లో

## ఎక్కడ ఉంటే అక్కడ ఓట్ల చోరీ.. గుజరాత్‌లో ఓట్ల తొలగింపుపై రాహుల్ తీవ్ర ఆరోపణలు



- కేంద్ర ప్రభుత్వం, బీజేపీ లక్ష్యంగా లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
- ఎక్కడ ఉంటే అక్కడ ఓట్ల చోరీ.. గుజరాత్‌లో ఓట్ల తొలగింపుపై రాహుల్ తీవ్ర ఆరోపణలు

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం, బీజేపీ లక్ష్యంగా లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మిగతా..2లో

## గిరిజనుల గొంతు నొక్కుతున్నారు'

### నికోబార్ ప్రాజెక్టుపై కాంగ్రెస్ స్పందన

- ❖ కోర్టుల్లో కేసులు ఉన్నా ఆగని పనులు- గిరిజనులను బెదిరిస్తున్న అధికారులు
- ❖ పూర్వీకుల భూములు లాక్కునే కుట్ర- సోనియా గాంధీ హెచ్చరికలు బేఖాతర్
- ❖ రాజ్యాంగ చరిత్రను గుర్తు చేసుకున్న కాంగ్రెస్



ఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం పర్యావరణానికి పెను ముప్పుగా మారే 'గ్రేట్ నికోబార్ ప్రాజెక్టు'ను మొండిగా ముందుకు తీసుకెళ్తోందని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఆయన ఈ అంశంపై కేంద్రం తీరును ఎండగట్టారు. నికోబార్ దీవుల్లోని ఆదివాసీ గిరిజనుల హక్కులను కాలరాస్తున్నారని, వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కోర్టుల్లో కేసులు నడుస్తున్నా, పర్యావరణవేత్తలు గగ్గోలు పెడుతున్నా, మోదీ ప్రభుత్వానికి మాత్రం చీమ కుట్టినట్లయినా లేదన్నారు. వారి ఉదాసీన వైఖరి దేశానికి ప్రమాదకరమని ఆయన మండిపడ్డారు. ఇదే సమయంలో భారత రాజ్యాంగంపై సంతకాలు చేసి నేటికి 76 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని కూడా జైరాం రమేశ్ గుర్తు చేసుకున్నారు. మిగతా..2లో

## విదేశాలతో కుదుర్చుకునే ఒప్పందాలు దేశ యువతకు కొత్త అవకాశాలు

- ❖ రోజ్‌గార్ మేళాలో జాబ్స్ పొందిన 61వేల మందికి ప్రధాని పిలుపు
- ❖ అపాయింట్‌మెంట్ లెటర్లు పంపిణీ చేసిన మోదీ
- ❖ దేశ రక్షణ, ఆరోగ్య, విద్యా, ఇంధన రంగాలను బలోపేతం చేయాలని వెల్లడి


వివరాలు 2లో..

ఢిల్లీ : ప్రపంచ దేశాలతో భారత్ కుదుర్చుకుంటున్న వాణిజ్య, వలస విధానాల ఒప్పందాలు కూడా దేశ యువతకు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. నూతన అవకాశాలు భారత గడ్డపైన, విదేశాల్లోనూ ఏర్పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో యువత భారత్‌లో ఉన్నారని, వారికి ఉపాధి అవకాశాలను కల్పించే అంశానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వెల్లడించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన 18వ రోజ్‌గార్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన 61వేల మందికిపైగా యువతకు అపాయింట్‌మెంట్ లెటర్లను అందజేసే కార్యక్రమాన్ని శనివారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈసందర్భంగా యువతను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

**ఎఫ్‌డీఐలు ఎంతగా పెరిగితే, అంతగా ఉద్యోగ అవకాశాలు**

## కిటకిటలాడుతున్న తిరుమల.. సర్వదర్శనానికి 24 గంటలు


2

★ శ్రీవారి దర్శనానికి పోటెత్తుతున్న భక్తులు

★ భక్తులతో నిండిపోయిన అన్ని కంపార్టుమెంట్లు

★ నిన్న స్వామిని దర్శించుకున్న 69,726 మంది భక్తులు

అమరావతి : కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి కొలువుదీరిన పుణ్యక్షేత్రం తిరుమల భక్తులతో కిటకిటలాడుతోంది.

## 'పోరు వద్దు ఊరు ముద్దు'...

- ▶▶ రామగుండం పోలీసుల ఎదుట 8మంది మావోయిస్టుల లొంగుబాటు...
- ▶▶ తెలంగాణ పునరావాస పథకాలపై నమ్మకం...జనజీవన స్రవంతిలోకి అడుగు


మిగతాది 2లో

గోదావరిఖని/జనవరి 24 : నిషేధిత సీపీఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన మిలీషియా, కోరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీకి చెందిన ఎనిమిది మంది సభ్యులు శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిశోర్ ఝా ఐపీఎస్ ఎదుట లొంగిపోయారు. తెలంగాణ ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, లొంగిపోయిన మావోయిస్టుల పట్ల ప్రభుత్వం చూపుతున్న ఆదరణ, పునరావాస పథకాలపై నమ్మకంతో



తాము కుటుంబాలతో కలిసి ప్రశాంత జీవితం గడపాలనే నిర్ణయానికి వచ్చి లొంగుబాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మరియు తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో క్రియాశీలకంగా పనిచేసిన ఈ ఎనిమిది మంది మావోయిస్టులు గతంలో మిలీషియా కమాండర్‌గా, కోరియర్‌గా, సాంస్కృతిక ప్రచారకర్తలుగా, స్థానిక కమిటీ సభ్యులుగా పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన్నారు. వీరిలో ఒకరు తెలంగాణకు చెందినవారిగా గుర్తించగా, మిగిలిన ఏడుగురు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా గాంగేలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గంపుర్ గ్రామానికి చెందినవారిగా వెల్లడించారు. మావోయిస్టు పార్టీ అజ్ఞాత జీవితం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులు, కుటుంబాల నుంచి దూరమవడం, నిరంతర భద్రతా ఒత్తిళ్లు వంటి కారణాలతో సాధారణ జీవనంలోకి

## విశాఖ ఉక్కుపై కేంద్రం ప్రత్యేక దృష్టి కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ


2లో

- విశాఖ ఉక్కుపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు.
- కేంద్రం పాలసీకి విరుద్ధంగా రాష్ట్ర ప్రజల సెంటిమెంట్, రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చారని పేర్కొన్నారు.

మొదటి పేజి తరువాయి

# ‘పోరు వద్దు-ఊరు ముద్దు’...

రావాలనే నిర్ణయానికి వచ్చామని లొంగిపోయిన వారు పోలీసులకు తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ, లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు తెలంగాణ ప్రభుత్వం అందించే పునరావాస పథకాలన్నీ వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు. జీవనోపాధి, ఉపాధి అవకాశాలు, ఆర్థిక సహాయం, సామాజిక పునరావాసం వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తి స్థాయిలో తోడ్పాటు అందిస్తుందని స్పష్టం చేశారు. ఆయుధాలు, అజ్ఞాత జీవితం వదిలి జనజీవన స్రవంతిలో కలవాలంటూ అజ్ఞాత మావోయిస్టులకు పోలీస్ శాఖ తరఫున ఆయన పిలుపు నిచ్చారు. తెలంగాణలో మావోయిస్టు పార్టీలోకి కొత్త రిక్రూట్మెంట్ పూర్తిగా తగ్గిపోయిందని, యువత చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉంటోందని పోలీస్ అధికారులు పేర్కొన్నారు. చదువుకుంటున్న యువకులు ఎవరూ మావోయిస్టు పార్టీలో చేరడం లేదని, అభివృద్ధి దిశగా రాష్ట్రం ముందుకెళ్తున్న తరుణంలో హింసా మార్గం అవసరం లేదని అన్నారు. అజ్ఞాతంలో ఉన్న అదిలాబాద్, కరీంనగర్ జిల్లాలకు చెందిన మావోయిస్టులు కూడా తమ గ్రామాలకు తిరిగి వచ్చి శాంతియుత జీవితం గడపాలని కోరారు. ఈ లొంగుబాటు సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, భీమేష్, ఆర్ఐ శేఖర్, ఆర్ఎస్ఐలు వెంకట్, శివ తదితర అధికారులు పాల్గొన్నారు. “పోరు వద్దు ఊరు ముద్దు, ఆయుధాలు విడిచి జనజీవనంలో కలవండి” అనే నినాదంతో పోలీస్ శాఖ మావోయిస్టులకు మరోసారి స్పష్టమైన ఆహ్వానం ఇచ్చింది.

## 20 వేల మంది విద్యార్థులతో ‘వందేమాతరం‘
# ప్రత్యేక ఆకర్షణగా భారీ త్రివర్ణ పతాకం

ఈ కార్యక్రమంలో ప్రదర్శించారు. జాతీయ జెండా వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుర్గేశ్ , తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు. నేటితరం విద్యార్థుల్లో దేశభక్తి భావం పెంపొందించేందుకు చేపట్టిన వందేమాతరం గేయం ఆలాపన అభినందనీయమని మంత్రి దుర్గేశ్ అభిప్రాయపడ్డారు. ఇదే స్ఫూర్తితో దేశ అభివృద్ధికి అందరూ అంకితం కావాలని దుర్గేశ్ పిలుపునిచ్చారు. వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు వేల సంఖ్యలో తరలివచ్చి వందేమాతరం గేయం ఆలాపనలో విజయవంతంగా పాల్గొని ప్రేరణ పొందటం గొప్ప విషయమని నన్నయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య ప్రసన్న శ్రీ అన్నారు.

20 వేల మంది విద్యార్థులతో ‘వందేమాతరం‘ – ప్రత్యేక ఆకర్షణగా భారీ త్రివర్ణ పతాకం (జుం)

ఆధునిక సాహితీ సామ్రాట్టు : 1875, నవంబరు 7న ‘వందేమాతరం. సుజలాం సుఫలాం, మలయజ శీతలాం, సస్యశ్యామలాం మాతరం. శుభ్రజ్యోత్స్న పులకిత యామినీం, ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం, సుహాసినీం, సుమధుర భాషిణీం, సుఖదాం వరదాం మాతరం. వందేమాతరం.‘ ఈ రెండు పాదాలనూ బంకిమ్‌చంద్ర రాశాడని చెప్తుంటారు. అప్పటికే అతను బెంగాల్‌లో ఆధునిక సాహితీ సామ్రాట్టుగా ఎంతో సుప్రసిద్ధుడు. అంతేకాకుండా వచన రచనలో కూడా బంకిమ్‌చంద్ర సిద్ధహస్తుడు. నవలా ప్రక్రియను భారతదేశానికి పరిచయం చేసినవాడిగా కూడా ఎంతో సుపరిచితుడు. బంకిమ్‌చంద్ర రాసిన అనుశీలన మిత్ర, దుర్గేశనందిని వంటి నవలలు బెంగాల్‌లో కొత్తతరం పాఠకులను ఆకట్టుకుంటున్న సమయంలో ఆయన రాసిన ‘వందేమాతరం‘ మాత్రం పండితులకి అంతగా నచ్చలేదు.

వందేమాతరానికి ఎన్నో ప్రత్యేకతలు :

వందేమాతరానికి, జనగణమనకీ సమాన హోదాయే ఉన్నా ‘జనగణమన‘ పాడటానికి చాలా కట్టుబాట్లు ఉన్నాయి. ఆ బాణీని ఎవరూ మార్చకూడదు, పాడే సమయం (52 సెకన్లు) కూడా మారకూడదు. వందేమాతరానికి మాత్రం అటువంటి పరిమితులు లేవు కాబట్టే ఇప్పటికీ కొన్ని వేల వెర్షన్లు వచ్చాయి. బీబీసీ వరల్డ్ సర్వీస్ నిర్వహించిన అంతర్జాతీయ పోల్‌లో, ప్రపంచ ప్రసిద్ధ జాతీయ గేయాల్లో వందేమాతరం రెండో స్థానం అందుకుంది. దీనిలోనే ఐర్లాండ్ స్వాతంత్ర్య దినోత్సవ గీతానికి మొదటి స్థానం దక్కింది. ప్రతిరోజూ దూరదర్శన్‌లో సుప్రభాత గీతంగా వినిపించే వందేమాతరానికి ఎటువంటి నేపథ్య సంగీతం కూడా ఉండదు. దానికి కూడా ఇదే కారణమని అంటారు. 1947 ఆగస్టు 15, మనకు స్వాతంత్ర్యం వచ్చిన రోజు. అదే రోజున ప్రఖ్యాత సంగీతకారుడు ఓమ్‌ప్రకాశ్ పార్లమెంటులో వందేమాతర గీతాన్ని పాడారు. ఏ వాయిద్య సంగీతమూ లేకుండా, అచ్చమైన గాత్రాన్ని ఆయన పార్లమెంటులో వినిపించారు.

## విశాఖ ఉక్కుపై కేంద్రం ప్రత్యేక దృష్టి
# కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

విశాఖపట్నం, జనవరి24 : విశాఖపట్నం ఉక్కుపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు. కేంద్రం పాలసీకి విరుద్ధంగా రాష్ట్ర ప్రజలు సెంటిమెంట్, రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ఒడుదుడుకులు లేకుండా నడుస్తోందనే నమ్మకం తమకు ఉందని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్లాంట్‌పై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు స్టీల్ ప్లాంట్‌లో ఉన్న సీఐఎస్ఎఫ్ సిబ్బందిని తగ్గించామని ఆయన అన్నారు.

పొత్తులపై అధినాయకత్వానిదే తుది నిర్ణయం..

సాగర్ మాల కన్వెన్షన్‌లో సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం 18వ రోజ్‌గార్ మేళా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు సీఐఎస్ఎఫ్ ఐజీ శర్వాణన్, సీఐఎస్ఎఫ్ డీఐజీ డా.రాఘవేంద్ర కుమార్, పోర్టు సెక్రెటరీ రమణమూర్తి హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం విభాగాల్లో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ వర్మ ప్రసంగిస్తూ.. రాబోయే మూడు నెలల్లో కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు జరగబోతున్నాయని ప్రస్తావించారు. పొత్తులపై అధినాయకత్వానిదే తుది నిర్ణయం తీసుకుంటుందని చెప్పుకొచ్చారు. ఫిబ్రవరి 4న స్టీల్ కార్యదర్శి విశాఖ స్టీల్ ప్లాంట్‌కు వస్తున్నారని శ్రీనివాస వర్మ తెలిపారు.

తమిళనాడులో ఎన్డీఏ ప్రభుత్వం..

తమిళనాడులో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడుతుందనే నమ్మకం తమకుందని ధీమా వ్యక్తం చేశారు శ్రీనివాస వర్మ. మూడు రాష్ట్రాల్లో ఎన్డీఏ ప్రభుత్వం విజయం సాధిస్తుందని కాంక్షిస్తున్నట్టు చెప్పారు. ఎన్టీఆర్ తర్వాత రాజకీయాల్లో సినీ గ్లామర్ వర్కౌట్ కావడం లేదన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బలమైన నాయకుడని.. ఏపీలో కలిసి పోటీ చేయడం వలన తమ కూటమి విజయం సాధించిందని తెలిపారు. దేశంలో ప్రధాని మోదీ పాలనపై విశ్వాసం ఉందని.. మోదీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని వివరించారు. సినీ గ్లామర్‌కు మించిన స్టార్ ప్రధాని నరేంద్రమోదీ అని అభివర్ణించారు. భారత ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టాక.. ఉద్యోగాల భర్తీకి మిషన్ మోడ్‌లో ముందుకు వెళ్తున్నారని వెల్లడించారు. ఇప్పటివరకు 17 రోజ్‌గార్ మేళాలు నిర్వహించినట్లు శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు.

# నైనీ టెండర్ రద్దు చేశారంటే స్కాం జరిగినట్టే కదా..

ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారాయన. సింగరేణి బొగ్గు, సోలార్ టెండర్ల వ్యవహారంపై భట్టి విక్రమార్క నిర్వహించిన ప్రెస్‌మీట్‌పై హరీశ్‌రావు స్పందించారు.

సోలార్ స్కాంపై మౌనమెందుకు.?

‘భట్టీ.. మసిబూసి మారేడుకాయ చేయకండి. సోలార్ స్కాంపై మీ మౌనం ఎందుకు? సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది కోసమే ఈ తతంగమంతా నడిపిస్తున్నారు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని సూటిగా చెప్పలేక.. అసలు విషయాలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారు. నైనీ టెండర్ రద్దు చేయడమే అవినీతికి నిదర్శనం. అదే తరహాలో పిలిచిన మిగిలిన టెండర్లనూ ఎందుకు రద్దు చేయడం లేదు. బొగ్గు కుంభకోణంలో అవినీతి జరగలేదని చెప్పకుండా బీటింగ్ అరౌండ్ ద బుష్ లా ఏదో చెప్పి, మసిబూసి మారేడు కాయ చేశారు. మీరెన్ని సాకులు చెప్పినా మీ కాంగ్రెస్ పాలనలో బొగ్గు కుంభకోణం జరిగింది నిజం. అందులో రేవంత్ రెడ్డి బావమరిది రింగ్‌మెన్‌గా పాత్ర పోషించింది నిజం. నేను సూటిగా అడుగుతున్నా.. ఏ స్కాం జరగకపోతే నైనీ టెండర్లను రద్దు చేస్తున్నట్లు ఎందుకు ప్రకటించారు నిన్న నేను బయటపెట్టిన మరో కుంభకోణం.. సోలార్ పవర్ స్కాం గురించి ఎందుకు ఒక్కమాట కూడా నేటి ప్రెస్ మీట్‌లో మాట్లాడలేదు’ అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

అన్ని టెండర్లను రద్దు చేయలేదెందుకు?

‘నైనీని రద్దు చేసినట్లే మిగతా అన్ని టెండర్లను ఎందుకు రద్దు చేయడం లేదు సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనను బీఆర్ఎస్ మీద నెట్టే ప్రయత్నం చేయడం వల్ల నిజాలు అబద్ధాలైపోవు. జరిగిన స్కాములు.. స్కీములుగా మారిపోవు. ‘నైనీని ఎందుకు రద్దు చేసినట్లు? ఇదే సైట్ విజిట్ విధానం సింగరేణిలోనూ అమలు చేశామని ఇప్పటికైనా ఒప్పుకున్నందుకు ధన్యవాదాలు. సైట్ విజిట్ అమలైంది, నైనీ రద్దు జరిగిందంటే..

## విదేశాలతో కుదుర్చుకునే ఒప్పందాలు
# దేశ యువతకు కొత్త అవకాశాలు

‘యువతకు కొత్త అవకాశాలను సృష్టించే దిశగా భారత ఆర్థిక వ్యవస్థ శరవేగంగా పురోగమిస్తోంది. ఎంతోమందికి కొత్త అవకాశాలను సృష్టిస్తోంది. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో భారత్‌పై విశ్వాస భావన పెరుగుతోంది. ఫలితంగా భారత యువతకు విదేశాల్లోనూ కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయి. కేవలం దశాబ్ద కాలంలో స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ)ని రెట్టింపు చేసుకున్న ఏకైక దేశం భారత్ మాత్రమే. మునుపెన్నడూ లేని రీతిలో ఇప్పుడు పెద్దసంఖ్యలో ప్రపంచ దేశాలు భారత్‌లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెడుతున్నాయి. 2014 నాటితో పోలిస్తే, ఇప్పుడు భారత మార్కెట్‌లో రెండున్నర రెట్లు ఎక్కువ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు(ఎఫ్‌డీఐ) ఉన్నాయి. ఇవి ఎంతగా పెరిగితే, యువతకు అంతగా ఉద్యోగ అవకాశాలు ఏర్పడుతాయి‘ అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

1950లో ఈ రోజునే జనగణమన, వందేమాతరంలకు గుర్తింపు

‘ఈ ఏడాది మీ అందరి జీవితాల్లోకి సంతోషాలు రావాలి. జనవరి 23నే మనం వసంత పంచమిని జరుపుకున్నాం. మీ జీవితాల్లోనూ నవ వసంతం వెల్లివిరియాలి. జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ్ దివస్ పేరిట జరుపుకున్నాం. జనవరి 25న జాతీయ ఓటర్ల దినాన్ని జరుపుకోబోతున్నాం. జనవరి 26న రిపబ్లిక్ డేను జరుపుకోబోతున్నాం. ఈ రోజు(జనవరి 24) కూడా ప్రత్యేకమైంది. 1950లో సరిగ్గా ఇదే రోజున జనగణమనను జాతీయ గీతంగా, వందేమాతరంను జాతీయ గేయంగా భారత రాజ్యాంగం గుర్తించింది. ఈ శుభదినం రోజునే 61 వేల మందికిపైగా జాబ్ అపాయింట్‌మెంట్ లెటర్లను అందుకున్నారు. ఈ సందర్భంగా మీ అందరికీ నా అభినందనలు‘ అని ప్రధాని మోదీ తెలిపారు.

# నేతగా కాదు వ్యూహకర్తగా కవిత: మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ ప్రయోగం...

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి నాయకులు, మద్దతు దారులు ఒకే కామన్ సింబల్‌గా సింహం గుర్తుపై పోటీ చేయాలన్న అంశంపై విస్తృతంగా చర్చ జరిగినట్టు సమాచారం. దీనికి అనుగుణంగా ఫార్వర్డ్ బ్లాక్ బీఫాంలను జాగృతి తరఫున కవిత సమన్వయం చేసేలా అంగీకారం కుదిరినట్టు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. భారత రాష్ట్ర సమితికి గుడ్‌బై చెప్పి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన తరువాత కల్వకుంట్ల కవిత తెలంగాణలో కొత్త రాజకీయ వేదిక నిర్మాణంపై దృష్టి సారించిన విషయం తెలిసిందే. ప్రజా ఉద్యమాలు, సామాజిక అంశాలు, యువత మహిళల సమస్యలపై నిరంతరం స్వరం వినిపిస్తూ వచ్చిన ఆమె, ఇప్పుడు ఎన్నికల రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేయడానికి వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మున్సిపల్ ఎన్నికలను ఒక రాజకీయ ప్రయోగశాలగా మలుచుకుని, భవిష్యత్ రాజకీయాలకు పునాది వేయాలన్న లక్ష్యంతో కవిత ముందుకు సాగుతున్నారని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సింహం గుర్తుకు తెలంగాణ రాజకీయాల్లో ఇప్పటికే ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. గతంలో ప్రధాన పార్టీల్లో టికెట్లు దక్కని ఆశావాహులు ఫార్వర్డ్ బ్లాక్ తరఫున సింహం గుర్తుపై పోటీ చేసి విజయం సాధించిన సందర్భాలు ఉన్నాయి. ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఈ గుర్తుకు గట్టి ప్రభావం ఉందన్న అభిప్రాయం ఉంది. రామగుండం నుంచి కోరుకంటి చందర్ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో సింహం గుర్తుపై పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలవడం, అనంతరం గులాబీ కండువా కప్పుకోవడం ఇప్పటికీ రాజకీయ వర్గాల్లో ఉదాహరణగా ప్రస్తావించబడుతోంది. ఇలాంటి అనుభవాలే ఇప్పుడు కవిత వ్యూహానికి బలంగా మారుతున్నాయి. స్థానికంగా బలమైన నాయకత్వం ఉన్నప్పటికీ పార్టీల అంతర్గత రాజకీయాల కారణంగా టికెట్ దక్కని వారికి సింహం గుర్తు ఒక ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా మారే అవకాశం ఉందని భావిస్తున్నారు. జాగృతి వేదికగా ఫార్వర్డ్ బ్లాక్ బీఫాంలను సమన్వయం చేస్తూ ఒక సమూహ రాజకీయ శక్తిని నిర్మించాలన్న లక్ష్యంతో కవిత ముందుకు సాగుతున్నట్టు సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా జాగృతి కార్యకర్తలు, మద్దతు దారులు ఈ నిర్ణయంతో ఉత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ఒకే కామన్ సింబల్‌తో ఎన్నికల బరిలోకి దిగితే




ప్రచారంలో స్పష్టత, ఓటర్లలో గుర్తింపు మరింత పెరుగుతుందన్న నమ్మకం వారిలో ఉంది. అదే సమయంలో ఈ వ్యూహం ప్రధాన పార్టీలకు రాజకీయ సవాల్‌గా మారే అవకాశముందని విశ్లేషకులు అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యక్తిగత ప్రతిష్ఠ, స్థానిక సమీకరణాలే కీలకంగా ఉండే నేపథ్యంలో, సింహం గుర్తు చుట్టూ ఏర్పడుతున్న ఈ కొత్త రాజకీయ కూటమి ఎన్నికల ఫలితాలపై ఎంతవరకు ప్రభావం చూపుతుందన్న అంశంపై ఆసక్తి నెలకొంది. కల్వకుంట్ల కవిత పాత్ర ఇప్పుడు కేవలం ఒక నేతగా కాకుండా, వ్యూహకర్తగా, సమన్వయకర్తగా మారుతున్నదన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. పార్టీకి అతీతంగా ఒక సామాజికరాజకీయ వేదికను నిర్మిస్తూ, భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలన్న ఆమె ప్రయత్నాలు ఈ మున్సిపల్ ఎన్నికలతో మరింత స్పష్టంగా బయటపడే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. సింహం గుర్తు చుట్టూ సాగుతున్న ఈ రాజకీయ కదలికలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతాయా అన్నది వేచి చూడాల్సిందే.

మొదటి పేజి తరువాయి

# నాంపల్లిలోని ఫర్నిచర్ దుకాణంలో అగ్నిప్రమాదం

కానీ పిల్లలు అఖిల్ (11), ప్రణీత్ (7) ఆచూకీ ఇంకా తెలియరాలేదు. గత కొంతకాలంగా సెల్లార్ లో వాచ్ మెన్ కుటుంబం నివాసం ఉంటుంది. భవనంలో చిక్కుకున్న వారికోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. మంటల్లో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు రోబో సాయం – ఘటనాస్థలంలో సీపీ సజ్జనార్

ఘటనపై సీపీ సజ్జనార్: అగ్ని ప్రమాదంపై మధ్యాహ్నం 1.15 గంటలకు తమ సిబ్బందికి సమాచారం అందిందని సీపీ సజ్జనార్ అన్నారు. ప్రమాద సమయంలో భవనంలో వాచ్‌మెన్ కుటుంబసభ్యులు ఉన్నారని సీపీ తెలిపారు. అందులో ఇద్దరు యాదయ్య,లక్ష్మీ ప్రమాదం జరిగిన సమయంలో బయట ఉన్నారని వెల్లడించారు. పిల్లలు ప్రణీత్, అఖిల్ ప్రమాదం సమయంలో ఘటన స్థలంలోనే ఉన్నట్లు గుర్తించినట్లు సజ్జనార్ తెలియజేశారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయనీ, భవనంలో చిక్కుకున్న వారి కోసం రక్షించేందుకు ప్రయత్నిస్తున్నామని ఈ సందర్భంగా సజ్జనార్ పేర్కొన్నారు. రెస్క్యూ ఆపరేషన్ కు ఇంకా 3 గంటలు పట్టే అవకాశం ఉందనీ, రోబో ద్వారా లోపలికి వెళ్లేందుకు సిబ్బంది యత్నిస్తున్నారని వివరించారు. పొగ ఉండడం వల్ల రెస్క్యూ ఆపరేషన్ ఆలస్యమవుతుందని సీపీ సజ్జనార్ తెలిపారు. రోబో సాయంతో అగ్నిమాపక సహాయక చర్యలు : అధికారులు భవనం లోపల చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు రోబోను రంగంలోకి దింపారు. రోబో భవనం లోపలికి వెళ్లి చిక్కుకుపోయిన వారు ఎక్కడ ఉన్నారో గుర్తిస్తుందని తెలిపారు. మరోవైపు హైదరాబాద్ సీపీ సజ్జనార్, అగ్నిమాపక డీజీ విక్రమ్ సింగ్ మాన్ ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో మంటలు మొదలయ్యాయని ప్రమాద సమయంలో బయటపడ్డ సిబ్బంది చెబుతున్నారు. భవనంలో ఆరుగురు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. షాప్ ఓనర్ డ్రైవర్, ఓ వర్కర్ తో పాటు వాచ్ మెన్, ఆయన భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలుస్తోంది. భవనంలో చిక్కుకున్న వారి కోసం అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ఘటనా స్థలానికి చేరుకున్న సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.మంటలు పక్కనున్న భవనాలకు వ్యాపించకుండా ఫైర్ సిబ్బంది, హైడ్రా వేగంగా చర్యలు చేపట్టారు. అగ్ని ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాకే ప్రమాదానికి గల కారణాలు తెలుస్తాయని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. స్పందించిన నాంపల్లి ఎమ్మెల్యే: అగ్నిప్రమాదంపై ఎమ్మెల్యే మొహమ్మద్ మాజిద్ హుస్సేన్ స్పందించారు. ప్రస్తుతం ఇప్పుడు అదుపులో ఉందని ఆయన అన్నారు. అంతేకాకుండా లోపల షాప్ ఓనర్ డ్రైవర్, ఓ వర్కర్ తో పాటు వాచ్ మెన్, ఆయన భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. అయితే మొబైల్ ఫోన్లు మాత్రం స్విచ్ఛాఫ్ వస్తున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే



తెలియజేశారు. భవనంలో చిక్కుకున్న వారి కోసం అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలను చేపట్టారని ఎమ్మెల్యే మొహమ్మద్ మాజిద్ హుస్సేన్ స్పష్టం చేశారు. పరిసర భవనాలను క్లియర్ చేస్తున్న పోలీసులు : మంటలు పక్కనున్న భవనాలకు వ్యాపించకుండా ఫైర్ సిబ్బంది చర్యలు చేపట్టారు. జేసీబీ సాయంతో అగ్నిమాపక సిబ్బంది గోడను తొలగిస్తున్నారు. ఫర్నీచర్ దుకాణం కావడంతో మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. మంటల్లో చిన్నారులు : భవనంలో ఆరుగురు చిక్కుకుపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. షాప్ ఓనర్ డ్రైవర్, ఓ వర్కర్ తో పాటు వాచ్ మెన్, ఆయన భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలుస్తోంది. భవనంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. మంటలు వేగంగా వ్యాపించడంతో వారు బయటకు రాలేకపోయినట్లు ప్రమాదం నుంచి బయటపడ్డ ఇతర సిబ్బంది తెలిపారు.

# తెలంగాణకు ఆత్మగా ఉన్న సింగరేణిపై కొన్ని కట్టుకథలు వస్తున్నాయి

మొదటి పేజి తరువాయి




సింగరేణి అనేది ఒక అటానమస్ సంస్థ అని, సింగరేణి సంస్థలో ప్రతి నిర్ణయం మంత్రిమండలి వద్దకు రాదని భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణి సంస్థ ప్రొసీజర్స్ ప్రకారమే నిర్ణయాలు జరుగుతాయని అన్నారు. ఆరోపణలు రాగానే టెండర్లు రద్దు చేయాలని చెప్పి వెళ్లిపోయానని, తర్వాత అయినా తప్పు గ్రహించి మార్చుకుంటారని భావించానని తెలిపారు.

**తెలంగాణకు ఆత్మగా ఉన్న సింగరేణిపై కొన్ని కట్టుకథలు వస్తున్నాయి :**

సైట్ విజిట్ అనే నిబంధన కోల్ ఇండియా 2018లో పెట్టిందని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. కోల్ ఇండియా నిబంధన ప్రకారమే సైట్ విజిట్ తప్పనిసరి అని సింగరేణి సంస్థ 2021లో పెట్టిందని అన్నారు. 2018, 2021లో తాము అధికారంలో ఉన్నామా? అని ప్రశ్నించారు. సెంట్రల్ మైనింగ్, డిజైనింగ్ అండ్ ప్లానింగ్ అనే సంస్థ సైట్ విజిట్ అనే నిబంధన పెట్టిందని, కేంద్ర ఆధీనంలోని ఎన్ఎండీసీ కూడా 2021లో బిడ్డర్లు సైట్ విజిట్ సర్టిఫికెట్ అప్‌లోడ్ చేయాలని నిబంధన పెట్టిందని అన్నారు.దేశంలోని చాలా కేంద్ర ప్రభుత్వ సంస్థలు, రాష్ట్ర సంస్థలు సైట్ విజిట్ నిబంధనలు అమలు చేస్తున్నాయని, అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ రైల్వే, హిందూస్థాన్ కాపర్ లిమిటెడ్‌లోనూ ఇదే నిబంధన ఉందని, కాంట్రాక్టర్, వెండర్ సైట్ విజిట్ చేయాలని హెచ్‌పీసీఎల్‌లోనూ ఉందని గుర్తు చేశారు. “తెలంగాణ ఆస్తులు పరిరక్షించడం నా బాధ్యత. సింగరేణి ప్రాంతంలో మండుటెండల్లో పాదయాత్ర చేశాను. మంచి క్వాలిటీ ఉన్న బొగ్గు గనులను సింగరేణి సంస్థ దక్కించుకునేలా కృషి చేస్తున్నాం. సింగరేణి సంస్థ కేవలం బొగ్గుకే పరిమితం చేయకుండా కీలక ఖనిజాల మైనింగ్ చేపట్టేలా చేస్తున్నాం. నా పరువు, ప్రతిష్టకు భంగం కలిగేలా తప్పుడు కథనాలు రాశాను. 40 ఏళ్లుగా నేను సంపాదించుకున్న ప్రతిష్టను ఒక్క కథనంలో భంగం చేస్తానంటే ఊరుకోను. ఇప్పటికైనా వాస్తవం తెలుసుకుని తప్పు ఒప్పుకుంటారని ఆశిస్తున్నా.“- భట్టి విక్రమార్క, డిప్యూటీ సీఎం టెండర్లు దక్కించుకున్నది బీఆర్ఎస్ నేతలే : సైట్ విజిట్ అనే నిబంధన దేశంలో ఎక్కడా లేదన్నట్లు దుష్ప్రచారం చేశారని, ఒక పత్రిక దురుద్దేశంతో రాసిన కథనం ఆధారంగా ఒక నేత లేఖ రాశారని గుర్తు చేశారు. టెండర్లు రద్దు చేయకపోతే ప్రజల్లో అపోహలు పెరుగుతాయని వెంటనే రద్దుకు ఆదేశించానని గుర్తు చేశారు. మైనింగ్ సంస్థల్లో వాహనాలు నడుపుతున్న వారికి డీజిల్‌పై పన్ను మినహాయింపు దేశంలో ఎక్కడా లేదని, డీజిల్ చోరీ జరగకుండా చూడాలని ఆదేశించానని, నైనీ కోల్ బ్లాక్‌కు బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు పిలిచారని అన్నారు. సింగరేణిలో మొత్తం 25 కాంట్రాక్టులు జరిగితే 20 టెండర్లు బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని, సృజన్‌రెడ్డి మామ ఉపేందర్‌రెడ్డిని బీఆర్ఎస్‌లో చేర్చుకున్నది వాళ్లేనని, కాంట్రాక్టుల ఆశ చూపి కందాల ఉపేందర్‌రెడ్డిని బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారని తెలిపారు. సృజన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డితో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కల్యాణఖని ఓపెన్ టెండర్ దక్కించుకున్నది ఆర్.విద్యాసాగర్‌రావు సంస్థ అని, ఆర్‌జీ ఓసీ–2 టెండర్ దక్కించుకున్నది సీ–5 ఇంజినీరింగ్ సంస్థ, సీ–5 ఇంజినీరింగ్ డైరెక్టర్లు నిశాంత్‌రావు, మదన్‌మోహన్‌రావు బీఆర్ఎస్ నేతల బంధువులేనని తెలిపారు. ఎస్ఆర్‌పీ– ఓపీ2 టెండర్ సంస్థ దక్కించుకున్నది హర్ష కంపెనీ అని, తమ హయాంలో వేసిన 5 టెండర్లలో 4 టెండర్లు దక్కించుకున్నది బీఆర్ఎస్ నేతలేనని, పారదర్శక టెండర్ల వల్లే బీఆర్ఎస్ నేతలు కూడా టెండర్లు పొందగలిగారని భట్టి వివరించారు.

మొదటి పేజి తరువాయి


# గిరిజనుల గొంతు నొక్కుతున్నారు‘

బుల్డోజర్లతో విధ్వంసం

గ్రేట్ నికోబార్ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును జైరాం రమేశ్ తప్పుబట్టారు. “గ్రేట్ నికోబార్ ప్రాజెక్టు పర్యావరణానికి అత్యంత ప్రమాదకరమైనది. అయినా సరే ప్రభుత్వం దీనిని బుల్డోజర్లతో బలవంతంగా రుద్దుతోంది. కోల్‌కతా హైకోర్టులో దీనిపై పిటిషన్లు విచారణలో ఉన్నాయి. జాతీయ హరిత ట్రిబ్యునల్ కూడా ఈ కేసును పరిశీలిస్తోంది. నిపుణులు తమ ఆందోళనలను వ్యక్తం చేశారు. కానీ మోదీ ప్రభుత్వానికి ఇవేవీ పట్టడం లేదు. వారికి ఏదీ తేడా కలిగించడం లేదు“ అని జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. నికోబార్‌లో జరుగుతున్న దారుణాలను వివరిస్తూ ఒక మీడియా కథనాన్ని జైరాం రమేశ్ షేర్ చేశారు. “లిటిల్, గ్రేట్ నికోబార్‌లోని గిరిజన మండలి సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా యంత్రాంగం వారిని భయపెడుతోంది. తమ పూర్వీకుల భూములను ఈ ప్రాజెక్టు కోసం అప్పగించాలని ఒత్తిడి చేస్తోంది. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. అభివృద్ధి పేరుతో ఆదివాసీలను అణచివేయడం సరికాదు“ అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

### సోనియా గాంధీ హెచ్చరిక

గతంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్పర్సన్ సోనియా గాంధీ



కూడా దీనిపై స్పందించారని జైరాం రమేశ్ గుర్తు చేశారు. “సోనియా గాంధీ ఈ ప్రాజెక్టును ప్రణాళికాబద్ధమైన దుస్సాహసంగా అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు వల్ల ద్వీపంలోని స్థానిక గిరిజన తెగల ఉనికికే ప్రమాదం వాటిల్లుతుందని ఆమె హెచ్చరించారు. చట్టపరమైన, చర్చాపరమైన ప్రక్రియలను ప్రభుత్వం అపహాస్యం చేసిందని ఆమె గతంలోనే ఆరోపించారు. అయితే పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ మాత్రం అన్ని అనుమతులు తీసుకున్నామని, దేశాభివృద్ధికి ఇది అవసరమని సమర్థించుకుంటున్నారు“ అని చెప్పారు.

### అద్భుతమైన కళాఖండం

రాజ్యాంగం ప్రతుల తయారీ వెనుక ఉన్న కళాత్మకతను ఆయన వివరించారు. శాంతినికేతన్‌కు చెందిన ప్రముఖ కళాకారుడు నందలాల్ బోస్ నేతృత్వంలో కళాకారులు ఇందులో చిత్రాలు గీశారు. మొత్తం 22 అద్భుతమైన చిత్రాలు ఇందులో ఉన్నాయి. ఇంగ్లిష్ కాలిగ్రఫీని ప్రేమ్ బిహారీ నారాయణ్ రైజాదా అందించారు. హిందీ కాలిగ్రఫీని వసంత్ కె వైద్య రాశారు. లలిత కళా అకాడమీ దీనిని ఒక గొప్ప కళాఖండంగా అభివర్ణించింది. రాజ్యాంగంపై ఉన్న జాతీయ చిహ్నం వెనుక ఒక ఆసక్తికరమైన కథను జైరాం రమేశ్ పంచుకున్నారు. రాజ్యాంగం మొదటి పేజీలో జాతీయ చిహ్నమైన సింహాల బొమ్మ ఉంటుంది. దీనిని దీనానాథ్ భార్గవ అనే కళాకారుడు డిజైన్ చేశారు. అయితే ఆ సింహాలు అచ్చం నిజమైన సింహాల్లాగే ఉండాలని నందలాల్ బోస్ కోరారు. దీంతో దీనానాథ్ భార్గవ కోల్‌కతా జంతు ప్రదర్శనశాలకు వెళ్లారు. అక్కడ కొన్ని నెలల పాటు సింహాలను గమనించి, ఆ తర్వాతే ఆ బొమ్మను గీశారు. “సంతకాలు చేసిన రోజున సభ్యులంతా కలిసి గ్రూప్ ఫోటో దిగారు. అది చరిత్రలో నిలిచిపోయే దృశ్యం“ అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

మొదటి పేజి తరువాయి

# కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి సింగరేణిని దోచుకుంటున్నాయి

గతంలో కేసీఆర్ కుటుంబమే సింగరేణిని దోచుకుందని ఆరోపించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసిన ఆయన.. మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. కాంగ్రెస్ పాలనలో మంత్రులు, దళారులు దోచుకుంటున్నారని ఆరోపించారు. అందుకే ఒకరి అవినీతిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అవినీతిపై బీఆర్ఎస్ లేఖ రాస్తే.. బీఆర్ఎస్ అవినీతిపై కూడా విచారణ జరుపుదామా? అని మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెబుతున్నారని ప్రస్తావించారు.

దోపిడీపై విచారణ జరపాలి..

సింగరేణిలో రెండు పార్టీలు దోచుకున్న దోపిడీపై విచారణ జరపాలని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. 2014 నుంచి ఇప్పటివరకు సింగరేణిలో గనుల కేటాయింపు, జరిగిన దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణలో జరిగిన దోపిడీపై మాట్లాడుతుంటే.. గుజరాత్‌ను ఎందుకు లాగుతున్నారని ప్రశ్నించారు. సింగరేణి కార్మికులు పోరాటాలు చేసి తెలంగాణ సాధించుకుంటే.. ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఎక్కువ గనుల దోపిడీ ఇప్పుడు కొనసాగుతోందని ఆరోపించారు. సింగరేణిపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో టైంపాస్ చేయొద్దని బండి అన్నారు. సింగరేణి అవకతవకలకు సంబంధించిన రికార్డులన్నీ వెంటనే సీజ్ చేయాలని కోరారు. లేనిపక్షంలో అవి తారుమారు చేసే ప్రమాదముందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి చెల్లించాల్సిన రూ.42 వేల కోట్లు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సింగరేణిని అప్పుల పాల్జేసింది..

‘కేసీఆర్ పాలనలో సింగరేణిని దోచుకుంది ఆయన కుటుంబమేనని బండి సంజయ్ విమర్శించారు. ఆ సొమ్ముతోనే బీఆర్ఎస్‌ను ఇన్నాళ్లూ నడిపించారని ఆరోపించారు. ‘రూ.42 వేల కోట్ల సింగరేణి సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దోచుకుంది. సింగరేణిని అప్పుల పాల్జేసింది. ఎన్నికలకు ముందు సింగరేణిని లాభాల్లోకి తెస్తామంటారు. అధికారంలోకి వచ్చాక ఆ సొమ్మునంతా దారి మళ్లించడం పరిపాటైంది. సింగరేణి ప్రజలు, కార్మికులు రెండు పార్టీల తీరును చూసి




అసహ్యించుకుంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ తోడు దొంగలే. మా బాగోతం మీరు బయటపెడితే.. మీ బాగోతం మేం బయటపెడతామంటూ మాట్లాడుకుంటున్నారు. మరో వారం రోజుల తర్వాత సింగరేణి బాగోతాన్ని దారి మళ్లించేందుకు మరో అంశాన్ని తెరపైకి తెస్తారు. మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మేయర్, మున్సిపల్ ఛైర్మన్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుంది’ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

అక్షర విజేత

ఆదివారం-25-జనవరి- 2026

## నూతన ఫల పుష్పాలంకరణ వేడుకకు హాజరై చిన్నారుని ఆశీర్వదించిన నాయకులు



**అక్షర విజేత ,గణపురం :** గణపురం మండలం హనుమకొండ గోపాల్పూర్ లో గణపురం మండల కేంద్రానికి చెందిన గణపురం 9 వా వార్డ్ మెంబర్ కట్ట సదాలక్ష్మి మురళి కుమార్తె అయిన చి,యశశ్వినినూతన వస్త్రలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది .ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ,గ్రామ అధ్యక్షులు వార్డ్ మెంబర్ తిక్క సంపత్,బీజేవైఎం రాష్ట్ర నాయకులు మంద మహేష్, ఒకటో వార్డ్ మెంబర్ పాషికంటి రామకృష్ణ, 11 వార్డ్ మెంబర్ పసునూటి సౌమ్య శంకర్ ,మండఅశోక్, బండారి సదానందం, తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో వసంత పంచమి వేడుకలు



**అక్షర విజేత,రాయికల్:** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో శుక్రవారం రోజున వసంత పంచమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా అంగన్వాడి కేంద్రం 3, 4,5,6 కేంద్రాలలో శ్రీ సరస్వతి మాతను పూజించి అమ్మవారి ఆశీస్సులతో మూడు సంవత్సరాల పిల్లలకి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం జరిపించారు . అనంతరం పిల్లలందరికీ స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు . వి సువర్ణ, ఎ. సుజాత, ్గా. అనురాధ్గా. రమ్య, ఆయమ్మలు, సాయమ్మ, లావణ్య మరియు తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్





**అక్షర విజేత, రాయికల్:** రాయికల్ మున్సిపల్ కమిషనర్ గా శుక్రవారం రోజున కీర్తి నాగరాజు బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది శాలువలతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సరస్వతీదేవి అర్చన



వసంత పంచమి ఉత్సవాల్లో భాగంగా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో నెలకొల్పిన శ్రీ సరస్వతీ దేవి మండపం వద్ద శుక్రవారం దేవికి పూజలు నిర్వహించారు. వివిధ రకాల పువ్వులచే సరస్వతీ దేవి అర్చన పూజలు చేశారు. అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులచే సరస్వతీ దేవికి ప్రత్యేక ప్రార్థనలు చేయించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్ నర్సయ్య ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ లక్కాడి రాజరెడ్డి, పి.శ్రీనివాస్, వి.గంగరాజం, రవీందర్, పి. రాజశేఖర్ పి.రమేష్,యండి రాజమహ్మద్, ఎ.పద్మ.జి.తరంగిణి,ఎ.రజిత, యస్.శోభ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ముందస్తు జాతీయ ఓటర్ల దినోత్సవం







**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ముందస్తు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగార్జున మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని ఎన్నికల్లో పాల్గొనాలని సూచించారు. ప్రత్యేకంగా యువత ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని, స్వేచ్ఛాయుతంగా, బాధ్యతాయుతంగా ఓటు వేయడం ద్వారా బలమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేశారు.మండల వ్యాప్తంగా ఓటరు నమోదు, సవరణలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తహసీల్దార్ నాగార్జున తెలిపారు.

# తెలంగాణలో వీధి కుక్కల సామూహిక హత్యలు

(సి.హెచ్.ప్రతాప్)




తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో వీధి కుక్కల సామూహిక హత్యలు మరియు వాటిపై జరుగుతున్న దాడుల అంశం ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. గత నెల రోజులుగా రాష్ట్రంలోని కనీసం ఆరు గ్రామాల్లో వందలాది వీధి కుక్కలను అత్యంత దారుణంగా మరియు అమానవీయంగా చంపినట్లు వెలుగులోకి వచ్చిన వార్తలు నాగరిక సమాజాన్ని కలచివేస్తున్నాయి. ఇప్పటివరకు సుమారు 354 కుక్కలను చంపినట్లు అధికారులు అధికారికంగా ధృవీకరించారు . ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా వీధి కుక్కలు మరియు కోతుల సమస్యను పూర్తిగా తొలగిస్తామని అభ్యర్థులు ఓటర్లకు ఇచ్చిన హామీల వల్లే ఈ సామూహిక హత్యలు జరిగినట్లు క్షేత్రస్థాయిలో గ్రామస్తులు బహిరంగంగా చెబుతున్నారు. ఈ అమానవీయ ఘటనలు అటు మానవ ప్రాణాల రక్షణకు మరియు ఇటు జంతువుల హక్కులకు మధ్య ఉన్న తీవ్రమైన వైరుధ్యాన్ని మరోసారి చర్చనీయాంశం చేశాయి. జంతు హక్కుల కార్యకర్తలు మరియు స్వచ్ఛంద సంస్థలు చెబుతున్న సమాచారం ప్రకారం ఈ కుక్కలను విషం పెట్టడం లేదా అత్యంత ప్రాణాంతకమైన ఇంజెక్షన్లు ఇవ్వడం ద్వారా క్రూరంగా చంపారు. అయితే ఈ హత్యలకు ఏ పద్ధతిని ఉపయోగించారో తెలుసుకోవడానికి పోలీసులు ఫోరెన్సిక్ నివేదికల కోసం వేచి చూస్తున్నారు. గణాంకాల ప్రకారం ఒక్క గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే సుమారు నాలుగు నుండి ఆరు లక్షల వీధి కుక్కలు ఉన్నట్లు అధికారిక అంచనాలు చెబుతున్నాయి. భారతదేశంలో వీధి జంతువుల సమస్య అనేది కేవలం ఒక రాష్ట్రానికే పరిమితం కాలేదు. దేశ రాజధాని ఢిల్లీతో సహా అనేక నగరాల్లో వీధి కుక్కలు, కోతులు మరియు పశు వుల సంఖ్య అదుపులేకుండా పెరగడం వల్ల పంటల నష్టం, రహదారి ప్రమాదాలు మరియు సామాన్యులపై ముఖ్యంగా చిన్నారులపై దాడులు నిత్యకృత్యంగా మారాయి. సంతాన నిరోధక కార్యక్రమాల్లో ఉన్న లోపాలు, నగరాల్లో చెత్తాచెదారం భారీగా పేరుకుపోవడం, పెంపుడు జంతువులను రోడ్లపై వదిలివేయడం, అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం మరియు జంతు సంరక్షణ చట్టాల అమలులో అధికారుల వైఫల్యం వంటి అనేక కారణాల వల్ల ఈ సమస్య మరింత జటిలమవుతోంది. భారత జంతు సంరక్షణ చట్టం 1960 ప్రకారం జంతువులను హింసించడం, గాయపరచడం లేదా ప్రాణాలు తీయడం అత్యంత శిక్షార్హమైన నేరం. భారత రాజ్యాంగంలోని అధికరణ 51అ(జి) ప్రకారం ప్రతి పౌరుడు అడవులు, సరస్సులు, నదులు మరియు వన్యప్రాణులతో సహా సహజ పర్యావరణాన్ని రక్షించడం మరియు మెరుగుపరచడం మాత్రమే కాకుండా సకల ప్రాణుల పట్ల దయ మరియు కరుణ కలిగి ఉండటం ప్రాథమిక బాధ్యత. వీధి కుక్కల సమస్యపై ప్రస్తుతం దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో కూడా విచారణ జరుగుతోంది. గతంలో ఢిల్లీ మరియు దాని పరిసర ప్రాంతాల్లోని కుక్కలను కేవలం రెండు నెలల్లోనే షెల్టర్ హోమ్స్ కు తరలించాలని ఆదేశాలు వచ్చినప్పటికీ, జంతు హక్కుల సంఘాల అభ్యంతరాల మేరకు కోర్టు ఆ ఆదేశాలను సవరించింది. కుక్కలకు సరైన టీకాలు వేసి మరియు సంతాన నిరోధక శస్త్రచికిత్సలు నిర్వహించి తిరిగి అవి ఎక్కడైతే ఉన్నాయో అదే ప్రాంతంలో వదిలివేయాలని కోర్టు స్పష్టం చేసింది. ఇప్పటికే సామర్థ్యానికి మించి ఉన్న జంతు సంరక్షణ కేంద్రాల్లోకి కుక్కలను తరలించడం శాస్త్రీయంగా సరైనది కాదని మరియు అది జంతువుల మధ్య ఘర్షణకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్లిష్టమైన సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొన్ని పటిష్టమైన చర్యలు చేపట్టాలి. మొదటిగా ప్రతి మున్సిపాలిటీ మరియు గ్రామ పంచాయితీ పరిధిలో జంతు జనన నియంత్రణ కేంద్రాలను మరింత బలోపేతం చేయాలి. కేవలం కాగితాల మీద నివేదికలు చూపడం కాకుండా వంద శాతం కుక్కలకు రేబీస్ నివారణ టీకాలు మరియు శస్త్రచికిత్సలు కచ్చితంగా జరిగేలా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలి. వీధి కుక్కలు క్రూరంగా మారడానికి ప్రధాన కారణం ఆకలి మరియు వాటి నివాస స్థలాలకు ఆటంకం కలగడం. కాబట్టి జంతు ప్రేమికుల సహకారంతో నిర్దేశిత ప్రాంతాలలో వాటికి క్రమం తప్పకుండా ఆహారం అందేలా చూడాలి. అలాగే నగరాల్లో మరియు గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో చెత్తాచెదారం పేరుకుపోకుండా పంచాయితీలు జాగ్రత్త వహించాలి. ఎందుకంటే ఆహారం కోసం కుక్కలు చెత్త కుప్పల వద్ద పెద్ద ఎత్తున గుమిగూడి అస్థిరంగా మరియు హింసాత్మకంగా మారుతుంటాయి. ప్రమాదకరంగా మారిన మరియు తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న కుక్కల కోసం ప్రత్యేక సంరక్షణ కేంద్రాలను ప్రభుత్వం ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలి. ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించడం ద్వారా కుక్కలను అనవసరంగా రెచ్చగొట్టకుండా ఉండటం మరియు వీధుల్లో వెళ్లేటప్పుడు చిన్నపిల్లల పట్ల తగిన జాగ్రత్తలు వహించడం వంటి అంశాలను పాఠశాలల స్థాయి నుండి వివరించాలి. అమానవీయంగా జంతువులను సామూహికంగా చంపడం వల్ల సమాజంలోని క్రూరత్వం పెరుగుతుందే తప్ప సమస్యకు శాశ్వత పరిష్కారం ఎప్పటికీ లభించదు. చట్టం పట్ల గౌరవం మరియు సకల ప్రాణుల పట్ల కరుణ కలిగిన ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడమే మన అందరి ప్రాథమిక లక్ష్యం కావాలి. ప్రభుత్వ యంత్రాంగం, జంతు హక్కుల సంఘాలు మరియు పౌరులు ఒకరికొకరు సహకరించుకుంటూ సమన్వయంతో పనిచేసినప్పుడే మానవ రక్షణ మరియు జంతు సంరక్షణ రెండూ సమతుల్యంగా సాధ్యమవుతాయి. ప్రభుత్వం ఈ దిశగా తక్షణమే పటిష్టమైన మరియు శాశ్వత చర్యలు తీసుకోకపోతే ఇలాంటి అమానవీయ ఘటనలు పునరావృతమయ్యే ప్రమాదం ఉంది మరియు ప్రజల భద్రత కూడా నిరంతరం ప్రశ్నార్థకంగానే మిగిలిపోతుంది.

## కుడ్యచిత్రాలను భావితరాలకు అందించాలని టార్చ్ కార్యదర్శి అరవింద్ ఆర్య









### టార్చ్ ఆధ్వర్యంలో పురావస్తు శాఖ ఉన్నతాధికారులకు లేఖలు

**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల చారిత్రక సంపద కోటగుళ్ల ఆలయంలో ఉన్న సుమారు 800 ఏళ్ల నాటిఅరుదైన కుడ్యచిత్రాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టీం ఆఫ్ రీసెర్చ్ ఆన్ కల్చర్ హెరిటేజ్ (టార్చ్) కార్యదర్శి చరిత్రకారుడు అరవింద్ ఆర్య అన్నారు. గత మూడు రోజులుగా కోటగుళ్ళ ఆలయ సముదాయాల్లో కుడ్య చిత్రాలను టార్చ్ ఆధ్వర్యంలో నలుగురు బృందం పరిశీలించి ఫోటోలువీడియోలుచిత్రీకరించారు.ఈ సందర్భంగా అరవింద్ ఆర్య మాట్లాడుతూ శిల్ప సంపద నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆలయ రాతి దూలాలు, పైకప్పు పలకలపై సహజ రంగులతో చిత్రించిన నర్తకులు, కిన్నెరలు, హంసలు వంటి దృశ్యాలు నేటికీ కాకతీయుల కళా నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని కాలక్రమంలో వాతావరణ ప్రభావాలు, సరైన సంరక్షణ లేకపోవడం వల్ల ఈ చిత్రాలు మసకబారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కుడ్య చిత్రాలకు సంబంధించిన అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. కోటగుళ్లలోని కాకతీయ కాలపు కుడ్యచిత్రాలను శాస్త్రీయ పద్ధతుల్లో పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, పురావస్తు శాఖను కోరారు. కాకతీయుల పాలనా కాలం తెలంగాణ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయమని వారి వారసత్వానికి ఈ కుడ్యచిత్రాలు కీలక ఆధారాలని అరవింద్ ఆర్య తెలిపారు.శిల్పకళతో పాటు చిత్రలేఖనంలోకూడాకాకతీయులు ఎంత నిష్ణాతులో ఈ చిత్రాలు స్పష్టంగా చూపిస్తున్నాయని ఆయన అన్నారు.సరైన పరిరక్షణ లేక ఇప్పటికే 90 శాతం చిత్రాలు పాడయ్యాయని వీటిని తక్షణం కాపాడాల్సిన అవసరం ఉందని ఈ విషయమై పురావస్తు శాఖ డైరెక్టర్?కు లేఖ ద్వారా వినతి చేసినట్లు తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి కోటగుళ్లలోని ఈఅమూల్యమైనకుడ్యచిత్రాలను కాపాడితే, భవిష్యత్ తరాలకు కాకతీయుల కళావైభవాన్నిఅందించినట్లవుతుందని అరవింద్ ఆర్య అన్నారు.ఈ పరిశోధనలో తాళ్ల పెల్లి నందకిషోర్,అరుణ్ కుమార్, నలిమెలనవీన్ లు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ ను పరామర్శించిన కలెక్టర్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగర శివారులో తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తులు కారుతో ఢీకొట్టిన సంఘటనలో తీవ్రంగా గాయపడి నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ జి.సౌమ్యను కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి ఆసుపత్రి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సౌమ్య కుటుంబ సభ్యులను కలిసి వారికి ధైర్యం చెప్పారు. సౌమ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. విధి నిర్వహణలో ఉన్న ఎక్సైజ్ వుమెన్ కానిస్టేబుల్ పై హత్యా యత్నానికి పాల్పడడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని, బాధ్యులైన వారికి కఠిన శిక్ష పడేలా చూడాలని పోలీస్ కమిషనర్ ను కోరతామని అన్నారు. సౌమ్య వెంటిలేటర్ పై ఉన్నారని, ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ 48 గంటల పాటు అబ్జర్వేషన్ లో ఉంచాలని వైద్యులు తెలిపారని కలెక్టర్ వెల్లడించారు. సౌమ్య ఆరోగ్యం సహకరించిన వెంటనే ఉన్నత స్థాయి వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించేలా ఏర్పాట్లు చేశామని, ఆమె వైద్యం కోసం అయ్యే ఖర్చును ప్రభుత్వ పరంగా అందించడం జరుగుతుందని తెలిపారు. కాగా, సంఘటన జరిగిన వెంటనే ఘటనా స్థలంలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వప్న తక్షణమే స్పందించి సౌమ్యకు సీ.పీ.ఆర్ చేయడం ఎంతగానో ఉపకరించిందని ఈ సందర్భంగా స్వప్నను కలెక్టర్ అభినందించారు. కలెక్టర్ వెంట ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, సూపరింటెండెంట్ మల్లారెడ్డి తదితరులు ఉన్నారు. విధి నిర్వహణలో స్వీయ భద్రత పాటించాలి కాగా, ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు అందరూ విధి నిర్వహణ సమయంలో స్వీయ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి హితవు పలికారు. అభివృద్ధి పనుల ప్రగతిపై కలెక్టరేట్ లో శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించిన సందర్భంగా కలెక్టర్ ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య ఘటనను ప్రస్తావించారు. విధి నిర్వహణలో ఉన్న తరుణంలో హత్యా యత్నానికి గురై తీవ్రంగా గాయపడిన సౌమ్య ఘటన తనను ఎంతగానో కలిచివేసిందని అన్నారు. విధులు నిర్వర్తించే సమయాలలో ఉద్యోగులు అందరూ తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చాలి

### జిల్లా జడ్జి జీ.వీ.ఎన్.భరతలక్ష్మి

### కలెక్టర్ తో కలిసి ప్రత్యేక సదరం శిబిరంను ప్రారంభించిన జిల్లా జడ్జి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పూర్తి స్థాయిలో లబ్ది చేకూరేలా సంబంధిత శాఖల అధికారులు చొరవ చూపాలని జిల్లా జడ్జి జీ.వీ.ఎన్.భరతలక్ష్మి సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చొరవతో డీఆర్డీఏ, సెర్ప్, విద్యా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రిలో శనివారం ప్రత్యేక అవసరాల బాలబాలికల కోసం సదరం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి జిల్లా జడ్జి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ, దివ్యాంగులైన తమ పిల్లలకు సదరం సర్టిఫికెట్లు, ఆసరా పెన్షన్లను ఇప్పించాలని పలువురు తనను కలిసి కోరడం జరిగిందన్నారు. దీంతో సంబంధిత అధికారులను సంప్రదించి, జిల్లా కలెక్టర్ తోడ్పాటుతో ఈ ప్రత్యేక సదరం శిబిరాన్ని ఏర్పాటు చేయించామని తెలిపారు. దివ్యాంగులైన పిల్లలు వారికి ఏం కావాలి అన్నది అడగలేని పరిస్థితిలో ఉంటారని, వారి అవసరాలను సంబంధిత అధికారులే గుర్తించి సహకారం అందించాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన వారి కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా వారు పూర్తి స్థాయిలో లబ్ది పొందేలా చొర చూపాల్సిన గురుతర బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. భవిత కేంద్రాలలో కనీస సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దివ్యాంగులకు ప్రతి వారం సదరం శిబిరం నిర్వహిస్తూ సర్టిఫికెట్లు జారీ చేస్తారని, అర్హులైన వారికి పెన్షన్ అందిస్తారని, ఈ విషయాన్ని తోటి వారికి తెలియజేయాలని దివ్యాంగుల తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు వర్తింపజేయకపోతే, సరైన విధంగా సేవలు అందించకపోతే జిల్లా అధికారులకు తెలుపాలని, సరైన స్పందన రాకపోతే జిల్లా న్యాయసేవా సంస్థను సంప్రదించవచ్చని సూచించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఈ శిబిరాలలో సదరం సర్టిఫికెట్లు ఇప్పించిన అనంతరం, అర్హులైన వారికి త్వరితగతిన ఆసరా పెన్షన్లు మంజూరయ్యేలా జిల్లా యంత్రాంగం తరపున చొరవ చూపుతామని అన్నారు. ఈ మేరకు అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని దివ్యాంగులైన పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ప్రభుత్వం తగిన సదుపాయాలతో ఏర్పాటు చేసిన భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కేంద్రాలలో సాధారణ పిల్లలతో ప్రత్యేక అవసరాలు కలిగిన బాలలు మమేకమై వైకల్యం బారి నుండి క్రమక్రమంగా కోలుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. భవిత కేంద్రాలలో పిల్లలకు పూర్తి స్థాయిలో సదుపాయాలు అందుబాటులో ఉంచుతూ, వారికి అవసరమైన స్పీచ్ థెరపి, ఫిజియోథెరపి వంటివి అందించాలని రిసోర్స్ పర్సన్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ప్రభుత్వ వైద్య కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జలగం తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజోపయోగ పనులకు అనువైన స్థలాలను గుర్తించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనుల నిర్మాణాల కోసం అనువైన భూముల గుర్తింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళు, కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, నర్సింగ్ స్కూల్/కాలేజీలు, అంగన్వాడి కేంద్రాలు, గ్రంథాలయాలు తదితర వాటికి సొంత భవనాల నిర్మాణాల కోసం ప్రభుత్వ అనుమతి లభించినందున, అనువైన స్థలాలను తక్షణమే గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే స్థల నిర్ధారణ పూర్తయిన చోట వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులు స్థల సమస్య కారణంగా ల్యాప్స్ కాకూడదని అన్నారు. ఆయా భవనాల నిర్మాణాల కోసం కేటాయించిన స్థలాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒకవేళ ఎక్కడైనా ఈ స్థలాలు కబ్జాకు గురైతే అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని హెచ్చరించారు. కాగా, నిజామాబాద్ నగరం, బోధన్ వంటి పట్టణాలలో అభివృద్ధి పనులకు తగిన స్థలాలు అందుబాటులో లేకపోతే సమీప మండలాల్లో అనువైన భూములను గుర్తించాలని అన్నారు. ప్రజోపయోగ పనులకు స్థల సేకరణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, మంజూరీలు లభించిన అన్ని భవనాల నిర్మాణాల కోసం తగిన స్థలాన్ని గుర్తిస్తూ కేటాయింపులు చేయాలని తహసిల్దార్లకు స్పష్టం చేశారు. భూముల గుర్తింపు విషయంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఇంజినీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి




కలెక్టర్ ఇలా త్రిపాఠి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి బాధ్యతతో సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. శనివారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై కలెక్టరేట్ లోని వీ.సీ హాల్ లో నోడల్ అధికారులతో కలెక్టర్ శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నోడల్ అధికారులు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో ముందస్తుగానే సిద్ధమై ఉండాలని, అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పక్కాగా పాటించాలని, ఏ దశలోనూ అలసత్వానికి తావివ్వకూడదని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ, నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, తప్పిదాలకు ఆస్కారం లేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా ప్రతి అధికారి బాధ్యతతో పని చేయాలని, శాఖల మధ్య సమన్వయం ఉండేలా చొరవ చూపాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత తహసిల్దార్లు పాల్గొన్నారు.

# పలుగు గడ్డ గ్రామం లో టిఆర్ పి గ్రామ కమిటీ ఎన్నిక



**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల పరిధిలోనీ పలుగు గడ్డ గ్రామం లో శనివారం టి ఆర్ పి తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షులు గడ్డం సురేందర్ జిల్లా ఉప అధ్యక్షులు నర్సింగ్ సయ్యద్ బాబా మైనార్టీ జిల్లా అధ్యక్షుల రాయపోల్ మండల అధ్యక్షులు కనకయ్య ఆధ్వర్యంలో గ్రామ కమిటీ నీ ఎన్నుకున్నారు. పలుగు గడ్డ గ్రామ అధ్యక్షులు గా గువ్వ కనకరాజు ఉప అధ్యక్షులుగా నర్ర అర్జున్, ప్రధాన కార్యదర్శి అరుముల్ల నరేష్, అధికార ప్రతినిధి లోకుల సాయిరాం,గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కల సురేష్,సెక్రెటరీ అరుముల్ల ప్రసాద్ కుమార్,సహాయ కార్యదర్శి తన్నీరు ఆనంద్,పలుగు గడ్డ గ్రామ యూత్ అధ్యక్షులు నర్ర కరుణాకర్,యూత్ ఉప అధ్యక్షులు నాగపురి ప్రవీణ్ కుమార్, కోశాధికారి లింగాల నితిన్,ప్రచార కార్యదర్శి దేవుని గణేష్, కార్యవర్గ సభ్యులు నర్ర శ్రీకాంత్,కుక్కల సాయి కుమార్,నర్ర కిరణ్,పిట్టల నవీన్,తన్నీరు ఆంజనేయులు,నాగపురి సుదర్శన్,నర్ర గణేష్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు గడ్డం సురేందర్ మాట్లాడుతూ బీసీల తలరాత మార్చడానికి తీన్మార్ మల్లన్న "తెలంగాణ రాజ్యాధికార పార్టీ " స్థాపించారని పేర్కొన్నారు. పార్టీకి సంస్థగతంగా బలమైన పునాదులు వేసేందుకు గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జగదేవపూర్ మండలంలోని పలుగడ్డ గ్రామంలో మొదటి నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు కమిటీ అధ్యక్షులకు కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాజాధికారం పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజాధికర పార్టీ మండల పార్కింగ్ ప్రెసిడెంట్ పిట్టల లక్ష్మణ్,మండల నాయకులు హరీష్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తుకు పునాది బాలికలు



బాలికల చదువు కోసం వారి అభ్యున్నతి
కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది
నిజామాబాద్ అర్బన్, రూరల్
ఎమ్మెల్యే ధన్ పాల్, భూపతిరెడ్డి








**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** దేశ అభివృద్ధికి పునాది బాలికలని, బాలికల చదువు కోసం వారి అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో ఉమెన్, చిల్డ్రన్, డిజబుల్డ్, సీనియర్ సిటిజన్ శాఖ వారి ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ , రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలపై దాడులు లేని సమాజాన్ని సాధించుకుందామని వారికి ఉన్న హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఆడపిల్లలను సంరక్షించుకుందాం వారికి మంచి జీవితాలను ఇద్దామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. బాలికలు అంటే భవిష్యత్ తరాలకు పునాది అని ఆయన అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం బేటి బచావో బేటి పడావో పథకం ద్వారా బాలికల సంరక్షణ, విద్యకు పెద్దపీట వేస్తుందని అలాగే బాలికల భవిష్యత్తు భద్రత కోసం సుకన్య సమృద్ధి యోజన, పోషకాహారం కోసం పీఎం పోషణ్ పథకం, గ్రామీణ ప్రాంతాల్లో బాలికల విద్య కోసం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు , పదోతరగతి తర్వాత చదువు కొనసాగించేందుకు జాతీయ బాలికల విద్య ప్రోత్సాహక పథకం వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. బాలికలు చదువుకుంటే ఒక కుటుంబమే కాదని ఒక తరానికి మార్గం నిర్దేశకం అవుతారని ఆయన అన్నారు. దయచేసి బాలికల తల్లిదండ్రులు వారి చదువుల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరిని చదివించాలని తల్లిదండ్రులకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అప్పుడే ప్రతి ఒక్కరు అభివృద్ధి పతానా నడుస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ చైల్డ్ రైట్స్ కమిషన్ మెంబర్ పద్మ లత , డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రసూల్ బి, డిస్టిక్ స్పోర్ట్స్ ఆఫీసర్ పవన్ కుమార్ , సిడిపిఓలు సౌందర్య , పద్మ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతును రాజు చేసిందే కాంగ్రెస్ ప్రభుత్వం

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్
రేకులపల్లి భూపతిరెడ్డి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతును రాజును చేసిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ బైపాస్ లో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యవసాయ యాంత్రికరణ పనిముట్ల పంపిణీ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా నిజామా బాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీ చేశామని, రైతు భరోసా, బోనస్, ఇచ్చామని అన్నారు. మన జిల్లాలో అత్యధికంగా వరి పంట పండిందని, అత్యధికంగా రైతులకు బోనస్ నిజామాబాద్ జిల్లా రైతులకు వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సబ్సిడీ కింద వ్యవసాయ శాఖ రైతులకు 50 శాతం కు పనిముట్లను అందజేస్తుందని అన్నారు. ఈ పనిముట్లు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజవర్గంలో ఏడు మండలాల కలిపి 96 మంది లబ్ధిదారులకు వ్యవసాయ శాఖ నుండి వివిధ రకాల పనిముట్లను శాతం సబ్సిడీ కింద ఇవ్వడం జరిగిందని అన్నారు. సబ్సిడీ కింద ఇచ్చిన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. వ్యవసాయమే దండగా అన్న గత ప్రభుత్వం, రైతులను పట్టించుకోవడానికి విమర్శించారు, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతును రాజు చేసిందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. అనంతరం లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ ముప్ప గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, మాజీ ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ సాయా రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ రామ్ చందర్ గౌడ్ , రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్ , వ్యవసాయ శాఖ అధికారి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం నిల్వ ల గోదాములను శంకుస్థాపన చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..



**అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనవరి, 25) :** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం పాత ఇసి పెట-చింతలపల్లి గ్రామం లో పదమూడు కోట్ల రూపాయలతో, పది వేయిల టన్నుల ధాన్యం నిల్వల గోదముల నిర్మా ణ నికి పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వేర్ హౌస్ చైర్మన్, రాయల్ నాగేశ్వరరావు, భూపాలపల్లి ఎమ్మెల్యే గంఢ్ర సత్యనారాయణరావు, ఎం పి కడియం కావ్య జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతు భూపాలపల్లి నియోజకవర్గం లో ప్రతి గ్రామాన్ని,ప్రతి గడపను టచ్ చేసిన తెలంగాణ రాష్ట్రంలో ఏకైక ఎమ్మెల్యే గంఢ్ర సత్తన్న అని పొగుడుతూ నాకు పరిచయం అయినప్పటి నుంచి చూస్తున్న ఎన్నికలు ఉన్నా లేకున్నా నిత్యం ప్రజల్లో వుంటూ ప్రజల బాగోగులు చూసుకుంటూ రాజకీయాలంటే ప్రజల కొరకు కష్టపడి పని చేయాలని తపన ఉన్న వ్యక్తి సత్యనారాయణఅని నన్ను ఒక గోదాము కూ శంకుస్థాపన అని పిలిచి నియోజకవర్గంలో మరిన్ని గోదాములు,సొసైటీలు, మరిన్ని అభివృద్ధి పనులు కావాలని అడిగారని వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల గ్రామాల సర్పంచ్ లు, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహితాపూర్ లో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**అక్షరవిజేత,రాయికల్ :** మండలంలోని మహితాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మిఠాయిలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సద్ది మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎనగందుల రాజు, ప్రధాన కార్యదర్శి శివనీతి అమరేందర్, నాయకులు లక్ష్మీనారాయణ, కిష్టయ్య,రమ,రజిత,శ్రీనివాస్,గంగారెడ్డి, లింగారెడ్డి,జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం,పాల్వంచ నుండి మేడారం కు ప్రత్యేక బస్సులు

భద్రాచలం డిపో మేనేజర్ జంగయ్య



**విజేత,భద్రాచలం ప్రతినిధి :** ఈ నెల 27 నుండి 30 వ తారీకు వరకు జరుగు మేడారం సమ్మక్క సార్లమ్మ జాతర సందర్భంగా టిఎస్ఆర్టిసి భద్రాచలం డిపో నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ జంగయ్య తెలిపారు.ఆదివారం నుండి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని అలాగే పాల్వంచ బస్సు స్టాండ్ నుండి మరియు భద్రాచలం బస్టాండ్ నుండి ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేయటం జరిగిందని,ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. భద్రాచలం నుండి మేడారం వరకు ఫుల్ టికెట్టు 300 రూపాయలు హాఫ్ టికెట్టు 150 రూపాయలు మరియు పాల్వంచ నుండి ఫుల్ టికెట్టు 310 హాఫ్ టికెట్ 170 రూపాయలు. ఎవరైనా 50 మంది ప్రయాణికులు ఉంటే మీ ఇంటి వద్ద నుండే మేడారంకు బస్సును ఏర్పాటు చేస్తామన్నారు.కావున భద్రాచలం చుట్టుపక్కల ప్రాంతాల వారు మరియు పాల్వంచ పరిసర ప్రాంతాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఏవైనా సందేహాలు లేదా వివరాల కోసం 9505198590, 930612253, 9553990399, 9885148415 సూచించిన నెంబర్ లపై సంప్రదించాలని ఆయన తెలిపారు.

# నూతన ఫల పుష్పాలంకరణ వేడుకకు హాజరై చిన్నారుని ఆశీర్వదించిన నాయకులు



**అక్షర విజేత ,గణపురం:** గణపురం మండలం హనుమకొండ గోపాల్పూర్ లో గణపురం మండల కేంద్రానికి చెందిన గణపురం 10వవార్డ్ మెంబర్ కట్ట సదాలక్ష్మి మురళి కుమార్తె అయిన చి,యశశ్వినినూతన వస్త్రలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది .ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ,గ్రామ అధ్యక్షులు వార్డ్ మెంబర్ తిక్క సంపత్,బీజేవైఎం రాష్ట్ర నాయకులు మంద మహేష్, ఒకటో వార్డ్ మెంబర్ పాషికంటి రామకృష్ణ, 11 వార్డ్ మెంబర్ పసునూటి సౌమ్య శంకర్ ,మండఅశోక్, బండారి సదానందం, తదితరులు పాల్గొన్నారు

# బాలికల అభ్యున్నతికి కృషి చేయాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బాలికల పట్ల వివక్షతను ప్రదర్శించకుండా వారి అభ్యున్నతికి కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిజామాబాద్ నగరంలో చేపట్టిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పాత కలెక్టరేట్ గ్రౌండ్ నుండి ప్రధాన వీధుల మీదుగా న్యూ అంబేద్కర్ భవన్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. బేటీ బచావో - బేటీ పడావో, బాలికలను రక్షిద్దాం అని నినాదాలు చేస్తూ విద్యార్థినులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ రసూల్ బీ, జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి పవన్ కుమార్, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఆటో ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు..ఆసుపత్రికి తరలింపు



**అక్షరవిజేతమామడ:** మండలంలోని శనివారం రోజున దిమ్మదుర్తి రాజురా ఎక్స్ రోడ్ వద్ద ఆటో బైక్ యాక్సిడెంట్ జరిగి బైక్ వెళ్తున్న లక్ష్మణచందా మండలం ధర్మారం గ్రామానికి చెందిన నవీన్ (35) తలకు తీవ్ర గాయమైంది. 108 సిబ్బంది హుటాహుటిన నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

# ఘనంగా రాయల్ ఎన్ఫీల్డ్ షోరూమ్ ప్రారంభం

ఇబ్రహీంపట్నం వాసులకు రాయల్ ఎన్ఫీల్డ్ బైక్స్ మరింత అందుబాటులోకి.

ఇబ్రహీంపట్నం సేల్స్ మేనేజర్ సిహెచ్.యామిని.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం ప్రాంత వాసులకు రాయల్ ఎన్ఫీల్డ్ బైక్స్ మరింత అందుబాటులోకి తీసుకొస్తున్నాం అని రాయల్ ఎన్ఫీల్డ్ ఇబ్రహీంపట్నం సేల్స్ మేనేజర్ సిహెచ్.యామిని అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని సాగర్ రహదారి పై నూతనగా ఏర్పాటు చేసిన రాయల్ ఎన్ఫీల్డ్ షోరూం శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా గగన్ దీప్ సింగ్, ఉమాకాంత్ లు హాజరై షోరూం ఉబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం సేల్స్ మేనేజర్ సిహెచ్.యామిని మాట్లాడుతూ... రాయల్ ఎన్ఫీల్డ్ బైక్స్ షోరూమ్స్ యజమాని దేవి రెడ్డి కృష్ణారెడ్డి సహకారంతో ఇబ్రహీంపట్నం బ్రాంచ్ ప్రారంభించడం జరిగిందని ఇబ్రహీంపట్నం ప్రాంత వాసులకు రాయల్ ఎన్ఫీల్డ్ బైక్స్ మరింత అందుబాటులోకి తీసుకురావడానికి షోరూం ఉపయోగపడుతుందన్నారు.

# రోడ్డు ఇరువైపులా ఉన్న ముళ్లచెట్లను తొలగించిన

మాజీ ఎంపీటీసీ బింగి భాస్కర్





**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామ మాజీ ఎంపీటీసీ న్యాయవాది బింగి భాస్కర్ ను గ్రామస్తులు అలిరాజుపేట నుండి ఇటిక్యాల రోడ్డులో ముళ్లచెట్లు రోడ్డును నిండుకోవడంతో ఇబ్బందిగా ఉంది అని మాజీ ఎంపిటిసి భాస్కర్ ను కోరగా వారు వెంటనే స్పందించి రోడ్డు ఇరువైపులా ఉన్న ముళ్ళ చెట్లను తాను స్వయంగా ఉండి తన సొంత ఖర్చుతో జెసిబితో తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రకళ రామ్ రెడ్డి చిన్న లక్ష్మారెడ్డి,మెట్టు మహేష్, వార్డు సభ్యులు తాడూరి నాగరాజు, కుడారి లావణ్య మల్లేశం, బత్తిని ప్రవీణ్, పిట్టల లక్ష్మణ్, భిక్కనూరి ఐలయ్య,బొక్కినవీన్,స్వామి,పెద్దిరాజు,కొడారి చంద్రం,రాసూర్ జహంగీర్,భక్కోళ్ల మల్లేశం,కడప దాసు,నాగారం రమణ,కొడారి సందీప్,భిక్కనూరు చంద్రం,బింగి నవీన్,యముల సత్తయ్య, బలిజ గూడెం కిష్టయ్య,కొడాలి స్వామి, ముత్రాజుపల్లి మల్లేశం, గడ్డమీది మల్లేశం పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ అంత్యక్రియలో పాల్గొన్న జుక్కల్ మాజీ హనుమంత్ సిశీడే ఎమ్మెల్యే, మాజీ జెడ్పీ చైర్మన్

**అక్షర విజేత నిజాంసాగర్ 24 జనవరి :** కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండలంలోని సింగీతం గ్రామ మాజీ సర్పంచ్ ర్యాల లావణ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు తుది శ్వాస విడిచారు. ఈ సమాచారం అందిన వెనువెంటనే గౌరవనీయులు జుక్కల్ మాజీ శాసనసభ్యులు హనుమంతు షిండే , ఉమ్మడి జిల్లాల మాజీ జడ్పీ చైర్మన్ దఫేదర్ రాజు సింగీతం గ్రామానికి విచ్చేసి అంత్యక్రియ కార్యక్రమంలో పాల్గొని లావణ్య భర్త అయినటువంటి శ్రీధర్ రెడ్డి ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల అధ్యక్షులు సాదుల సత్యనారాయణ, మాజీ సీడీసీ చైర్మన్లు దుర్గారెడ్డి, గంగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మనోహర్, మాజీ సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ, మాజీ సర్పంచులు లక్ష్మీనారాయణ, లక్ష్మారెడ్డి, నారాయణ మరియు మహేందర్, ఉప సర్పంచ్ మిడత సాయిలు, మనిషి రెడ్డి, కిష్టారెడ్డి, హజ్మత్, రమేష్, మండల సీనియర్ నాయకులు , తదితరులు ఈ యొక్క అంత్యక్రియ కార్యక్రమంలో పాల్గొన్నారు



# వన్యప్రాణుల జంతు గణన



**అక్షరవిజేత మామడ :** జంతుగణన సమర్థవంతంగా నిర్వహించాలని బాసర సిసిఎఫ్ శరవణన్ అన్నారు. ఎఫ్ డిఓ నాగిని బానుతో కలిసి మామడ మండలంలోని పొన్కల్ సెక్షన్ నల్దుర్తి బీట్లో లో జరుగుతున్న జంతుగణనను పరిశీలించారు. అక్రమార్కులను, అగ్ని ప్రమాదాలను తగ్గించాలని ఆదేశించారు. ఆయనతో పాటు ఎఫ్ఆర్వో శ్రీనివాస్ రావు, ఎఫ్ఎస్ఓ శ్రీనివాస్, ఎఫ్బిఓ అంజయ్య, రాజు ఉన్నారు

# జాతీయ డ్రైవర్స్ డే సందర్భంగా డ్రైవర్ కు విద్యార్థులు శుభాకాంక్షలు



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** జాతీయ డ్రైవర్స్ డే సందర్భంగా ప్రముఖ డ్రైవర్ ఎండి హైమద్?కు విద్యార్థులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు బజారు బిక్షపతి విద్యార్థులు, ఇతరులు పాల్గొన్నారు. భిక్షపతి మాట్లాడుతూ డ్రైవర్లు రోజువారీ జీవితంలో అందరికీ అందుబాటులో ఉంటూ, సమాజానికి అత్యంత ముఖ్యమైన సేవలు అందిస్తున్నారని, వారి కష్టతరమైన పనిని గుర్తించి నేడు ప్రత్యేకంగా గౌరవించాలని అన్నారు. హైమద్ ఎంతో కాలంగా ఆర్టీసీలో డ్రైవింగ్ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. డ్రైవర్ల భద్రత, రోడ్డు శిష్టాచారాల పాటింపు, సమాజ సేవలో వారి పాత్రను గుర్తుచేస్తూ, డ్రైవర్స్ డే వంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.

# బాలికల శ్రేయస్సే భవితకు మార్గం

తరగతి గదిలోనే దేశ ప్రగతికి పునాది



**అక్షర విజేత గజ్వేల్:** జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జగదేవపూర్ మండల పరిధిలోనిఇటిక్యాల ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలికల విద్యా చైతన్య కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ దీనా రాజలింగం పాల్గొని మాట్లాడుతూ తరగతి గదిలోని దేశ ప్రగతికి పునాది పడుతుందని విద్యార్థులు భవిష్యత్తులో ఉత్తమ స్థాయిలో ఉండే విధంగా కలలు కనాలని ఆ కళలను నిజం చేసుకోవాలన్నారు. బాలికల శ్రేయస్సే భవితకు మార్గమని ప్రతి ఆడబిడ్డ చదివి అన్ని రంగాల్లో రాణించినపుడే ఈ దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మండల విద్యాధికారి సైదులు మాట్లాడుతూ పాఠశాలలో చిన్నారి బాలికలు భారత దేశ వీర నారీమణులు, ప్రముఖ మహిళామనుల వేషాధారణలో వారి సేవలను జ్ఞప్తికి తెచ్చారని అభినందించారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ చంద్రశేఖర్, ఐలయ్య, గ్రామ కార్యదర్శి రేఖ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ల సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు అక్షర విజేత :** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని క్రిస్టియన్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని చర్చిల కోసం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 10 లక్షల 80 వేల రూపాయల విలువైన చెక్కులను శనివారం సాయంత్రం ఆయా చర్చిల పాస్టర్లకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనివార్య కారణాల మూలంగా చెక్కుల పంపిణీ ఆలస్యం జరిగిందని తెలిపారు. రెండు విడతలలో మొత్తం 70 చర్చిలకు 21 లక్షల రూపాయలను అందచేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం నుండి మంజూరైన ప్రతి పైసాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, మెప్మ డిపిఓ స్వాతి, సిఓలు రేఖా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో 158 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గడిచిన వారం రోజులలో 158 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు అయినట్టు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య తెలిపారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని సరిహద్దులలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్టు ఆయన అన్నారు. అలాగే ఈ నెల 19 నుంచి 23 వరకు నిర్వహించిన ఈ తనిఖీలలో మొత్తం 158 కేసుల నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వీరినందర్నీ సంబంధిత కోర్టులలో హాజరుపరచగా వీరికి రూ: 14,50,000/- జరిమానా విధించడం జరిగిందన్నారు. ఇందులో 13 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని తెలిపారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాదారులు వాహనానికి సంబంధించినటువంటి పత్రములు సక్రమముగా తమ వద్ద ఉంచుకోవాలని ఆయన కోరారు.

# వ్యవసాయ యాంత్రీకరణతో అధిక ఉత్పత్తులు

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

64 మంది రైతులకు 20 లక్షల రూపాయల సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ





**పటాన్చెరు అక్షర విజేత :** ఆధునిక వ్యవసాయంలో వ్యవసాయ యాంత్రీకరణ కీలకపాత్ర పోషిస్తుందని.. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు అందిస్తుందని.. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని రైతులకు సబ్సిడీ పైన మంజూరైన వివిధ రకాల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను శనివారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సాంప్రదాయ పద్ధతులతో వ్యవసాయం చేయడం మూలంగా తక్కువ దిగుబడితోపాటు అధిక ఖర్చు మూలంగా రైతు నష్టపోతున్నారని తెలిపారు. కృత్రిమ మేదస్సు ద్వారా తయారైన యంత్రాలు వాడకం ద్వారా సాగు వ్యయం తగ్గడంతో పాటు ఉత్పత్తుల పెరుగుతున్నాయని తెలిపారు. ప్రతి యంత్ర పరికరం పై ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా 64 మంది రైతులకు 20 లక్షల రూపాయల సబ్సిడీతో 27 లక్షల రూపాయల విలువైన వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలిమల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ బుచ్చిరెడ్డి, వ్యవసాయ శాఖ ఏడి మనోహర, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ ప్రధాన కాలువ లో దూకి వ్యక్తి ఆత్మహత్య

కుటుంబ కలహాలే కారణం



**అక్షర విజేత నిజాంసాగర్ జనవరి 24 :** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని ఇబ్రహీంపేట చెందిన వ్యక్తి కుటుంబ కలహాల కారణంగా సాయికుమార్ అనే వ్యక్తి ఇబ్రహీంపేట్ శివారులోని నిజాంసాగర్ ప్రధాన కాలువ లో మధ్యాహ్నం దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. ఇటీవల భార్యాభర్తలు కలిసి హైదరాబాద్లో జీవన ఉపాధికి వెళ్లి. అక్కడ భార్యతో గొడవలు జరగడంతో గురువారం ఉదయం ఇబ్రహీంపేటక వచ్చి తాను చనిపోతున్నానని ఆయన మిత్రుడికి ఫోన్ చేసి ప్రధాన కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు పోస్టుమార్టం బాన్సువాడ ఆసుపత్రికి తరలించారు.

# ఇస్సాపల్లి శివారులో పేకాట స్థావరం పై సీసీఎస్ దాడి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్సాపల్లి శివారులో పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసులు దాడులు నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ ఏ.సీ.పీ ఇంచార్జ్ మస్తాన్ ఆలి సూచనల మేరకు సిఐ డి.సాయినాథ్, ఎస్.ఐ గోవింద్, సిబ్బందితో కలిసి పేకాట స్థావరం పై రైడ్ చేశారు. ఈ దాడిలో 9 మంది పేకాట రాయుళ్ళు, 54,070 రూపాయలు నగదు, 10 సెల్ ఫోన్స్, మూడు కార్లను స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం ఆర్మూరు పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓకి అప్పగించినట్లు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాటర్డే సెమెన్ ద్వారా కృత్రిమ గర్భధారణ





**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండలం జమ్మికుంట గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో జిల్లా పశు వైద్యులు మరియు పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచితం పశువైద్య శిభిరం గ్రామ సర్పంచ్ తాటిపల్లి బాలమ్మ పశువైద్య అధికారి డాక్టర్ నాగార్జున పాటిల్ ఉచిత గర్భకోశ నివారణ శిబిరం ప్రారంభించారు. డాక్టర్ నాగార్జున పాటిల్ మాట్లాడుతూ పాడి పశువులలో గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు చేయించుకొని సకాలంలో చూడికట్టేల చూసుకోవాలన్నారు. పాడి పశువు ఈనిన తర్వాత 90 రోజుల ఎద లక్షణాలను గుర్తించి గోపాలమిత్ర ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాటర్డే సెమెన్ ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవడం 90 శాతం ఆడ దూడలు జన్మిస్తాయని మేలు జాతి లేగ దూడలు జన్మించడం వలన పాడి రైతులు లాభ పడతారని పుట్టిన లేగ దూడలకు 15 రోజుల తర్వాత నుండి ఆరు నెలల వరకు నట్టల నివారణ మందులు తాగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఎస్.ఏ ధర్మచందర్ మెదక్ జిల్లా గోపాల మిత్ర సూపర్ వైజర్ యం.శ్రీనివాస్ రెడ్డి గోపాల మిత్రులు జిల్లా అధ్యక్షులు పుట్ల మల్లేశం గౌడ్ గోపాలమిత్ర పి. మహేష్ రెడ్డి, పి. సతీష్ గౌడ్ ఉపసర్పంచ్ ఎస్.రఘుపతి రెడ్డి మరియు గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట కానిస్టేబుళ్ళ నిరసన



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఎక్సైజ్ కానిస్టేబుల్ వాహనంతో ఢీకొట్టి ఆసుపత్రి పాలైన సౌమ్యకు న్యాయం జరుగాలంటూ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ఎక్సైజ్ ఉద్యోగులు విధులు బహిష్కరించి నిరసన చేపట్టారు. దీంతో ఎక్సైజ్ కార్యాలయం ఎదుట పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. శుక్రవారం సాయంత్రం ఎక్సైజ్ టౌన్ సిఐ, ఎస్సైలు తమ సిబ్బంది నిజామాబాద్ పట్టణంలో రూట్ వాచ్ ఆపరేషన్ సమయంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యకు జరిగిన ప్రమాదం తీవ్ర కలకలం రేపింది. శుక్రవారం సాయంత్రం నగరానికి ఎండుగంజాయి తరలింపు జరుగుతుందన్ననమ్మదగిన సమాచారం మేరకు నిజామాబాద్ ఎక్సైజ్ సిఐ , సిబ్బందితో కలిసి మాదవనగర్ ప్రాంతంలో రూట్ వాచ్ నిర్వహించగా ఒక కారు తనిఖీ కోసం ఆపగా ఆ వాహనం ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను ఢీకొట్టింది. దీంతో ఆమె రోడ్డుపై పడిపోగా వెంటనే సిబ్బంది చికిత్స నిమిత్తం ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉందని సిబ్బంది తెలిపారు. ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యకు జరిగిన ఘటనపై ఎక్సైజ్ సిఐ స్వప్న, కానిస్టేబుల్ హమీద్ ల ప్రమేయంఉందని ఎక్సైజ్ ఉద్యోగులు ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డిని నిలదీశారు. గంజాయి కేసుల విషయంలో కింది స్థాయి ఉద్యోగులను వేదిస్తున్నారని జిల్లా ఎక్సైజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవి ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల పదోన్నతుల కోసం కింది స్థాయి ఉద్యోగులను బలి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లాలో గంజాయిర వాణా లేకున్నా పక్కా జిల్లా కేసుల చేదనలో ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐ స్వప్న, కానిస్టేబుల్ హమీద్ లపై తక్షణమే చర్యలు తీసుకుని సౌమ్య కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎక్సైజ్ కార్యాలయంలో ఆందోళన చేస్తున్న ఎక్సైజ్ ఉద్యోగుల వద్దకు వచ్చిన ఎక్సైజ్ ఉన్నతాధికారులు సోమిరెడ్డి, మల్లారెడ్డిలు ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఎక్సైజ్ సిఐ ప్రమేయంపై కమిటీ ఏర్పాటు చేస్తానని డిప్యూటీ కమిషనర్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# ప్రభుత్వం గ్రామీణ వైద్యుల శిక్షణను తిరిగి ప్రారంభించాలి

**నేడు జిల్లా మహాసభను జయప్రదం చేయాలి**

**గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల**



**అక్షర విజేత ఖమ్మం:** గ్రామీణ వైద్యులకు ప్యారా మెడికల్ బోర్డ్ ద్వారా మధ్యలో ఆగిన శిక్షణను తిరిగి ప్రారంభించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు.శనివారం కారేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం ఖమ్మం నగరంలో సంక్షేమ సంఘం 24వ మహాసభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సభకు జిల్లా మంత్రులు,శాసన సభ్యులు,రెండు జిల్లాల వైద్య శాఖ అధికారులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన గ్రామీణ వైద్యులు అంతా సమయ పాలన పాటించి భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కొత్త గ్రామీణ వైద్యులకు అవకాశం కల్పించాలని,శిక్షణ పూర్తి అయిన వారికి సర్టిఫికేట్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.గ్రామీణ వైద్యులకు శిక్షణ నిర్వహించడానికి ప్రభుత్వం వెంటనే బడ్జెట్ విడుదల చేయాలన్నారు.గ్రామీణ వైద్యులు ప్రధమ చికిత్స మాత్రమే చేయాలని సూచించారు.గ్రామీణ వైద్యులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రభుత్వం కట్టించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా గ్రామీణ వైద్యులకు చట్టభద్రత కల్పించి ప్రభుత్వ వైద్య పథకాలలో భాగస్వాములను చేయాలన్నారు.గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం,ప్రతి వెయ్యి మందికి ఒక గ్రామీణ వైద్యుడిని నియమించి గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. గ్రామీణ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ దాడులను వెంటనే నిలిపివేయాలనీ గ్రామీణ వైద్యులపై పెట్టిన కేసులను తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వారు బేషరతుగా విరమించుకోవాలన్నారు. తెలంగాణ హెల్త్ మినిష్టర్ రాజనరసింహ ఇటీవల శాసన మండలిలో మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇస్తామని హామీ ఇచ్చారని అదే మాటమీద కట్టుబడి వుండాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపువెంకటాచారి,సింగరేణి మండల అధ్యక్షుడు వీరయ్య చౌదరి, ఉపాధ్యక్షులు, నారపోగు సుధర్షన్,గరిడేపల్లి వెంకటరామయ్య, ఆకారపు రఘు తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న కర్పూరి ఠాకూర్ నాయి సేవలు చిరస్మరణీయం







**నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్**

**ఖమ్మంలో ఘనంగా బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ నాయి 102వ జయంతి ఉత్సవాలు.**

**అక్షర విజేత ఖమ్మం:-** నాయి బ్రాహ్మణ సమాజ ముద్దుబిడ్డ, భారతరత్న అవార్డు గ్రహీత, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాకూర్ నాయిసేవలుచిరస్మరణీయమైనవని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ కొనియాడారు. ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి, భారతరత్న అవార్డు గ్రహీత కర్పూరి ఠాకూర్ నాయి 102వ జయంతి ఉత్సవాలు శనివారం ఖమ్మం నగరంలోని నాయి బ్రాహ్మణ కమిటీ హాల్?లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ పాల్గొని కర్పూరి ఠాకూర్ నాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కర్పూరి ఠాకూర్ తన రాజకీయ జీవితాన్ని పూర్తిగా సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంకితం చేశారని తెలిపారు. బీహార్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగాలు, సామాజిక గౌరవం కల్పించేందుకు ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. పేదల పాలిట నిజమైన ప్రజానాయకుడిగా కర్పూరి ఠాకూర్ నిలిచారని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని నాయి బ్రాహ్మణ సమాజ ఐక్యతను మరింత బలోపేతం చేసి, సమాజ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ గౌరవ సలహాదారులు దోమకొండ నాగేశ్వరావు, వర్కింగ్ ప్రెసిడెంట్లు తుపాకుల కృష్ణ, శ్రీపతి రామనాథం, ప్రచార కార్యదర్శి ఇల్లందుల కనకయ్య, స్టీరింగ్ కమిటీ సభ్యుడు గరిడేపల్లి నవీన్, ఈసీ మెంబర్ మాదారపు బిక్షంతో పాటు కమిటీ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం చివర్లో కర్పూరి ఠాకూర్ నాయి ఆశయాలను కొనసాగిస్తూ, సమాజ సేవలో ముందుండాలని ప్రతిజ్ఞ చేశారు. జై నాయి -- జై జై నాయి. నాయి బ్రాహ్మణ ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా ముగిసింది.

# మొక్కల ఎదుగుదల సరిగ్గా ఉంటేనే ఆశించిన దిగుబడి



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్ మండలంలో సుమారు 2400 ఎకరాలు జొన్న పంట పండిస్తున్నారు. రబీ జొన్న సాగులో నాటిన మొదటి 30-45 రోజులు చాలా కీలకమైనవి. ఈ సమయంలో మొక్కల ఎదుగుదల సరిగ్గా ఉంటేనే ఆశించిన దిగుబడి వస్తుంది. మొదటి నెలలో మీరు తీసుకోవలసిన ముఖ్యమైన జాగ్రత్తలు ఇక్కడ ఉన్నాయి. విత్తన శుద్ధి మరియు మొక్కల సాంద్రత మొక్కల పలచబరిచడం: విత్తిన 10 నుండి 15 రోజుల లోపు గుబురుగా ఉన్న మొక్కలను పలచబరచాలి. రెండు మొక్కల మధ్య 10-15 సెం.మీ దూరం ఉండేలా చూసుకోవాలి. దీనివల్ల ప్రతి మొక్కకు కావాల్సిన పోషకాలు, గాలి, వెలుతురు అందుతాయి. కలుపు నివారణ మొదటి 30 రోజులు పంటలో కలుపు లేకుండా చూసుకోవాలి, లేదంటే కలుపు మొక్కలు ప్రధాన పంటకు అందాల్సిన పోషకాలను లాగేసుకుంటాయి. దంతెతో తోలడం విత్తిన 20-25 రోజులకు ఒకసారి దంతెతో అంతరకృషి చేయాలి. దీనివల్ల కలుపు పోవడమే కాకుండా, భూమిలో తేమ ఆవిరి కాకుండా ఉంటుంది. కలుపు మందు ఒకవేళ మొలవక ముందే కలుపు మందు వాడకపోతే, కూలీలతో గొప్పు తవ్వించడం మేలు. ఎరువుల యాజమాన్యం మొదటి మోతాదు విత్తే సమయంలోనే సగం నత్రజని, పూర్తిస్థాయి భాస్వరం, పొటాష్ ఎరువులను వేయాలి. రెండవ మోతాదు విత్తిన 25-30 రోజులకు మిగిలిన సగం నత్రజని (యూరియా రూపంలో) వేయాలి. ఎరువు వేసేటప్పుడు భూమిలో తగినంత తేమ ఉండేలా చూసుకోవాలి. తెగుళ్లు మరియు పురుగుల నివారణ ఈ దశలో ప్రధానంగా మొవ్వు ఈగ ఆశించే అవకాశం ఉంది. గుర్తించడం మొక్కల మధ్య ఆకులు ఎండిపోయి, మొవ్వు చనిపోతుంది. నివారణ: ఆశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి. తీవ్రత ఎక్కువగా ఉంటే క్లోరిపైరిఫాస్ 2.0 మి.లీ. లేదా క్వినాల్?ఫాస్ 2.0 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. కత్తెర పురుగు పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలి. ఆకులపై తెల్లని మచ్చలు కనిపిస్తే వేప నూనె లేదా తగిన పురుగు మందులు వాడాలి. నీటి యాజమాన్యం రబీలో సాధారణంగా తేమ తక్కువగా ఉంటుంది. విత్తిన 25-30 రోజులప్పుడు (మొక్కలు ఎదిగే దశ) భూమి బాగా ఎండిపోయి ఉంటే, తేలికపాటి తడిని అందించడం వల్ల మొక్కలు బలంగా ఎదుగుతాయి. ఉత్న?లూర్ గ్రామం గోరెమియా రైతు, మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ, ఏ ఈ ఓ వినీత్ ఉన్నారు.

# మన ఊరి ప్రభుత్వ బడిని కాపాడుకుందాం









**పేద విద్యార్థుల కు మరింత చేరువ చేద్దాం అనే లక్ష్యంతో పూర్వ విద్యార్థులు**

**అక్షర విజేత ఖమ్మం:** అల్లిపురం ప్రైమరీ స్కూల్ పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో కస్తూరి ఫౌండేషన్ సహకారంతో స్కూల్ డెవలప్ మెంట్ కోసం ప్రస్తుతం అల్లిపురం ప్రైమరీ స్కూల్లో చదువుకొనే 38 మంది విద్యార్థులకు ప్యూరిఫైడ్ వాటర్ ఏర్పాటు, విద్యార్థులకు బ్యాగులు, ఐడి కార్డ్స్, షూలు, నోట్ బుక్స్, పెన్నులు తో పాటు విద్యార్థుల డేస్క్ బల్లాలు ఏర్పాటుచేసిన సందర్భంగా ఈ రోజు 24- 01- 26 పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా సీనియర్ లాయర్,పౌర హక్కుల సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ పిడిఎసు యు రాష్ట్ర నాయకులు బిచ్చల తిరుమల్ రావు జార్జిరెడ్డిపిడిఎసు యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లగట్టు సుమంత్,స్థానిక కార్పొరేటర్ రావూరి సైదుబాబులు మాట్లాడుతూ. విద్య అందరికీ అందాలనీ, అది ఏ ఒక్కరి సొత్తు కాదని, ఊరికి మంచి చేయకపోయినా పర్లేదు కానీ చెడు చెయ్యొద్దని నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దే విధంగా ప్రైవేటు కార్పొరేటివ్ విద్యా వ్యవస్థ దీటుగా ప్రభుత్వ విద్య వ్యవస్థ పని చేయాలని ప్రభుత్వ విద్యను కాపాడుకునేందుకు, ప్రతి ఒక్కరు బాధ్యత వహించవలసిన అవసరం ఉందని వారు అన్నారు, అల్లిపురం యూత్, పూర్వ విద్యార్థుల లాగా ఆదర్శంగా ప్రతి ఊరిలో ప్రభుత్వ విద్య వ్యవస్థని బలోపేతం కోసం పెద్దలు సహా సహకారాలతో ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులతోపాటు, పాఠశాలలకు కావాల్సినటువంటి కనీస అవసరాలు తీర్చుకునేందుకు తక్షణ అవసరాల కోసం చేయూత చేయడం అనేటువంటిది అభినందనీయమని ఇలా ప్రతి ఊరిలో ప్రతి ఒక్క యువకులు బాధ్యతలుగా నడుం బిగించి ముందడుగు వేయాలని వారు కోరారు... అల్లిపురం ప్రైమరీ స్కూల్ పూర్వ విద్యార్థులు చైతన్యంతో ప్రభుత్వ బడిని కాపాడుకుందాం అనే నినాదం తో కస్తూరి ఫౌండేషన్ సహకారంతో మొదలెట్టిన కార్యక్రమం తో మా ఊరు మా స్కూల్, మా సహకారం కూడా ఉంటుంది అంటూ ముందుకొచ్చిన గ్రామ పెద్దలు అభినందనీయమని అన్నారు... ఈ కార్యక్రమంలో ఊటుకూరు దామోదదర్, వెనిగండ్ల నాగేశ్వరరావు, చేతుల నాగేశ్వరరావు, రావూరి రాజేష్, ఊటుకూరు నాగేశ్వరరావు, నల్లగట్ల సతీష్, అబ్బూరి మంగయ్య, పత్తిపాటి అప్పారావు, జవ్వాజి బాబు, జార్జిరెడ్డి పిడిఎసు యు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురేష్ ఎం స్, రాము కత్తి ముత్తయ్య, నల్లగట్ల బిక్షం గుండె నాగరాజు, మంద శీను గుండె వెంకటరమణ, వీరబాబు రాజు ,వేణు, తదితరులు పాల్గొన్నారు

# రవన్న కు ఘన నివాళి



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత పరిటాల రవీంద్ర 21 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. హడ్ హక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం జిల్లా పెనుగొండ నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో ఆంధ్రప్రదేశ్ లో అనేక సంక్షేమ పథకాలు చంద్రబాబు తో కలిసి పనిచేసిన ముఖ్యులు లో ఒకరని వారు చేసిన సేవలను గురించి కొనియాడారు. వీరితోపాటు పెనుగొండ ఉపేందర్, మేకల సత్యవతి, ఎస్వి రమణ, చల్లగుండ్ల రమేష్, కొలికొండ మురళి, కొల్లుపూర్ణ ధామాల శివ, మద్దినేని శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## మెదక్ లో తెలంగాణ స్టేట్ టిఎస్ జె ఎ జర్నలిస్ట్ అసోసియేషన్ 4వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా లో టిఎస్ జె ఏ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా టి ఎస్ జే ఏ మెదక్ జిల్లా ప్రెసిడెంట్ చేపూరి సాయి బాబు మరియు జనరల్ సెక్రెటరీ శివ శంకర్ ఆధ్వర్యంలో నాల్గవ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేపూరి సాయిబాబా మాట్లాడుతూ టీఎస్ జెఏ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి కి శుభాకాంక్షలు తెలియజేశారు. టీఎస్ జెఏ సభ్యుల గురించి రాత్రింబవళ్లు కష్టపడడం నాలుగు సంవత్సరాలుగా అసోసియేషన్ ముందుకు నడపడంలో ముందుండడంలో యాదగిరికి కృతజ్ఞతలు తెలిపారు. తీసుకున్న నిర్ణయాలతో మరియు జర్నలిజం అంటే ప్రజల పక్షమని ప్రజల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులకు తెలియజేయడమే కాని జర్నలిజం ముసుగులో జర్నలిస్టులు అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తెలిపారు. టీఎస్ జేఏ జనరల్ సెక్రెటరీ శివశంకర్ మన కర్తవ్యం రిపోర్టర్ మాట్లాడుతూ ప్రజల్లో జర్నలిజం విలువలు పెంచాలని తెలిపారు.

## ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ ఎగ్జామ్ లో ప్రతిభ కనబరిచిన దొడ్ల లహరి!






**అక్షర విజేత,శివంపేట :** నర్సాపూర్ నియోజకవర్గంలో నూతనంగా వెలసిన శ్రీ వాత్సల్య గురుకుల విద్యాలయంలో గత నెలలో ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ పరీక్షలో శివంపేట మండల కేంద్రానికి చెందిన దొడ్లే సంతోష్-సంతోష ల కుమార్తె దొడ్ల లహరి ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని రంగాలలో ముందు ఉండడానికి ప్రత్యేక చొరవ తీసుకొని వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

## ప్రమాదవశాత్తూ నీట మునిగి వ్యక్తి మృతి



**అక్షరవిజేత,పాపన్నపేట :** ప్రమాదవశాత్తూ నీట మునిగి ఒకరు మృతి చెందిన సంఘటన పాపన్నపేట మండల పరిధిలోని చీకోడ్ గ్రామంలో జరిగింది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం చీకోడ్ గ్రామానికి చెందిన బోయిని సత్యనారాయణ(43) బతుకు దెరువు కోసం కుటుంబంతో కలసి హైదరాబాద్ లో ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్నారు.కాగా మూడు రోజుల క్రితం కుమార్తె సీమంతం కోసం గ్రామానికి వచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో సత్యనారాయణ కాలకృత్యాల కోసం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు.రాత్రి అయినా తిరిగి ఇంటికి రాకపోయేసరికి కుటుంబీకులు చుట్టూ పక్కల వెతికారు.గ్రామ శివారులోని చెరువు వద్ద సత్యనారాయణ చెప్పులు కనిపించగా అనుమానంతో చెరువులో గాలించగా మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

## వంగిన విధ్యుత్ స్థంబాలు.. వేలాడుతున్న వైర్లు...సక్కగ చేయండ్రి సార్లు....





**అక్షర విజేత, శివంపేట :** నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారి ఉసరికాపల్లి చౌరస్తా నుండి దొంతి బస్ స్టాప్ వరకు సుమారుగా 10 విద్యుత్ స్థంబాలు సగానికి వంగి విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి అవి పంట పొలాల్లో ఉండటం వల్ల రైతులు భయందోళనకు గురి అవుతున్నారు చాలా రోజుల నుండి అలాగే ఉన్న అటు వైపే చూడని విద్యుత్ అధికారులు రైతులందరు పంటలు వేసుకునే సమయం కూడా వచ్చేసింది కానీ వంగిన స్థంబాలను సరి చేసే టైమ్ ఎప్పుడొస్తుందో అని రైతులు ఎదిరి చూస్తున్నారు ప్రతి పంట కోసే సమయంలో వరి వరి కోత మిషన్ ల తొ ఇబ్బందిగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎలాంటి అవంచానియా సంఘటనలు జరుగకముందే వంగిన స్థంబాలను, వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయాలని సంబంధిత అధికారులను రైతులు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా మేయర్ పుట్టినరోజు వేడుకలు





**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పుట్టినరోజు సందర్భంగా ఆమె నివాసంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ కు చెందిన ప్రజలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో హాజరై మేయర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, ప్రజల ప్రేమాభిమానాలు తనకు నగర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. వేడుకల్లో పూలభోకే లతో కేక్ కట్టింగ్ కార్యక్రమాలు నిర్వహించగా, అభిమానులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ పుట్టినరోజు వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.

# కంటోన్మెంట్ విలీన దీక్షకు మతపెద్దలు, ప్రజాప్రతినిధుల సంఘీభావం

5వ రోజుకు భారీ మద్దతు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ బోర్డును రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలనే డిమాండ్‌తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన రిలే నిరహార దీక్షకు విశేష స్పందన లభిస్తోంది. నియోజకవర్గంలోని హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతపెద్దలు దీక్షా శిబిరాన్ని సందర్శించి ఆశీర్వాదాలు అందజేస్తూ సంఘీభావంగా దీక్షలో కూర్చున్నారు. రాజ్యసభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తదితరులు హాజరై ఈ పోరాటానికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు. కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి ప్రాథమిక సదుపాయాల కోసం ఈ ఉద్యమం జరుగుతోందని నేతలు పేర్కొన్నారు. ఎంపీ ఈటెల రాజేందర్ వెంటనే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి విలీన ప్రక్రియ ప్రారంభించాలన్నారు. అవసరమైతే ఢిల్లీలో ధర్నా చేపట్టేందుకు సిద్ధమని తెలిపారు. వికాస్ మంచ్, రసూల్‌పుర క్రిస్టియన్ చర్చ్ ప్రతినిధులు, ముస్లిం మతపెద్దలు, మార్కెట్ సంఘాలు, కాలనీ అసోసియేషన్లు, మహిళలు, బస్తీల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై శ్రీగణేష్ పోరాటానికి సంఘీభావం తెలిపారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట



**అక్షర విజేత: చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏ.ఈ ప్రకాష్ గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ తో కలిసి గ్రామం లో పర్యటించారు. గ్రామంలో కొత్త విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లూస్ లైన్ లు పరిశీలించారు. అనంతరం ఏ.ఈ మాట్లాడుతూ గ్రామం లో ఉన్న సమస్యలను నమోదు చేయనున్నామని, వాటికి సంబంధించిన అంచనాలను ఉన్నత అధికారులకు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పూదరి పరశురాములు గౌడ్, వార్డ్ సభ్యులు, పూదరి రేణుక, విద్యుత్ శాఖ సిబ్బంది లైన్మెన్ కనకయ్య, జేఎల్ఎం రామకృష్ణ గ్రామ సిబ్బంది పెంటం రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ మధుసూదన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా ములుగు మండలం ఆర్ అండ్ ఆర్ కాలనీ తానేదారుపల్లి గ్రామానికి చెందిన తోట్ల స్వామి గత వారం రోజుల క్రితం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపిటిసి లింగారెడ్డి, మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. వారితోపాటు 5వ వార్డ్ ఆంజనేయులు యాదవ్, 6వ వార్డు సుధాకర్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ సింగం కనకయ్య యాదవ్, విలేజి ప్రెసిడెంట్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు గొల్లపల్లి శంకర్ గౌడ్, మల్లేష్, గోపాల్ గౌడ్, నర్సింలు, బాబు, కనకయ్య, గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, ఎల్లం, మల్లేష్, ఎంబరి కిరణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురం గ్రామ అంగన్వాడి విద్యార్థులకు యూనిఫార్ముల పంపిణీ



**అక్షర విజేత:** తుర్కపల్లి వెంకటాపురం అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం అందించిన విద్యార్థుల యూనిఫార్మ్?లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి కర్రె మాధవి కరుణాకర్ గౌడ్ ఉపసర్పంచ్ ఆరుట్ల ఉదయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అంగన్వాడి టీచర్ శ్రీమతి నారా స్వప్న ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా జరిగింది. సర్పంచ్ మాధవి గారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అంగన్వాడి స్థాయిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. పిల్లలు శుభ్రమైన దుస్తులు ధరించి పాఠశాలకు హాజరైతే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొడపాక అక్షిత నార నాగరాజు పల్లెపాటి అనిల్ గ్రామపంచాయతీ కార్యదర్శి ధార మహేందర్ వనజ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పిల్లలను ప్రోత్సహించడంతో ఆనంద వాతావరణం నెలకొంది.

# నాగారం కీర్తి హాస్పిటల్ వైద్యుల అరుదైన ఘనత




**అక్షర విజేత,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం నాగారంలో కీర్తి హాస్పటల్లో అరుదైన వ్యాధితో తీవ్ర శారీరక వేదనతో పాటు జీవితంపై విరక్తి చెందిన ఓ బాధితుడికి నాగారంలోని కీర్తి హాస్పిటల్ వైద్యులు పునర్జీవనం అందించారు. కాప్రా మండలం జెమ్మిగడ్డ ప్రాంతానికి చెందిన కిష్టయ్య (50) గత కొన్ని సంవత్సరాలుగా మూత్ర విసర్జన సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ గురువారం నాగారం కీర్తి హాస్పిటల్?లో చికిత్స కోసం చేరాడు. ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ నవీన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య పరీక్షల్లో, బాధితుడి కిడ్నీలు దెబ్బతిని మూత్ర సంచిలో భారీ రాయి ఏర్పడినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం డా. దీపక్ బచ్చు (యూరాలజిస్ట్), డా. రంజిత్ (అనస్థీషియా), డా. శ్రవీణ్ గౌడ్ (జనరల్ సర్జన్)ల ఆధ్వర్యంలో సుమారు మూడు గంటల పాటు క్లిష్టమైన శస్త్రచికిత్స నిర్వహించి, క్రికెట్ బంతి పరిమాణంలో ఉన్న సుమారు 300 గ్రాముల బరువైన రాయిని విజయవంతంగా తొలగించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కిడ్నీలో రాళ్లు ఏర్పడితే భరించలేని నొప్పి కలుగుతుందని, నిర్లక్ష్యం చేస్తే మూత్రపిండాలు పూర్తిగా దెబ్బతింటాయని తెలిపారు. ఈ బాధితుడిలో కిడ్నీలు చెడిపోవడం వల్ల మూత్రం సరైన మార్గంలో బయటకు వెళ్లక మూత్ర సంచిలో పెద్ద రాయి ఏర్పడిందన్నారు. ఈ తరహా రాయిలు చాలా అరుదుగా ఏర్పడతాయని, వాటిని తొలగించడం సవాలుతో కూడుకున్న ప్రక్రియని వివరించారు. ఈ శస్త్రచికిత్సలో కీర్తి హాస్పిటల్ డైరెక్టర్ సత్యం గౌడ్?తో పాటు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభ్యున్నతి అభివృద్ధి కై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది






మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

రాయికల్ పట్టణ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

మహిళా సంఘాలకు 11 లక్షల రూ:ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**అక్షర విజేత,రాయికల్:** ప్రజలకు చెందాల్సిన సంక్షేమపథకాలు అమలు అయ్యే విధంగా చొరవ తీసుకుంటానని రాష్ట్రసాంఘిక గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణ కేంద్రానికి వివిధ అభివృద్ధి పనులకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సంక్షేమ గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్థానిక మార్కండేయ మందిరంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాయికల్ పట్టణంలో 7 కోట్ల 20 లక్షల రూ:ల నిధులతో పట్టణ అభివృద్ధి పనులకు శనివారం రోజున తెలంగాణ రాష్ట్రసాంఘికసంక్షేమగిరిజన శాఖ మంత్రి అడ్లూరిలక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని, మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్రాజెక్ట్, బస్సులు, వ్యాపారాలు, క్యాంటీన్ ప్రభుత్వఏకరూపదుస్తులు తయారీలతో మహిళల అభివృద్ధికి అనేకకార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి నూతనరేషన్ కార్డుల పంపిణీతో పాటు అనేక సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా విడతల వారీగా లబ్ధిదారుల ఖాతాలో నేరుగా నిధులు జమవుతున్నాయని, సన్న వడ్లకు బోనస్ అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వ మాదేనని అన్నారు. ప్రజలకు చెందాల్సిన సంక్షేమ పథకాలు అమలయ్యే విధంగా చొరవ తీసుకుంటానని, ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ ల హామీలు నూటికి నూరు శాతం అమలు చేస్తామని ఇప్పటికే 4 గ్యారెంటీ పథకాలు అమలవుతున్నాయని, గత ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టు పాపం నేటి ప్రభుత్వం పై పెద్ద పిడుగుల పడి ప్రతినెల వందల కోట్లరూ.లు వడ్డీ చెల్లిస్తూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు అమలే చేస్తున్నాం. జగిత్యాల ఎమ్మెల్యేడా: సంజయ్ కుమార్ వినతి మేరకు రాయికల్ పట్టణంలో అన్ని కులాల సంఘాల అభివృద్ధికి, స్మశాన వాటిక లకు నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. తదుపరి జగిత్యాల ఎమ్మెల్యే డా:సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాయికల్ పట్టణానికి 15 కోట్ల రూ :ల నిధులతో రాయికల్ పురపాలక సంఘ సమగ్ర అభివృద్ధి చేస్తామన్నారు. 260 కోట్ల రూ:ల నిధులతో జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మహిళా సంఘాలకు 11 లక్షల రూ:లు వడ్డీ లేని రుణాలను మంత్రి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశాం. రాయికల్ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని రాయికల్ మున్సిపల్ అభివృద్ధికి ప్రభుత్వ పక్షాన మంత్రి లక్ష్మణ్ కుమార్ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ రాజాగౌడ్, ఆర్డీవో మధుసూదన్, రాయికల్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు, రాయికల్ తహసిల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, మెప్మా ఏవో శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తుంది





మున్సిపల్ ఎన్నికల్లో గట్టి పోటీ ఇస్తాం, నిబద్ధత కలిగిన నాయకులకు పార్టీ టికెట్ లు ఇస్తాం : మిరియాల రామకృష్ణ.

**అక్షర విజేత ఖమ్మం:** జనసేన పార్టీ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తుందనీ ఆ పార్టీ ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ తెలిపారు. బైపాస్ రోడ్డు లోని కృష్ణా ఫంక్షన్ హాల్ లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని తెలియజేసారు. జంపు జిలానీ నేతలను కాకుండా నిబద్ధత గల యువతను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఒక పార్టీలో గెలిచి పదేళ్ల పదవులు అనుభవించి మళ్లీ మరో పార్టీలో చేరుతూ వాళ్లే కోట్లు పోసి టికెట్లు కొనుక్కుంటున్నారనీ విమర్శించారు. జరగబోయే కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలకు గట్టి పోటీ ఇవ్వబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు రామకృష్ణ, మిర్యాల జగన్ మోహన్, తుడుం ఉత్తమ్ రాజు, బానోత్ దేవేందర్, షేక్ హసీనా, స్రవంత్ కన్నా రమణ కుమార్, గంగాధర్, గుండబోయిన నరేష్, దుర్గ ప్రసాద్, దినేష్ నరసింహారావు పుల్లారావు, విజయ్, హరి, వంశీ, బాణాల శ్రీకాంత్, కిషోర్ అఖిల్, వెంకన్న, సాయి కృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.

# ఆడపిల్లల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల గోడ ప్రతులను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్.





**అక్షర విజేత ఖమ్మం:** ఆడపిల్లల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం ముస్లిం మైనార్టీ ప్రతినిధులతో కలిసి మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 7 మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు నడుస్తున్నాయని, వీటిలో 6 నుంచి 12వ తరగతి వరకు నాణ్యమైన విద్య మైనారిటీలకు అందించడం జరుగుతుందని అన్నారు. ఖమ్మంలోని మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో చదివిన 38 మంది విద్యార్థులకు ఐఐటీ సీట్లు, 39 మంది ఎంబీబీఎస్, 11 మంది సీఏ, 14 మంది లా సెట్ క్రాక్ చేశారని తెలిపారు. మైనారిటీ జీవితాలలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం మైనారిటీ విద్యా సంస్థలు ఏర్పాటు చేసిందని అన్నారు. మనం బాగుపడాలంటే చదువు చాలా కీలకమని అన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్, ప్రభుత్వ ఉపాధిలో మహిళలు బాగా రాణిస్తున్నారని అన్నారు. ముస్లిం వర్గాలలో బాలికల విద్యను ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాలో సీట్లను పూర్తి స్థాయిలో భర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్, సిఐ రామకృష్ణ, రీజినల్ లెవెల్ కో ఆర్డినేటర్ ఎంజె అరుణకుమారి, ముస్లిం మత పెద్దలు, మస్జిద్ కమిటీ సదర్లు ( ప్రెసిడెంటు / సెక్రటరీ ), మైనారిటీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాటర్డే సెమెన్ ద్వారా కృత్రిమ గర్భధారణ



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండలం జమ్మికుంట గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో జిల్లా పశు వైద్యులు మరియు పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచితం పశువైద్య శిబిరం గ్రామ సర్పంచ్ తాటిపల్లి బాలమ్మ పశువైద్య అధికారి డాక్టర్ నాగార్జున పాటిల్ ఉచిత గర్భకోశ నివారణ శిబిరం ప్రారంభించారు. డాక్టర్ నాగార్జున పాటిల్ మాట్లాడుతూ పాడి పశువులలో గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు చేయించుకొని సకాలంలో చూడికట్టేల చూసుకోవాలన్నారు. పాడి పశువు ఈనిన తర్వాత 90 రోజుల ఎద లక్షణాలను గుర్తించి గోపాలమిత్ర ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాటర్డే సెమెన్ ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవడం 90 శాతం ఆడ దూడలు జన్మిస్తాయని మేలు జాతి లేగ దూడలు జన్మించడం వలన పాడి రైతులు లాభ పడతారని పుట్టిన లేగ దూడలకు 15 రోజుల తర్వాత నుండి ఆరు నెలల వరకు నట్టల నివారణ మందులు తాగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఎస్.ఏ ధర్మచందర్ మెదక్ జిల్లా గోపాల మిత్ర సూపర్ వైజర్ యం.శ్రీనివాస్ రెడ్డి గోపాల మిత్రులు జిల్లా అధ్యక్షులు పుట్ల మల్లేశం గౌడ్ గోపాలమిత్ర పి. మహేష్ రెడ్డి, పి. సతీష్ గౌడ్ ఉపసర్పంచ్ ఎస్.రఘుపతి రెడ్డి గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.



# ఎంపీ వద్దిరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ శ్రేణులు






**అక్షర విజేత ఖమ్మం:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు ఖమ్మం తెలంగాణ భవన్ లో శనివారం ఘనంగా జరిగాయి.తన జన్మదినం సందర్భంగా హైదరాబాద్ నుంచి ఖమ్మం చేరుకున్న ఎంపీ రవిచంద్రకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యలతో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర చేత కేక్ కట్ చేయించి శాలువాలతో ఘనంగా సన్మానించారు, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలలో పార్టీ నగర శాఖ అధ్యక్షుడు పగడాల నాగరాజు, సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ,బెల్లం వేణు,ఖమర్,సామినేని హరిప్రసాద్,లకావత్ గిరిబాబు, పగడాల నరేందర్, మక్బూల్,దేరంగుల బ్రహ్మం,బలుసు మురళీకృష్ణ,లింగనబోయిన సతీష్,నమలికొండ వంశీ, మహ్మద్ రఫీ,భాషబోయిన వీరన్న, పలువురు జర్నలిస్టులు పాల్గొని ఎంపీ వద్దిరాజుకు హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.

# రోజుగార్ మేళా కార్యక్రమంలో నియమితులైన యువతకు నియామక పత్రాలు

## విశ్వగురు స్థానంలో భారతదేశన్ని నిలపాలనేదే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం..

## హోమ్ వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్..




**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని హకీంపేట్ లో గల నేషనల్ ఇండస్ట్రీయల్ సెక్యూరిటి అకాడమీ అథారిటిలో ఏర్పాటు చేసి రోజ్?గార్ మేళా కార్యక్రమం కింద నియమితులైన యువతకు నియామక పత్రాలను అందించే కార్యక్రమంలో ఎన్ఐఎస్ఎ డైరెక్టర్ డిపి.పరిహార్, డిప్యూటి డైరెక్టర్ అనీల్ దాము లతో కలిసి సహాయ మంత్రి బండిసంజయ్ కుమార్ పాల్గొన్నారు. అనంతర జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా సహాయ మంత్రి మాట్లాడుతూ ఈ వేదిక ఒక భరోసా, భవిష్యత్తులో ఉద్యోగం కల్పిస్తుందనడానికి ఏలాంటి సందేహం లేదన్నారు. భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తుందని, నిరుద్యోగయువత కష్టపడి చదవి ఉద్యోగం సంపాదించాలని అన్నారు.ఉద్యోగ ప్రక్రియలో ఎక్కడ ఎలాంటి అవినీతికి తావు లేదన్నారు.కొత్తగా నియమితులైన ఉద్యోగులకు సూచనలు చేస్తూ, కేవలం జీతం కోసం కాకుండా దేశం, సమాజ సేవకు అంకితభావంతో పని చేయాలని బండి సంజయ్ కుమార్ కోరారు. వికసిత భారత్ ఏ2047 లక్ష్యంతో భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని, ఆ లక్ష్య సాధనలో కొత్త ఉద్యోగులు నిరంతర భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగమే సాంధించాలనే ధృక్పదంతో కాకుండా, ఉపాధి సృష్టికి అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలన్న ప్రధాన మంత్రి సంకల్పానికి అనుగుణంగా, రోజ్గార్ మేళా ఈ దృక్పథాన్ని కార్యరూపంలోకి తీసుకువచ్చే ముఖ్యమైన కార్యక్రమంగా నిలుస్తోందన్నారు.దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో 61 వేల మంది కొత్తగా నియమితులైన ఉద్యోగులకు నియామక పత్రాలు అందించే ఉద్దేశంతో 18వ రోజ్గార్ మేళాను నిర్వహించారు.హైదరాబాద్?లోని ఎన్ ఐ ఎస్ ఏ లో మొత్తం 238 మంది అభ్యర్థులు నియామక పత్రాలు స్వీకరించారు. ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్గా రోజ్గార్ మేళాలను ఉద్దేశించి ప్రసంగించారు. ముందుగా భారత ప్రభత్వ హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి పుష్పగుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు.

# కష్టపడ్డ కార్యకర్తలకు అండగా ఉంటా

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## క్రింది స్థాయి నుంచి వచ్చా కార్యకర్తల కష్టం తెలుసు.




**అక్షరవిజేత, రాయికల్:** కిందిస్థాయి కార్యకర్త నుండి వచ్చా తనకు కార్యకర్తల కష్టం విలువ తెలుసని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం రాయికల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం కమిషన్ల కోసం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని పరిస్థితి నుండి ప్రజాపాలనలు ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందుతున్నాయన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే కలిసే పరిస్థితి లేకుండే అని ప్రజా పాలల్లో కార్యకర్త కూడా ముఖ్యమంత్రిని కలిసే వెసులుబాటు కల్పించిందన్నారు. మహాలక్ష్మి పథకం అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందని తెలిపారు. జీవన్ రెడ్డి సూచించిన మాదికుంట అభివృద్ధి, జగన్నాథ్ పూర్ వంతెనకు శంకుస్థాపన, ప్రభుత్వ ఆసుపత్రి స్థలం అన్యక్రాంతం కాకుండా ఏర్పాటు, ఫైర్ స్టేషన్ మంజూరు వంటి హామీలను అమలు చేద్దాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జగిత్యాల పరిణామాలను గ్రహిస్తుందని, సీనియర్ కార్యకర్తలకు వెన్నంటి ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు మున్సిపల్ ఎన్నికల్లో సీట్లు ఇచ్చేందుకు పార్టీ అధిష్టాన వర్గం ఖచ్చితమైన వైఖరీతో ఉందన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి చొరవతోనే తాను మంత్రి అయ్యాయని కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అందుకు తానే నిదర్శనమన్నారు.చివరిదాక మంత్రి వర్గంలో తన పేరు లేదని చివరి నిమిషంలో తాను పడ్డ కష్టాన్ని గ్రహించి పార్టీ పెద్దలు తనకు మంత్రి పదవి కట్టబెట్టారని తెలిపారు.కార్యకర్తలు అధైర్యపడవద్దని మనకు మంచి రోజులు వస్తాయని చెప్పారు.పార్టీ కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి మున్సిపల్ ఫీఠంపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసేదాక పని చేయాలన్నారు.రాయికల్ మాదిగ కుంట అభివృద్ధికి కృషి చేస్తనని హామి ఇచ్చారు.జీవన్ రెడ్డి విజ్ఞప్తితో జగన్నాథ్ పూర్ బోర్నపల్లి బ్రిడ్జి మంజూరుకు తను మొదటి సంతకం చేసానన్నారు.

**అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ**

జెండా మోసిన కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రభుత్వం అండగా నిలవాలని కార్యకర్తల శ్రమ ఫలితంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. కొంతమంది అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పనిచేస్తున్నానని అనడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం అన్ని నియోజకవర్గ, మున్సిపాలిటీల అభివృద్ధికి యూనివర్సల్ గా పథకాలను నిధులు కేటాయిస్తుందన్నారు.అభివృద్ధి అంటే నిరుపయోగంగా ఉన్న రాయికల్ ,జగిత్యాల్, బీర్పూర్ ఫిల్టర్ బెడ్ కు ఒక్కొక్క దానికి 5కోట్లు చొప్పున 15 కోట్లు నిధులు, సిసి రోడ్లకు 10 కోట్లు, జగన్నాథ్ పూర్ బ్రిడ్జికి 17 కోట్లు, ధర్మపురి గోదావరి పరివాహ ప్రాంతానికి శుద్ధికి 25 కోట్లు, మాదిగ కుంట శుద్ధికి 6 కోట్లు, గతం లో బోర్నపల్లి బ్రిడ్జికి 70 కోట్లు నిధులు తీసుకురావడం అభివృద్ధి అంటారన్నారు. విద్య ప్రాధాన్యమిస్తూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లు రాష్ట్రవ్యాప్తంగా 100 అనుమతి ఇచ్చారని మనకు కూడా వచ్చిందన్నారు. ఏ సి డి నిధులతో తాను రాయికల్ పట్టణంలో నీటి కొరత ఉన్న సుమారు 6 వార్డులకు నీరు అందించేందుకు కృషి చేశానన్నారు. మాదిగకుంట శుద్ధి చేసేందుకు అంచనా విలువలు చేపట్టానని తెలిపారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు గాజెంగి నందయ్య,పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మాజీ జెడ్పటిసి గోపి మాధవి రాజరెడ్డి, మాజీ కౌన్సిలర్ అనురాధ, మహిళ అధ్యక్షురాలుమమత, మహేందర్ గౌడ్,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుప్రసాద్, ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,పట్టణ అధ్యక్షులు నాగరాజు,నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి, నర్సయ్య, నరేష్,షాకీర్,మున్ను,రాకేష్,కొత్తపెల్లి గోపాల్, రాజారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభ్యున్నతి అభివృద్ధి కై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## రాయికల్ పట్టణ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## మహిళా సంఘాలకు 11 లక్షల రూ:ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**అక్షర విజేత,రాయికల్:** ప్రజలకు చెందాల్సిన సంక్షేమపథకాలు అమలు అయ్యే విధంగా చొరవ తీసుకుంటానని రాష్ట్రసాంఘిక గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణ కేంద్రానికి వివిధ అభివృద్ధి పనులకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సంక్షేమ గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్థానిక మార్కండేయ మందిరంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాయికల్ పట్టణంలో 7 కోట్ల 20 లక్షల రూ:ల నిధులతో పట్టణ అభివృద్ధి పనులకు శనివారం రోజున తెలంగాణ రాష్ట్రసాంఘికసంక్షేమగిరిజన శాఖ మంత్రి అడ్లూరిలక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని,మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్రాజెక్ట్, బస్సులు,వ్యాపారాలు,క్యాంటీన్ ప్రభుత్వఏకరూపదుస్తులు తయారీలతో మహిళల అభివృద్ధికి అనేకకార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి నూతనరేషన్ కార్డుల పంపిణీతో పాటు అనేక సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా విడతల వారీగా లబ్ధిదారుల ఖాతాలో నేరుగా నిధులు జమవుతున్నాయని, సన్న వడ్లకు బోనస్ అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వ మాదేనని అన్నారు. ప్రజలకు చెందాల్సిన సంక్షేమ పథకాలు అమలయ్యే విధంగా చొరవ తీసుకుంటానని, ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ ల హామీలు నూటికి నూరు శాతం అమలు చేస్తామని ఇప్పటికే 4 గ్యారెంటీ పథకాలు అమలవుతున్నాయని, గత ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టు పాపం నేటి ప్రభుత్వం పై పెద్ద పిడుగుల పడి ప్రతినెల వందల కోట్లరూ.లు వడ్డీ చెల్లిస్తూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు అమలే చేస్తున్నాం. జగిత్యాల ఎమ్మెల్యేడా: సంజయ్ కుమార్ వినతి మేరకు రాయికల్ పట్టణంలో అన్ని కులాల సంఘాల అభివృద్ధికి, స్మశాన వాటిక లకు నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. తదుపరి జగిత్యాల ఎమ్మెల్యే డా:సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాయికల్ పట్టణానికి 15 కోట్ల రూ :ల నిధులతో రాయికల్ పురపాలక సంఘ సమగ్ర అభివృద్ధి చేస్తామన్నారు. 260 కోట్ల రూ:ల నిధులతో జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మహిళా సంఘాలకు 11 లక్షల రూ:లు వడ్డీ లేని రుణాలను మంత్రి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశాం. రాయికల్ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని రాయికల్ మున్సిపల్ అభివృద్ధికి ప్రభుత్వ పక్షాన మంత్రి లక్ష్మణ్ కుమార్ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్,అదనపు కలెక్టర్ రాజాగౌడ్,ఆర్డీవో మధుసూదన్,రాయికల్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు, రాయికల్ తహసిల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి,మెప్మా ఏవో శ్రీనివాస్,ప్రజాప్రతినిధులు, నాయకులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# జరగబోయే మున్సిపల్ ఎలక్షన్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం



**అక్షర విజేత,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని మూడు మున్సిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియ ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు రిటర్నింగ్ అధికారులు మరియు అదనపు రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రిటర్నింగ్ అధికారుల విధులు బాధ్యతలు మరియు ఎన్నికల ప్రవర్తన నియమావళి విషయమై వివరంగా శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ శిక్షణ లో నామినేషన్ల స్వీకరించే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు , నామినేషన్ల పరిశీలన, పోటీ చేయనున్న అభ్యర్థులకు కేటాయించే సింబల్ అలాట్మెంట్ , పోస్టల్ బ్యాలెట్స్ మరియు బ్యాలెట్ పేపర్ ఇచ్చేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్టు , పోలింగ్ కంటే ముందు పోలింగ్ సమయములో మరియు పోలింగ్ పూర్తయిన తర్వాత చేయవలసిన పనులు జాగ్రత్తల పైన సవివరంగా శిక్షణ ఇవ్వడం జరిగినది. అదేవిధంగా ఎన్నికలలో పోటీ చేయుచున్న అభ్యర్థులు చేయవలసిన ఖర్చుల వివరాలు, పోటీ చేయుచున్న అభ్యర్థులు చేసే ఖర్చుల కొరకు నిర్వహించే అకౌంట్ నిర్వహణ వివిధ అంశాలపై పూర్తిగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఎన్నిక పూర్తి అయిన తదుపరిపరి కౌంటింగ్ ప్రక్రియ జరుగు విధానంపై కూడా శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారి సాంబశివరావు, ట్రైనింగ్,మరియు మాన్ పవర్ మానేజ్మెంట్ నోడల్ అధికారి,శ్రీమతి విజయ కుమారి మాస్టర్ ట్రైనర్స్ మురళీకృష్ణ వేణు కుమార్ వెంకటేష్, ఎన్నికలలో పాల్గొనబోవు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్యమాత నూతన దేవాలయం ప్రారంభోత్సవం

## వంద సంవత్సరాల గ్రామ ఆవిర్భావ దినోత్సవం

## ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

## కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కాని లక్ష్మమ్మ

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామ పంచాయతీ పరిధిలోని కె.కె బస్తీ లో ఆరోగ్య మాత నూతన దేవాలయ ప్రారంభోత్సవం మరియు వంద సంవత్సరాల గ్రామ ఆవిర్భావ మహోత్సవము గ్రామ మాజీ సర్పంచ్ థామస్ రెడ్డి, ప్రస్తుత సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ, అధ్వర్యం లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసన సభ సభ్యులు సబిత ఇంద్ర రెడ్డి, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జనార్ధన్ గౌడ్,షో రెడ్డి, ఆరోగ్య రెడ్డి,రాజపు రెడ్డి,వార్డు సభ్యులు మహేందర్ ,మల్లేష్, శ్రీను ,కుమార్,శ్రీనివాస్ గౌడ్,శివ కుమార్,శేఖర్,భాను ప్రసాద్, యాదయ్య, మాజీ వార్డు సభ్యులు రమేష్, మల్లేష్ గ్రామ పెద్దలు, వెంకటేష్ యాదవ్, అశోక్, రవి, రాజు, శంకరయ్య,గ్రామ యువత భాస్కర్, ప్రవీణ్, రాఘవేందర్, శివ, మహేష్, అరవింద్, సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# ప్లెమింగ్ ల్యాబ్ రీటరీస్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాలకు ఫర్నిచర్ అందజేత!


## మేనేజింగ్ డైరెక్టర్ జయమురుగన్ ప్రకాష్!!



**అక్షర విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని గోమారం పాలిటెక్నిక్ కళాశాలకు ప్లెమింగ్ రేటరిస్ సమస్త ఆధ్వర్యంలో సామాజిక బాధ్యత అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ కార్యక్రమంలో భాగంగా గోమారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు అవసరమైన కుర్చీలు మరియు ఆఫీస్ ఫర్నిచర్, కంప్యూటర్ కుర్చీలు సీలింగ్ ఫ్యాన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం డి జయమురుగన్ ప్రకాష్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తామని, వారు భవిష్యత్తుకు ఎంతగానో దోహద పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జి రామ్ కుమార్, జే మనోహర్, మల్లికార్జున రెడ్డి, ధరణి శ్రీనివాస్, రాజేంద్ర పాల్గొన్నారు. ఫర్నిచర్ అందజేసినందుకు ప్లెమింగ్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకార కొనసాగించాలని పాలిటెక్నిక్ కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఆకాంక్షించారు.

# ఎన్ఎస్యుఐ నాయకుడిగా చేసిన కృషికి కౌన్సిలర్ టికెట్ కేటాయించాలి

## ఎన్ఎస్యుఐ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు బి.నందకిషోర్.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఎన్ఎస్యుఐ నాయకులకు రానున్న మున్సిపల్ ఎన్నికలలో అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఎన్ఎస్యుఐ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు నందకిషోర్ వినోద్ పత్రం అందించారు. 25 ఏళ్ల వయసు, 8 ఏళ్ల పోరాటం, 3 సార్లు జైలు, 50 కి పైగా కేసులు, ఒకటే జెండా కాంగ్రెస్ గెలుపే ఎజెండాగా నేటికి ఎలాంటి స్వర్ధం లేకుండా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ విద్యార్థుల గొంతుకై పోరాటానికి నడుము బిగించి నడిచిన నేను పోరాటం చేసినందుకు బహుమతిగా ఒకపాటి తెరాస ప్రభుత్వం ఒక కిడ్నీ పగలకోటడం, పక్కటెముకలు విరగకోటడం అలా ఎనో సర్లు ఎనో విధాలుగా ఇబంధులు పెట్టిన..! పట్టిన జెండా నీ వదలకుండా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 24 వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ టికెట్ కోసం నాతో పాటు ఎన్నో ఇబ్బందులకు గురైన ఎన్ఎస్యుఐ నాయకులకి సరైన స్థానాలు కల్పించి న్యాయం చేయవలసిందిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి కలిసి వినతి పత్రం అందించాము అని ఎన్ఎస్యుఐ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు బి.నందకిషోర్ తెలిపారు.

# పెద్ద గొట్టుముక్కలలో నీటి సమస్యను పరిష్కరించిన గ్రామ సర్పంచ్ నవీన్ ముదిరాజ్!!



**అక్షర విజేత,శివంపేట :** శివంపేట్ మండలంలోని పెద్దగొట్టిముక్కుల గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా చేస్తామని సర్పంచ్ మోకాళ్ల నవీన్ అన్నారు. గ్రామంలోని 5వ వార్డులో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంచినీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని శుక్రవారం మంచినీటి బోరును వేయించడం జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ.. గ్రామస్థుల అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు రానియ్యబోమని, గ్రామస్థుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు సులోచన ధర్మారెడ్డి,సెగూరి మహేష్ గౌడ్, మాజీ డైరెక్టర్ అల్లాడి వీరేశం, ఉపసర్పంచ్ అల్లాడి ఆంజనేయులు, వాకిటి వీరారెడ్డి, లాలోళ్ల నవీన్, బింగి కృష్ణ, బేరి సాయికుమార్, మోకాళ్ల హరీష్, గుండ లక్ష్మణ్, చెత్రి మల్లమ్మ, మంత్రి వైష్ణవి, చాకలి లక్ష్మీ, చెగూరి లత, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత
ఆదివారం-25-జనవరి- 2026

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పాండురంగాపురం శాఖ వారి ఆధ్వర్యంలో కళాజాత



**అక్షర విజేత ఖమ్మం:** రఘునాథపాలెం మండల పరిధిలో తెలంగాణా గ్రామీణ బ్యాంక్ పాండురంగాపురం శాఖ వారి ఆధ్వర్యంలో కళా జాత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ హరీష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలని, ప్రభుత్వం వారు అందిస్తున్న భీమా పథకాలు ఉపయోగించుకోవాలని మరియు రుణాలు సకాలంలో చెల్లించాలని సూచించారు. అలాగే సైబర్ మోసాల పట్ల జాగ్రత్త గా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మేనేజర్ హరీష్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ రవి కుమార్, బ్యాంక్ మిత్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఆర్టీసీ డిపోను సందర్శించిన రీజినల్ మేనేజర్ కె.జాన్ రెడ్డి





**అక్షరవిజేత,దేవరకొండ :** దేవరకొండ ఆర్టిసి బస్సు సందర్శించిన రీజినల్ మేనేజర్ ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ విజయకుమారి సిబ్బంది స్వాగతం పలికారు అనంతరం డ్రైవర్స్ డే ని పురస్కరించుకొని డ్రైవర్లకు గులాబీ పూలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డిపో ఆవరణలో మొక్కను నాటారు. డ్రైవర్ లకు ఉద్దేశించి మాట్లాడుతూ డ్రైవర్స్ యొక్క గొప్పతనాన్ని గుర్తించి మొట్ట మొదటగా ఆర్టీసీ లోనే డ్రైవర్స్ డే జరపడం జరిగిందని అన్నారు సంస్థ మనుగడ డ్రైవర్ పై ఆధారపడి ఉంటుందని తెలుపుతూ డ్రైవర్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు వారి కష్టాన్ని సేవలను ఆర్టీసీ ఎల్లపుడు గుర్తించి సన్మానిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎంఎఫ్ వెలుగు కృష్ణయ్య, వెల్ఫేర్ బోర్డు మెంబెర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మశాలి యువజన సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్



**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ పట్టణ కేంద్రంలో శనివారం పద్మశాలి యువజన సంఘం క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర సంక్షేమ గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు జగిత్యాల ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు ,సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, ఉపాధ్యక్షుడు దాసరి గంగాధర్ కోశాధికారి ఆడేపు నర్సయ్య యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సత్యనారాయణ,సింగని సతీష్, కోశాధికారి బొమ్మకంటి నవీన్, సంయుక్త కార్యదర్శి అనుమల్ల చంద్ర తేజ, గంట్యాల ప్రవీణ్,అష్టమవాడ పెద్దలు, కట్టెకోల భాస్కర్ దాసరి శ్రీను, శ్రీరాముల వెంకటస్వామి,మరియు హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, కార్యవర్గ సభ్యులు, పద్మశాలి రాష్ట్ర కార్యదర్శి జక్కల చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిని దృష్టిలో ఉంచుకొని మంచి నీటి సమస్య పరిష్కారం కోసం బోరు వేయించిన గ్రామపంచాయతీ పాలకవర్గం!!





**అక్షర విజేత,శివంపేట :** మండల కేంద్రమేన శివ్వంపేట లో వేసవిలోమంచి నీటి సమస్య పరిష్కారం కోసం తాజామాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త మరియు గ్రామపెద్దల సలహామేరకు శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారం కొరకు నూతన మంచినీటి బోరును గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో మంజీరా నీళ్లు తక్కువ రావడంతో గ్రామంలో నీటి సమస్య విపరీతంగా ఉంటుంది కాబట్టి ముందు జాగ్రత్తగా బోరు వేయిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామసర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేష్, వార్డు సభ్యులు ముయ్యడి ముత్యాలు, ఈసారపు రాజుగౌడ్, పెద్దగోని శ్రీనివాస్ గౌడ్, కోవూరి యాదగిరి, శేరిపల్లి నరేష్, దేవునబోయిన క్రిష్ణ, కోలా కిషన్, కమలయ్యగారి నర్సింలు, కొడకంచి గణేష్ గౌడ్, రెడ్డిపల్లి అశోక్, పెద్దకోలా విక్రమ్, మాజీ ఉపసర్పంచ్ బసంపల్లి రామగౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు ముద్దగల లక్ష్మి నర్సయ్య, మాజీ వార్డు సభ్యులు వంజరి కొండల్, బసంపల్లి పోచగౌడ్, దాడువయి అశోక్, ముయ్యడి సింహం, కోవూరి వెంకటేష్, పంబాల సంతోష్, జంగం సురేష్, మరియు నాయకులు వరగంటి రమేష్ సేటు, పైనం యాదగిరి, దొడ్ల అశోక్, బిస్కుందు నారాయణ, గొట్టిముక్కులా దర్శన్, దేవునబోయిన వెంకటేష్, కాముని నాగేష్, పుల్లయిగారి నాగరాజు, లస్కరి స్వామి, గౌడీగూడెం ఆంజనేయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి



**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ పట్టణంలో విలేఖరులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కు స్థలం కేటాయించాలని కోరుతూ రాయికల్ ప్రెస్ క్లబ్ (జె.ఎ.సి) సభ్యులు కార్యవర్గం తెలంగాణ రాష్ట్రసాంఘికసంక్షేమశాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. రాయికల్ పట్టణం లోని డబుల్ బెడ్ రూమ్ దగ్గర ఖాళీగా ఉన్న దాదాపు రెండు ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఖాళీగా ఉంది . అట్టి భూమిలో అనేక సంవత్సరాల నుండి జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం కోరుతున్నప్పటికీ స్పందన లేదు. అనేక మంది జర్నలిస్టులు స్వంత ఇల్లు లేక అద్దె ఇండ్ల లో కాలం వెల్లదీస్తున్నారని తమరు స్పందించి ఖాళీగా ఉన్న అట్టి స్థలాన్ని కేటాయించగలరని మరియు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కొరకు తహసిల్దార్ కార్యాలయం రోడ్ లో ఉన్న బస్టాండ్ వద్ద ఖాళీగా ఉన్న స్థలాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతకుంట సాయికుమార్,ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య,కోశాధికారి కడకుంట్లజగదీశ్వర్ ,ఉపాధ్యక్షులుశ్యామ్ సుందర్, యాచామనేని కిరణ్ బాబు, సహా కార్యదర్శి తిరుమల శంకర్ గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్ మాజీ అధ్యక్షులు వాసరి రవి,మాజీ కోశాధికారి మచ్చ శేఖర్ సభ్యులు గన్నవరం గంగాధర్, అందె రంజిత్ తీగుల్ల గోపి,ఓరగంటి భీమ్ రాజ్ అనుపురం లింబాద్రి గౌడ్,ఎండి ఇర్ఫాన్ గట్టుపల్లి నరేష్ ,గంట్యాల ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ అభినందన సభ



### పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం
### సర్పంచ్ బండి రేణుక శంకర్

**అక్షర విజేత: హన్మకొండ/నడికుడ :** నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజున చర్లపల్లి గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన పాలక వర్గానికి చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ అధ్యక్షత వహించగా సర్పంచ్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్ష అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంఖ్య పెరగడానికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అనంతరం సర్పంచ్ బండి రేణుకా శంకర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. అనంతరం సర్పంచ్ బండి రేణుక శంకర్, ఉప సర్పంచ్ మామిడాల శ్రీనివాస్ రెడ్డి వార్డు మెంబర్లు భీముడి విజయ, తూర్పాటి ఐలయ్య, భనువారి తిరుపతమ్మ, పొడిశెట్టి బ్రహ్మం, మీనుగు దేవేందర్ ,శీలం కవిత, పరిషవేణి కుమారస్వామి, పరిష బోయిన స్వరూప, శీలం రాకేష్, గంగారం నాగలక్ష్మి, బొల్లారం ప్రత్యూష లను పాఠశాల ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, అంగన్వాడీ టీచర్స్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా కంచరాజు కుమార్ పుల్లూరి రామకృష్ణ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కందికట్ల రమ, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మీ నందిపాటి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం-2005 ఏ సెక్షన్ దేనికోసం

### తెలుసుకోవాల్సిన ముఖ్యమైన విషయాలు



**అక్షర విజేత, దేవరకొండ :** సమాచార హక్కు చట్టంలో 31 సెక్షన్లు ఉన్నప్పటికీ సామాన్యులకు నిత్యం ఉపయోగపడేవి కేవలం 5 నుండి 6 మాత్రమే. అవేంటో తెలుసుకుందాం స.హ.చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డా,, కొర్ర. కిషన్ నాయక్

1) సెక్షన్ 6(1)-సమాచారం కోరడం (అప్లికేషన్ ):-మీకు ఏదైనా సమాచారం కావాలన్నా, ఫైల్స్ చూడాలన్నా లేదా డాక్యుమెంట్ కాపీలు కావాలన్నా ఈ సెక్షన్ కిందే దరఖాస్తు చేయాలి.

ఎవరికి సంబంధిత శాఖలోని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (పిఐఒ)కి.

2)సెక్షన్ 7(1)- గడువు ప్రాణరక్షణ :సాధారణంగా సమాచారం 30 రోజుల్లోపు ఇవ్వాలి. కానీ, ఒక వ్యక్తి యొక్క జీవితం స్వేచ్ఛ '(లైఫ్ అండ్ లీబెర్టీ )కు సంబంధించిన సమాచారం అయితే కేవలం 48 గంటల్లోనే ఇవ్వాలని ఈ సెక్షన్ చెబుతుంది.

3)సెక్షన్ 6(3)-అప్లికేషన్ బదిలీ మీరు పొరపాటున ఒక శాఖకు పంపవాల్సిన అప్లికేషన్ను మరో శాఖకు పంపితే, ఆ అధికారి దాన్ని తిరస్కరించకూడదు. ఈ సెక్షన్ ప్రకారం 5 రోజుల్లోపు సరైన శాఖకు బదిలీ చేయాలి.

4)సెక్షన్ 19(1)-మొదటి అప్పీల్ (ఫస్ట్ అప్పీల్):-30 రోజులు దాటినా సమాచారం రాకపోయినా, లేదా ఇచ్చిన సమాచారం తప్పుగా ఉన్న అదే ఆఫీసులోని పై అధికారికి ఆపిల్లెట్ అథారిటీ ఈ సెక్షన్ కింద అప్పీల్ చేయవచ్చు

5)సెక్షన్ 19(3)-రెండో అప్పీల్ (సెకండ్ అప్పీల్):-మొదటి అప్పీల్ చేసినా ఫలితం లేకపోతే, నేరుగా రాష్ట్ర సమాచార కమిషనర్ కు (స్టేట్ ఇన్ఫర్మేషన్ కమీషనర్)ఈ సెక్షన్ కింద పిర్యాదు చేయవచ్చు.

6)సెక్షన్ 18-పిర్యాదు చేయడం అధికారి అప్లికేషన్ తీసుకోవడానికి నిరకారించినా, సమాచారం ఇవ్వడానికి అధిక ఫీజు అడిగినా నేరుగా కమిషన్ కు ఫిర్యాదు చేసే హక్కును ఈ సెక్షన్ ఇస్తుంది.

7) సెక్షన్ 20-జరిమానా

సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించే అధికారులకు రోజుకు 250 రూపాయల నుండి గారిష్టంగా 25 వెల రూపాయల వరకు జారినమా విధించే అధికారం ఈ సెక్షన్ ద్వారా కమిషన్ కు ఉంటుంది. ముఖ్యమైన విషయం తెల్ల కాగితం మీద రాసినా లేదా ఆన్ లైన్ లో అప్లై చేసినా ఆర్టిఐ చెల్లుతుంది. అప్లికేషన్ చివర్లో "సమాచారం హక్కు చట్టం-2005,సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోరుతున్నాను అని రాయడం మర్చిపోకండి సాక్ష్యల కోసం మీరు దరఖాస్తు పంపిన పోస్టల్ రసీదును భద్రపారుచుకోండి. సలహాలు సూచనలు కొరకు ఫోన్ నెం 9885122005 కు సంప్రదించగలరు

# శ్రీ శివగంగ రాజరాజేశ్వరి రాజరాజేశ్వర స్వామి దేవాలయ ఆధ్వర్యంలో నేడు గడికోట మైసమ్మ అమ్మవారికి బోనాలు

### ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్






**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలోని గడికోటలో కోట మైసమ్మ అమ్మవారికి ప్రతి సంవత్సరము శివరాత్రి ఒక నెల ముందు శివగంగ ఆలయం కమిటీ చైర్మన్ అల్లెకుమార్. గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దలు గ్రామస్తుల ఆధ్వర్యంలో కోట మైసమ్మకు బోనాలు చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా చైర్మన్ అల్లే కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఆనాటి నుండి ఈనాటి వరకు ఆనవాయితీగా అమ్మవారి బోనాలు నిర్వహిస్తాము బోనాలు నిర్వహించిన అనంతరం మహేశ్వరంలో ఉన్నటువంటి శ్రీ శివ గంగ రాజరాజేశ్వరి రాజేశ్వర స్వామి ఆలయం లో ఉన్నటువంటి శివరాత్రి జాతర సందర్భంగా ఆలయం ముస్తాబు పనులు నిర్వహించడం జరుగుతుంది. వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి మండలాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తారు కనుక ఎవరికి ఏ ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేస్తామని చైర్మన్ అల్లే కుమార్ తెలిపారు ఈరోజు అనగా ఆదివారం గడికోట లో ఉన్నటువంటి కోట మైసమ్మ అమ్మవారికి బోనాల నిర్వహించడం జరుగుతుంది కనుక ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు,

## కాప్రా డివిజన్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి







**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా సర్కిల్ పరిధిలోని కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి ఈరోజు ఎల్లారెడ్డి గూడాలోని కృష్ణ నగర్ కాలనీలో రూ. 45 లక్షల తో నూతన సీసీ రోడ్ల ను మరియు సాయిరాం నగర్ కాలనీలో రూ. 23 లక్షల వ్యయంతో రెండు నూతన పవర్ బోర్ డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ - ఈరోజు కాప్రా డివిజన్లోని ఎల్లారెడ్డిగూడ కృష్ణ నగర్లో రూ.45 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రధానదారుల సిసి రోడ్ నిర్మాణ పనులను పూర్తిచేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించామన్నారు.అనంతరం సాయిరాం నగర్ కాలనీలో రూ.23 లక్షల వ్యయంతో రెండు నూతన పవర్ బోర్ డ్రిల్లింగ్ పనులను ప్రారంభించామన్నారు. కృష్ణ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఏర్పాటుచేసిన అభినందన సమావేశంలో ప్రసంగిస్తూ కాలనీ ఏర్పడినప్పుడు నుంచి పలు అభివృద్ధి పనులు అనగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, త్రాగు నీరు, కాలనీ ప్రధాన దారి నిర్మాణం, పార్కుల అభివృద్ధి పనులు చేపట్టానని పేర్కొన్నారు. డివిజన్ అభివృద్ధికి తాను సాయశక్తుల కృషి చేస్తున్నానని, డివిజన్లో ప్రతి కాలనీలో ప్రతిరోజు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, గౌరవ ముఖ్యమంత్రి రేవంతన్న కాంగ్రెస్ పాలనలో డివిజన్ అభివృద్ధికి నిధులు సమృద్ధిగా సమకూర్చడం జరుగుతుందన్నారు. అతీ త్వరలో కాలనీ అసోసియేషన్ ఆఫీస్ వెనుక పార్క్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి ఓపెన్ జిమ్, పచ్చని మొక్కలతో ఆధునిక హంగులతో ఆహ్లాదకరమైన పార్క్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చామన్నారు.అనంతరం సాయిరాం నగర్ కాలనీలో రూ.23 లక్షల వ్యయంతో రెండు నూతన పవర్ బోర్ డ్రిల్లింగ్ పనులను ప్రారంభించామని తెలిపారు. దీంతో సాయిరాం నగర్, సాయి నగర్, డబల్ బెడ్ రూమ్స్ కాలనీలకు నీటి కష్టాలు తీరనున్నాయి తెలిపారు. పేద బడుగు ప్రజలు అధికంగా నివసించే సాయిరామ్ నగర్, సాయి బాబా, సాయినగర్, ఇందిరానగర్లలో భూగర్భ డ్రైనేజి, త్రాగునీరు, రోడ్ల నిర్మాణం,పవర్ బోర్లు ఏర్పాటు, విధ్యుత్ దీపాల ఏర్పాటు, ఒక్క ఎకరాలో ఉన్న స్మశానవాటికకు 5ఎకరాల స్థలం కేటాయించి మొత్తం 6 ఎకరాల్లో హిందూ-ముస్లిం-క్రైస్తవులకు రెండేసి ఎకరాల స్మశానవాటికలు నిర్మించడం, రజకులకు 20 గుంటల ధోబి ఘాట్ స్థలం కేటాయించడం వంటి అభివృద్ధి చేపట్టానని ఈ సందర్భంగా గుర్తుచేశారు.కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు మాట్లాడుతూ- కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కాప్రాడ్యుయేషన్ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కృషితో కాప్రా డివిజన్లో కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి మరియు డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ఇద్దరు నాయకుల స్ఫూర్తిదాయక నాయకత్వంలోకాప్రా డివిజన్ శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ సందర్భంగా కృష్ణ నగర్ కాలనీ మరియు సాయిరాం నగర్ మరియు డబల్ బెడ్ రూమ్స్ కాలనీల రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణికి ధన్యవాదాలు తెలుపుతూ, శాలువాలతో ఘనంగా సత్కరించారు.సియం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రజోపయోగ పథకాలు అమలు జరుగుతుండటంతో పాటు అభివృద్ధి పనులు కూడా నిరవధికంగా కొనసాగుతున్నాయని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ , డైరెక్టర్ పూర్ణ యాదవ్ , డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్, పడమటి మల్లారెడ్డి, జిసత్యనారాయణ, తన్నీరు శ్రీహరి, ఆదెపు శ్రీనివాస్, షాబుద్దీన్, మురళి, తోటకూర శ్రీకాంత్, శ్రీకాంత్ గౌడ్, కే రాజు, రిజ్వాన్ ఖాన్, జగదీష్ గౌడ్, టిల్లు యాదవ్, సంతోష్ చారి, సత్తిరెడ్డి, జగదీష్ రెడ్డి, సోంనాథ్ తదితరులు మరియు కృష్ణా నగర్ కాలనీ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, సెక్రటరీ జైకుమార్, ట్రెజరర్ చిన్న ,ప్రతినిధులు బి శ్రీనివాస్, బోగాడి శ్రీనివాస్, అప్పిరెడ్డి, స్నేహలత,లావణ్య మరియు సభ్యులు, కాలనీ వాసులు పాల్గొనగా, సాయిరామ్ నగర్ మరియు డబల్ బెడ్ రూమ్స్ కాలనీల రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు వెంకటేష్, భార్గవి, మాస్, మహేష్, షఫీ, మున్నా, ప్రకాష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి కేజీబీవీలో బాలికల దినోత్సవం ఘనంగా సాంస్కృతికోత్సవాలతో ఉత్సవం




**అక్షర విజేత:** తుర్కపల్లి రాంపూర్ తండాలోని తుర్కపల్లి మండలం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు నిర్వహించి ఆకట్టుకున్నారు.ప్రధాన అతిథి ఎంఈఓ మంజుషారాణి మాట్లాడుతూ, విద్యా ప్రాముఖ్యతను, లింగ వివక్షకు దూరంగా ఉండాలని బాలికలకు సూచించారు. "నేటి బాలికలే రేపు మహిళలు. మంచి పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండి, ఉన్నత విద్యాభ్యాసం పొందాలి. సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా పోటీతత్వంతో ముందుకు సాగుతున్నారు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు బద్ధు నాయక్, ఉపసర్పంచ్ సుమన్ నాయక్, వార్డు సభ్యులు నరేష్, రజిత, రమ్యలు, ఆర్?బీఎస్?కే మెడికల్ ఆఫీసర్ కవిత, ఆప్తాల్మాలజిస్ట్ గాయత్రి, కానిస్టేబుల్స్ ప్రతిభ, నరసింహ, ఎస్?ఓ అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యాపిల్ పండ్లను రోజుకు ఒక్కటే తినాలా..? ఎక్కువ తింటే ఏమవుతుంది..?



యాపిల్ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. యాపిల్ పండ్లలోనూ అనేక రకాలు ఉంటాయి. మనకు మన దేశంలో పండే యాపిల్స్‌తోపాటు విదేశీ యాపిల్స్ కూడా అందుబాటులో ఉంటున్నాయి. అయితే యాపిల్ పండ్లను రోజూ తినడం వల్ల ఎన్నో అద్భుతమైన లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు, వైద్యులు చెబుతుంటారు. రోజుకో యాపిల్ పండును తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే ఉండదని అంటుంటారు. అయితే యాపిల్ పండ్లను నిజంగా రోజుకు ఒక్కటే తినాలా..? ఎక్కువ తినకూడదా..? యాపిల్ పండ్లలో ఉండే పోషకాలు ఏమిటి..? వీటి వల్ల మనకు ఎలాంటి లాభాలు కలుగుతాయి..? అని చాలా మందికి సందేహాలు వస్తుంటాయి. ఈ క్రమంలోనే వీటికి నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**పోషకాలు అధికం..**

యాపిల్ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. షుగర్ లెవల్స్‌ను తగ్గించి డయాబెటిస్ అదుపులో ఉండేలా చేస్తుంది. ఈ పండ్లలో ఉండే ఫైబర్ కారణంగా మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. యాపిల్ పండ్లలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం కారణంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పండ్లలో ఉండే పెక్టిన్ కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. యాపిల్ పండ్లలో అధికంగా ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్ హృదయ సంబంధిత సమస్యలు రాకుండా చూస్తుంది. యాపిల్ పండ్లు బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లలో క్యాలరీలు తక్కువగా, ఫైబర్, నీరు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

**డయాబెటిస్ సమస్యకు..**

యాపిల్ పండ్లలో ఉండే ఫైబర్ కారణంగా మనం తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు గ్లూకోజ్ గా మారి రక్తంలో వేగంగా కలవకుండా నిరోధించవచ్చు. దీంతో షుగర్ లెవల్స్ పెరగకుండా నియంత్రణలో ఉంటాయి. శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం రోజూ ఒక యాపిల్ పండును తినే వారిలో టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని తేలింది. యాపిల్ పండ్లలో ఉండే పెక్టిన్ కారణంగా ఇది ప్రీబయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. అందువల్ల యాపిల్ పండ్లను తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీని వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. యాపిల్ పండ్లలో ఉండే అధిక యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు.

# ఈ సహజసిద్ధమైన డ్రింక్స్‌లో దేన్నయినా సరే రోజూ తాగండి.. మీ లివర్ క్లీన్ అవుతుంది..!



ప్రస్తుత తరుణంలో మనం పాటిస్తున్న అనేక ఆహారపు అలవాట్లు, జీవన విధానం, ఇతర కారణాల వల్ల చాలా మంది అధికంగా బరువు పెరుగుతున్నారు. అలాగే డయాబెటిస్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. కొందరు పలు ఇతర రోగాలతో కూడా సతమతం అవుతున్నారు. అయితే చాలా వరకు వ్యాధులు సరైన జీవనశైలిని పాటించకపోవడం వల్లనే వస్తాయి. ఇక లివర్ ఆరోగ్యం విషయానికి వస్తే మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి వల్ల లివర్ ఆరోగ్యం కూడా అప్పుడప్పుడు మందగిస్తుంది. దీన్ని పట్టించుకోకపోతే తీవ్రమైన లివర్ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే మనం ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా పలు రకాల సహజసిద్ధమైన డ్రింక్స్‌ను ఇంట్లోనే తయారు చేసుకుని తరచూ తాగడం వల్ల లివర్ పనితీరు మెరుగు పడుతుంది. లివర్‌లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ క్లీన్ అవుతుంది.

**నిమ్మరసం, అల్లం..**

లివర్‌ను క్లీన్ చేసేందుకు గాను ఉపయోగపడే సహజసిద్ధమైన డ్రింక్స్ ఏమిటో, వాటిని ఎలా తయారు చేసుకోవాలో, వాటి వల్ల కలిగే లాభాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. లివర్ క్లీన్ అయ్యేందుకు గాను నిమ్మరసం, అల్లం రసం ఎంతగానో దోహదం చేస్తాయి. ఈ డ్రింక్‌ను తయారు చేసేందుకు గాను ముందుగా ఒక కప్పు గోరు వెచ్చని నీళ్లను తీసుకోవాలి. అందులో సగం నిమ్మకాయ ముక్కను పూర్తిగా పిండాలి. అందులోనే కొద్దిగా అల్లం రసం కూడా వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని రోజూ ఉదయం పరగడుపునే సేవించాలి. తరువాత 30 నిమిషాలు వేచి ఉండి బ్రేక్ ఫాస్ట్ చేయాలి. ఇలా రోజూ ఈ డ్రింక్‌ను ఎప్పటికప్పుడు తయారు చేసి తాగడం వల్ల లివర్ లోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ క్లీన్ అవుతుంది. నిమ్మరసం, అల్లం రసంలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు లివర్‌ను క్లీన్ చేసి ఆరోగ్యంగా ఉంచుతాయి.


**పసుపు, బీట్ రూట్ జ్యూస్..**

లివర్‌ను క్లీన్ చేసేందుకు పసుపు, బీట్ రూట్ జ్యూస్ ఎంతగానో దోహదం చేస్తుంది. ఒక చిన్న బీట్ రూట్‌ను తీసుకుని ముక్కలుగా కట్ చేయాలి. అనంతరం ఆ ముక్కలను మిక్సీలో వేయాలి. అందులోనే కొద్దిగా పసుపు వేసి కలపాలి. తరువాత జ్యూస్‌లా పట్టాలి. అవసరం అయితే కొద్దిగా నీళ్లను కలుపుకోవచ్చు. ఇలా తయారు చేసిన మిశ్రమంలోంచి ఒక కప్పు మోతాదు జ్యూస్‌ను తీసుకుని ఉదయం పరగడుపునే సేవించాలి. ఇలా ఈ మిశ్రమాన్ని రోజూ తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. లివర్ క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటుంది. ఫ్యాటీ లివర్ ఉన్నవారు ఈ మిశ్రమాన్ని రోజూ తాగుతుంటే లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఫ్యాటీ లివర్ నుంచి త్వరగా బయట పడవచ్చు.

**డాండెలియోన్ వేరు..**

డాండెలియోన్ అనే మొక్కకు చెందిన వేర్లు కూడా లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ మొక్కకు చెందిన ఎండబెట్టిన వేర్లు మనకు మార్కెట్ లో లభిస్తాయి. వీటిని తెచ్చి శుభ్రంగా కడిగి ఎండబెట్టాలి. తరువాత వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి నిల్వ చేసుకోవాలి. ఒక పాత్రలో కొద్దిగా నీటిని తీసుకుని అందులో ముందుగా సిద్ధం చేసుకున్న డాండెలియోన్ మొక్క వేరు ముక్కను వేసి సన్నని మంటపై 10 నిమిషాల పాటు మరిగించాలి. తరువాత ఆ నీటిని వడకట్టి తాగేయాలి. ఈ మొక్క వేరు వల్ల లివర్ పనితీరు మెరుగు పడుతుంది. పిత్తాశయంలో పైత్య రసం సరిగ్గా ఉత్పత్తి అవుతుంది. ఇది శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో ఎంతగానో ఉపయోగపడుతుంది. కనుక ఈ వేరుతో డికాషన్ తయారు చేసి రోజూ తాగుతుంటే లివర్‌ను క్లీన్‌గా ఉంచుకోవచ్చు. లివర్‌కు చెందిన అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. అయితే ఈ డ్రింక్స్ అన్నీ సహజసిద్ధమైనవే అయినప్పటికీ లివర్ సమస్య ఉన్నవారు వైద్యుల సలహా మేరకు వీటిని తాగడం మంచిది.

# సూపర్ బ్రెయిన్ కోసం యోగా.. బాబా రాందేవ్ సలహాలు పాటిస్తే అద్భుతాలు పక్కా



ఈ పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత అనేది చాలా అవసరం. వీటిని కొన్ని ఈజీ పద్ధతులతో పెంచుకోవచ్చని బాబా రామ్‌దేవ్ చెబుతున్నారు. దీన్ని కోసం కొన్ని ఆసనాలను సూచించారు. వీటిని ప్రతిరోజూ సాధన చేస్తే మెదడు కార్యకలాపాలను నేరుగా పెంచుతాయి. అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెంచుకోవడానికి చాలామంది రకరకాల మార్గాలను అన్వేషిస్తుంటారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులకు పదునైన మెదడు చాలా అవసరం. ఈ నేపథ్యంలో యోగా గురువు బాబా రాందేవ్ కొన్ని సులభమైన పద్ధతులను సూచించారు. రోజూ యోగా, ప్రాణాయామం చేయడంతో పాటు సరైన ఆహారం తీసుకుంటే మెదడు శక్తి, జ్ఞాపకశక్తిని మెరుగుపరుచుకోవచ్చని ఆయన చెబుతున్నారు.

**మెదడుకు పదును పెట్టే యోగాసనాలు**

మెదడు చురుగ్గా పనిచేయడానికి యోగాలో కొన్ని ప్రత్యేకమైన ఆసనాలు ఉన్నాయి. బాబారామ్‌దేవ్ ప్రత్యేకంగా సూపర్‌బ్రెయిన్ యోగా అనే వ్యాయామాన్ని సిఫార్సు చేస్తున్నారు. ఇది చాలా సులభంగా అనిపించినా, మెదడును శక్తివంతం చేయడానికి గొప్ప మార్గం. పిల్లలకు ఇది చదువులో ఏకాగ్రతను పెంచుతుంది.. పెద్దలలో మానసిక అలసటను తగ్గిస్తుంది.

**సూర్య నమస్కారం: మెరుగైన రక్త ప్రసరణ కోసం**

రామ్‌దేవ్ ప్రకారం.. సూర్య నమస్కారం అత్యంత ప్రయోజనకరమైన యోగా. రోజూ కొన్ని రౌండ్లు సూర్య నమస్కారాలు చేస్తే శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. దీనివల్ల మెదడుకు ఎక్కువ ఆక్సిజన్ అంది, చురుగ్గా, ఉల్లాసంగా ఉంటుంది. పుష్-అప్స్ వంటి వ్యాయామాలు కూడా శరీరం, మనస్సు రెండింటినీ బలోపేతం చేస్తాయి.

**ప్రాణాయామంతో జ్ఞాపకశక్తి బలోపేతం**

మెదడు ఆరోగ్యానికి శ్వాస వ్యాయామాలు చాలా ముఖ్యం. లోతైన శ్వాస, కపాలాభతి, అనులోమ-విలోమ ప్రాణాయామం వంటివి ఒత్తిడిని తగ్గించి, మనసుకు ప్రశాంతతను ఇస్తాయి. మనసు ప్రశాంతంగా ఉన్నప్పుడు, ఏకాగ్రత కూడా పెరుగుతుంది.

**ఆహారంపై శ్రద్ధ ముఖ్యం**

యోగా, ప్రాణాయామంతో పాటు సరైన ఆహారం తీసుకోవడం కూడా చాలా ముఖ్యమని స్వామి రామ్‌దేవ్ సూచించారు. మీ ఆహారం పోషకాలు లేకపోతే మెదడు పూర్తి సామర్థ్యంతో పనిచేయదు తాజా పండ్లు, ఆకుపచ్చ కూరగాయలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి. ఇవి మెదడుకు అవసరమైన విటమిన్లు, ఖనిజాలను అందిస్తాయి. రోజంతా తగినంత నీరు తాగడం ముఖ్యం. డీహైడ్రేషన్ వల్ల మెదడు పనితీరు తగ్గుతుంది. యోగా, ప్రాణాయామం క్రమం తప్పకుండా సాధన చేస్తేనే ఫలితాలు కనిపిస్తాయి. ఒత్తిడిని తగ్గించుకుని, తగినంత నిద్ర పోవడం కూడా జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి చాలా ముఖ్యం. ఎందుకంటే ఒత్తిడి, నిద్ర లేకపోవడం మెదడుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. జ్ఞాపకశక్తిని బలహీనపరుస్తాయి.

# పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న చల్లా ధర్మారెడ్డి



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** పరకాల పట్టణం సి.ఎస్.ఐ కాలనీలో శనివారం రోజున మడికొండ మధుసూదన -- ప్రవీణ్ దంపతుల కుమార్తెలు యశ్న, మోక్షితల పుట్టినరోజు వేడుకలో పరకాల పట్టణ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొని చిన్నారులకు ఆశీర్వదించినారు. ఈ సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు దేవుని దయ యందును మనుషుల దయ యందును వర్ధిల్లునట్లుగా పెంచాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో విజయం సాధించిన శ్రీలక్ష్మీకి అభినందనలు తెలిపిన డాక్టర్ సంపత్ కుమార్



**అక్షర విజేత, తాండూరు :** తాండూరు పట్టణంలోని అక్షర స్కూల్ కు చెందినవిద్యార్థి శ్రీలక్ష్మీ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలో ప్రతిభ సాధించి జాతీయ స్థాయికి ఎంపికైంది. రాజస్థాన్ లో జాతీయ స్థాయి క్రీడా ల్లోతెలంగాణ రాష్ట్రం. తరుపున పాల్గొంది. ఖోఖో పోటీలో అద్భుత మైన విజయం సాధించి. జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందింది. తిరిగి తాండూరుకు చేరుకున్న శ్రీలక్ష్మీ అక్షర స్కూల్ వ్యవస్థాపకులు, సీనీయర్ నాయకులు డా. సంపత్ కుమార్ ను కలిసింది. దీంతో డా. సంపత్ కుమార్ శ్రీలక్ష్మీని తాండూరు పేరు నిలబెట్టామని అభినందించారు. అదేవిధంగా రానున్న రోజుల్లో కూడా క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థినితో పాటు పీటీని కూడా అభినందించారు. అదేవిధంగా స్కూల్ ప్రిన్సిపల్ మోహన్ కృష్ణ గౌడ్, డైరెక్టర్లు, టీచర్లు శ్రీలక్ష్మీ జాతీయ స్థాయి పోటీలో ప్రాతినిధ్యం వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# నేడు వైసిపి అధికార ప్రతినిధి శ్యామల ఖమ్మం రాక

## వైసిపి కార్యకర్తలను పరామర్శించనున్న శ్యామల



**అక్షర విజేత ఖమ్మం:** వైఎస్ఆర్ సీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సినీనటి అరె శ్యామల నేడు ఖమ్మం రానున్నారు. జగన్ జన్మదిన సందర్భంగా వైసిపి కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులకు జైలుకు వెళ్లి తిరిగి బెయిల్ పై విడుదల అయిన కార్యకర్తలను ఆమె పరామర్శించనున్నారు. వైయస్సార్ కాలనీలో నేటి ఉదయం 10 గంటలకు ఆమె పర్యటించి కార్యకర్తలను ఓదార్చనున్నారు. శ్యామల రాక సందర్భంగా ఖమ్మం వైసీపీ కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆమెకు స్వాగతం పలకనున్నారు. అనంతరం జరిగే కార్యక్రమంలో ఆమె ప్రసంగించనున్నారు. ఖమ్మం జిల్లాలో వైసీపీకి బలమైన క్యాడర్ ఉండటంతో జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు శ్యామల ఖమ్మం పర్యటనకు రానున్నారు. ఖమ్మం పర్యటన అనంతరం శ్యామల నూజివీడు నియోజక వర్గం చిన్నంపేట చేరుకొని మధ్యాహ్నం అక్కడ వైయస్సార్ విగ్రహ ఆవిష్కరణ చేయనున్నారు. శ్యామల పర్యటన సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు.

# ఓ మహిళా దారుణ హత్య

## ముళ్ళ పొదల పడి ఉన్న మృతదేహం





**అక్షరా విజేత, తాండూరు :** ఓ మహిళా దారుణ హత్య కు గురైన ఘటన మహిళ గొంతు గోసి ముళ్ళ పొదల పడి ఉన్న మృతదేహం శనివారం పెద్దేముల్ మండలంలో వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ప్రాథమిక సమాచారం మేరకు మండలం లోని రేగొండి గ్రామ సమీపంలోని అటవి ప్రాంతంలోని ముళ్ల పొదల్లో మహిళ మృతదేహాన్ని కొందరు గుర్తించారు. ఈ సంఘటన కలవరానికి గురిచేసింది. మృతురాలి వద్ద ఉన్న ఆధార్? కార్డు ద్వారా ఆమె ఆచూకీ తెలిసింది. యాలాల మండలం పగిడిపల్లి గ్రామానికి చెందిన లొంక బందెమ్మగా గుర్తించారు. కూలీ పనులు చేసుకుంటూ జీవించేదని విచారణలో తెలిసింది. అయితే ఆమెను అటవి ప్రాంతంలోకి తీసుకవచ్చింది.. ఎవరు..? ఆమెను దారుణంగా హత్య చేసింది... ఎవరు అనేది మిస్టరీగా మారింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు. మృతదేహం వద్ద టిఫిన్ బాక్సు, ఇతర వస్తువులను గుర్తించారు. పూర్తి దర్యాప్తు తరువాత హత్య మిస్టరీ వీడే అవకాశం ఉంది.

## ఈ ఒక్క విషయంలో కరెక్ట్‌గా ఉంటే.. లోన్లపై మీరు లక్షలు ఆదా చేయొచ్చు!



ఆదాయం బాగున్నా, క్రెడిట్ స్కోరు బట్టి రుణ వడ్డీ రేట్లు మారుతాయి. బ్యాంకులు ఇప్పుడు మీ ఆర్థిక ప్రవర్తనకే ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నాయి. మంచి క్రెడిట్ స్కోరుతో తక్కువ వడ్డీకి రుణాలు పొందవచ్చు, అధిక పరిమితులు లభిస్తాయి. పేలవమైన ప్రొఫైల్‌తో అధిక వడ్డీ, రుణ తిరస్కరణలు ఎదురవ్వవచ్చు.ఆదాయం, లోన్ అమౌంట్ ఒకేలా ఉన్నప్పటికీ క్రెడిట్ ప్రొఫైల్ బలహీనంగా ఉంటే లక్షల రూపాయలు ఎక్కువ వడ్డీ చెల్లించాల్సి రావచ్చు. కొత్త ట్రెండ్ ప్రకారం బ్యాంకులు ఇప్పుడు ఆదాయం కంటే మీ ఆర్థిక ప్రవర్తనకే ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నాయి. జీతం బాగుంటే, రుణం సులభంగా, చౌకైన రేటుకు లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. కానీ నిజానికి అలా ఉండదు. ఇటీవలి ఉదాహరణలో ఇద్దరు వ్యక్తుల వయస్సు, జీతం, రుణ మొత్తం ఒకేలా ఉన్నప్పటికీ బ్యాంకు వారికి వేర్వేరు వడ్డీ రేట్లకు రుణాలు ఇచ్చింది. కారణం ఏంటంటే.. క్రెడిట్ స్కోరు, ఆర్థిక ప్రవర్తన. మీ ఆర్థిక ప్రవర్తన బాగుంటే.. మీ క్రెడిట్? స్కోర్? ఆటోమేటిక్?గా మెరుగ్గా ఉంటుంది. తీసుకున్న రుణాలు సకాలంలో కట్టడం, ఖర్చులు తగ్గించుకోవడం వంటివి మీ ఆర్థిక ప్రవర్తనను ప్రతిబింబిస్తాయి.

**ఉదాహరణకు :** రమేష్ గత 9 సంవత్సరాలుగా ఒకే ఐటీ కంపెనీలో పనిచేస్తున్నాడు, జర్నలిస్ట్ ఇమ్రాన్ 10 సంవత్సరాలలో 4 సార్లు ఉద్యోగాలు మార్చాడు. ముఖ్యంగా మీ జీతం మీ సంపాదన సామర్థ్యాన్ని సూచిస్తుంది, కానీ మీ క్రెడిట్ స్కోరు మీరు మీ డబ్బును ఎంత బాధ్యతాయుతంగా నిర్వహిస్తారో ప్రతిబింబిస్తుంది. లోన్ కంపెనీ ఒలివ్ ఖూా వినయ్ సింగ్ ప్రకారం.. మంచి క్రెడిట్ స్కోరు ఉన్న వ్యక్తులు తక్కువ వడ్డీ రేట్లు, అధిక రుణ పరిమితులు, ఫాస్ట్? అప్రూవల్, మెరుగైన ఆర్థిక ఉత్పత్తులను పొందుతారు. పేలవమైన క్రెడిట్ స్కోరు ఉన్నవారు వారి ఆదాయం స్థిరంగా ఉన్నప్పటికీ, అధిక వడ్డీ రేట్లు చెల్లించాలి లేదా కొన్నిసార్లు రుణ తిరస్కరణలను కూడా ఎదుర్కోవలసి ఉంటుంది.బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీలు డేటా ఆధారంగా రుణాలను అందిస్తున్నాయి. మీరు మీ రుణాలను ఎలా తిరిగి చెల్లిస్తారు, మీరు మీ క్రెడిట్?ను ఎలా ఉపయోగిస్తున్నారు, మీరు మీ ఖాతాలను ఎంత బాగా నిర్వహిస్తారు అనే విషయాలను కూడా వారు పరిశీలిస్తారు. అందువల్ల క్రెడిట్?ను కేవలం సౌలభ్యంగా కాకుండా దీర్ఘకాలిక ఆర్థిక ఆస్తిగా చూడాలి. సకాలంలో జుచీ×లు చెల్లించడం, అధిక రుణాన్ని నివారించడం, మీ క్రెడిట్ పరిమితిని వివేకంతో ఉపయోగించడం వల్ల మీరు మెరుగైన రుణ ఒప్పందాన్ని పొందడంలో సహాయపడుతుంది.

## శుభకార్యాలపై బంగారం బాంబ్..!పెళ్లి చేయాలంటే భయపడుతున్న పేరెంట్స్.. రెట్టింపు ఖర్చులతో..




రోజురోజుకు పెరుగుతున్న బంగారం, వెండి ధరలు శుభకార్యాలను ఆర్థిక భారంగా మారుస్తున్నాయి. మధ్యతరగతి కుటుంబాలు పెళ్లిళ్లకు వెనకడుగు వేస్తున్నాయి, ఆభరణాల తయారీ ఆర్డర్లు తగ్గిపోయాయి. స్వర్ణకారులు పనిలేక ఖాళీగా ఉంటున్నారు. ఖర్చులు తగ్గించుకోవడమే ప్రధాన ఆలోచనగా మారింది, ఆనందం కరువై ఖర్చుల భయం పెరిగింది.రోజురోజుకు పెరుగుతున్న బంగారం, వెండి ధరలు శుభకార్యాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పెళ్లిళ్లు అంటేనే మధ్యతరగతి కుటుంబాలు వెనకడుగు వేస్తున్న పరిస్థితి నెలకొంది. మంచి ముహూర్తాలు దగ్గర పడుతున్నా బంగారు దుకాణాల్లో సందడి తగ్గింది. ఆభరణాల తయారీకి హడావిడి కరువైంది. ఆకాశాన్ని తాకుతున్న బంగారం.. చుక్కలు చూపిస్తున్న వెండి ధరలు.. శుభకార్యాల ఆనందాన్ని ఖర్చుల భయంగా మార్చేశాయి. బంగారం తులం రూ.1,57,160లు ఉండగా, వెండి కిలో మూడు 40వేలు దాటింది. (3,40,100)(శనివారం ఉదయం 8 గంటల వరకు ఉన్న ధరల ప్రకారం..) దీంతో పెళ్లిళ్లు, శు భకార్యాలు అంటేనే మధ్యతరగతి కుటుంబాల గుండెల్లో గుబులు మొదలైంది. గతంలో మంచి ముహూర్తాలు దగ్గరపడగానే పెళ్లికి కనీసం నెల రోజుల ముందే వధూవరుల కుటుంబ సభ్యులు బంగారు దుకాణాల చుట్టూ తిరిగేవారు. మధ్యతరగతి కుటుంబాలే 15 నుంచి 20 తులాల బంగారు ఆభరణాలు వధువుకు చేయించేవారు. వెండి ఆభరణాలు కూడా కిలో నుంచి రెండు కిలోల వరకు ఆడబిడ్డలకి అందించేవారు.కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. రోజురోజుకు పెరుగుతున్న బంగారం, వెండి ధరలతో ఆభరణాలు చేయించాలంటేనే కుటుంబాల ఆర్థిక పరిస్థితి కుదేలవుతోంది. పెళ్లి అంటే సంతోషం కాకుండా భారంగా మారుతోందని మధ్యతరగతి కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం పెళ్లిళ్లకు ఐదు తులాల బంగారం పెట్టడమే భారం అవుతోందని చెబుతున్నారు. అందుకే గతంలో మాదిరిగా భారీ ఆభరణాల తయారీకి ఎవరూ ముందుకు రావడం లేదు. మంచి శు భదినాలు వచ్చినా బంగారు దుకాణాల్లో మునుపటి సందడి కనిపించడంలేదు. ఆభరణాల తయారీ ఆర్డర్లు తగ్గడంతో షాపుల్లో హడావిడి కరువైంది. వ్యాపారులూ ఇదే మాట చెబుతున్నారు. ఇక పేద కుటుంబాల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. పుస్తె, మట్టెలు చేయించడమే పెద్ద సవాలుగా మారిందని వారు వాపోతున్నారు. అవసరమైన ఆభరణాలు తగ్గించుకొని పెళ్లి ఖర్చులు ఎలా తగ్గించుకోవాలన్నదే ఇప్పుడు ప్రధాన ఆలోచనగా మారింది.మొత్తానికి... బంగారం, వెండి ధరల పెరుగుదల శుభకార్యాలపై తీవ్ర ప్రభావం చూపుతూ ఆనందాన్ని ఆర్థిక ఒత్తిడిగా మార్చేస్తోంది. శు భకార్యాల సందడి స్థానంలో ఇప్పుడు ఖర్చుల భయం నెలకొంది. ముందుగా బంగారం కొనుగోలు చేసి..ఆభరణాలు తయారు చేయించేవారు..కావాల్సిన డిజైన్ ఆర్డర్ ఇచ్చే వారు.. ఇప్పుడు..ఎలాంటి ఆర్డర్స్ ఇవ్వడం లేదు.. ఆభరణాలు తయారు చేసే వారు కూడా పని లేక ఖాళీగా ఉంటున్నారు..

## పేలిపోయిన ఛార్జింగ్ పెట్టిన గెలాక్సీ25 ప్లస్ స్మార్ట్‌ఫోన్.. కంపెనీ ఏం చేసిందో తెలుసా..



ఫోన్ పేలుళ్లకు సంబంధించిన ఘటనలు ప్రతిరోజూ వెలుగులోకి వస్తునే ఉన్నాయి. గత సంవత్సరం తన ప్రీమియం గెలాక్సీ ూ25 ప్లస్ ఫోన్ పేలిపోవడానికి బాధ్యతను అంగీకరిస్తూ ాఖఎంబఅస్త్ర ఇటీవల ఒక కీలక ప్రకటన విడుదల చేసింది. గత సంవత్సరం జరిగిన ూ25 ప్లస్ పేలుడుకు కంపెనీ తన తప్పును అంగీకరించింది. ఫోన్ పేలుళ్లకు సంబంధించిన ఘటనలు ప్రతిరోజూ వెలుగులోకి వస్తునే ఉన్నాయి. గత సంవత్సరం తన ప్రీమియం గెలాక్సీ ూ25 ప్లస్ ఫోన్ పేలిపోవడానికి బాధ్యతను అంగీకరిస్తూ ాఖఎంబఅస్త్ర ఇటీవల ఒక కీలక ప్రకటన విడుదల చేసింది. గత సంవత్సరం జరిగిన ూ25 ప్లస్ పేలుడుకు కంపెనీ తన తప్పును అంగీకరించింది.ఆండ్రాయిడ్ అథారిటీ కథనం ప్రకారం, ఈ సంఘటనను రెడ్డిట్ వినియోగదారు ప్రస్తావించారు. రెండు నెలల క్రితం కొన్న గెలాక్సీ ూ25ం రాత్రిపూట ఛార్జింగ్?లో ఉందని వినియోగదారు వివరించారు. ఛార్జింగ్ చేస్తున్నప్పుడు, ఫోన్ వేడెక్కి మంటలు చెలరేగాయి, కొద్దిసేపటికే పేలిపోయింది. మంటలు వేగంగా వ్యాపించాయి, కార్పెట్ కూడా కాలిపోయింది. ఇల్లు పొగతో నిండిపోయింది. శ్వాస తీసుకోవడంలో కుటుంబసభ్యులు, ఇరుగు పొరుగు వారు ఇబ్బంది పడ్డారు.

**పేలుడుకు కారణం ఏమిటి:**

పేలుడు జరిగిన సమయంలో ఫోన్ కంపెనీ అధికారిక కేబుల్, ఛార్జర్?తో ఛార్జ్ అవుతోందని వినియోగదారుడు ఆరోపించారు. ఈ సంఘటన వెలుగులోకి వచ్చిన తర్వాత, కంపెనీ అగ్నిమాపక విభాగం బృందం ఈ విషయాన్ని పరిశోధించి, థర్మల్ రన్?అవే కారణంగా ఈ సంఘటన జరిగిందని పేర్కొంది. ఈ పరిస్థితిలో, ఫోన్ బ్యాటరీ ఉష్ణోగ్రత వేగంగా పెరుగింది. నియంత్రించకపోతే, అది మంటలకు, పేలుడుకు దారితీయవచ్చని నిపుణులు తెలిపారు.ఆ యూజర్ ఈ విషయానికి సంబంధించిన అన్ని సంబంధిత పత్రాలు, ఫోటోలను కంపెనీకి సమర్పించారు. అవసరమైన పత్రాలను అందుకున్న తర్వాత, కంపెనీ దర్యాప్తు చేసి, ఏవైనా ఇతర కారకాలు ఉన్నాయో విశ్లేషించింది. దర్యాప్తు సమయంలో, ఫోన్ స్థానిక ఛార్జర్, కేబుల్, ఇతర సారూప్య పరికరంతో ఛార్జ్ చవైద్య ఖర్చులు, ఈ సంఘటన వల్ల కలిగే అసౌకర్యానికి కూడా పరిహారం చెల్లిస్తామని కంపెనీ హామీ ఇచ్చింది.

## అప్పుడు రూ. లక్షతో.. ఇప్పుడు ఏకంగా రూ. 3.77 లక్షలు.. దరువేస్తున్న వెండి కొండ

అప్పుడు రూ. లక్షతో.. ఇప్పుడు ఏకంగా రూ. 3.77 లక్షలు.!
ద.. ద.. దరువేస్తున్న వెండి కొండ




ఇంటర్నేషనల్ మార్కెట్ వెండి రేట్లు...డైలీ సీరియల్‌లా పెరుగుతున్నాయి. ఆ ప్రభావంతో లోకల్‌గా కూడా వినియోగదారులకు భారీ షాక్ ఇస్తున్నాయి. మరి బంగారం, సిల్వర్‌లో ఇన్వెస్ట్ మెంట్ ఇప్పుడు చేయొచ్చా.. ఆ వివరాలు ఏంటి. ఓ సారి చెక్ చేయండి ఇది. ఆ వివరాలు ఇలా..వెండి రేట్లు కొండలా పెరుగుతున్నాయి. ఎంతకీ తగ్గనంటున్నాయి. డైలీ ఓ రికార్డ్ సృష్టిస్తున్నాయి. హైదరాబాద్ మార్కెట్‌లో ఒక్క రోజులోనే 20 వేల రూపాయలు పెరిగి, మూడు లక్షల 60 వేల రూపాయలను టచ్? చేసిన కిలో వెండి.. కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఇక ఇంటర్నేషనల్ మార్కెట్‌లో ఔన్స్ వెండి రేటు రికార్డు స్థాయిలో పెరిగి 99.39 డాలర్ల మార్క్?ను టచ్? చేసింది. వరుసగా రెండో రోజు కూడా సిల్వర్? రేట్లు పెరిగాయి. త్వరలోనే ఇది 100 డాలర్ల మార్కును కూడా దాటేస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.2025 జనవరిలో కేవలం 31 డాలర్లు ఉన్న ఔన్స్ వెండి రేటు...ఇప్పుడు ఏకంగా మూడు రెట్ల కన్నా ఎక్కువగా పెరిగింది. గత ఏడాది కాలంలో చూస్తే వెండి 215 శాతం కన్నా ఎక్కువ లాభాలను ఇచ్చింది. ఒక్క 2025లోనే వెండి రేటు సుమారు 147 శాతం పెరిగింది. అందుకే ఆ ఏడాదిలో అత్యంత లాభదాయకమైన మెటల్‌గా వెండి నిలిచింది. ఇక అంతర్జాతీయంగా ప్రస్తుతం నెలకొన్నపరిస్థితుల్లో, సిల్వర్?ను సేఫ్ ఇన్వెస్ట్‌మెంట్‌గా జనం భావిస్తున్నారు. ఇక జుఎ బ్యాటరీలు, సోలార్ ప్యానెల్స్, సెమీకండక్టర్స్, ఇతర ఇండస్ట్రియల్ అవసరాల కోసం వెండి వినియోగం తారస్థాయికి చేరింది.మరోవైపు వెండి లభ్యత నానాటికి తగ్గిపోతోంది. ఇంకో వైపు సిల్వర్ జుఖీలలో పెట్టుబడులు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ కారణంతో, గతంలో ఎన్నడూ లేనివిధంగా సిల్వర్ రేట్లు ఆకాశాన్ని తాకుతున్నాయంటున్నారు అనలిస్టులు. గ్రీన్‌లాండ్ వివాదం, డాలర్ బలహీనత, వడ్డీరేట్లను ఖూ ఫెడ్ రిజర్వ్ తగ్గించవచ్చనే అంచనాలతో గోల్డ్, సిల్వర్ ధరల్లో దూకుడు కనిపిస్తోంది. కొన్ని దేశాలు డాలర్? మారకంలో వాణిజ్యాన్ని తగ్గించుకునే ప్రయత్నాలతో పసిడికి డిమాండ్? పెరుగుతోంది. కాగా, వెండి, సిల్వర్‌లో ఇన్వెస్ట్ చేయాలనుకునేవారికి బిజినెస్ నిపుణులు కొన్ని కీలక సలహాలు ఇచ్చారు. ఎప్పుడైనా కూడా ఈ రెండు మెటల్స్ కింద పడే అవకాశం ఉందని.. కాబట్టి వన్ టైమ్ ఇన్వెస్ట్‌మెంట్ బదులుగా సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ చేయాలని సూచిస్తున్నారు. అలా చేస్తే యావరేజ్ చేసే ఛాన్స్ ఉంటుందన్నారు

## స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు.. బ్యాంక్ ఖాతాలో

# సున్నా బ్యాలెన్స్ ఉన్నా యూపీఐ పేమెంట్స్ చేయొచ్చు!

స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు.. బ్యాంక్ ఖాతాలో సున్నా బ్యాలెన్స్ ఉన్నా యూపీఐ పేమెంట్స్ చేయొచ్చు!




అనుకోకుండా ఏదైనా వస్తువు కొనాల్సి వచ్చినా లేదా అత్యవసరంగా ఎవరికైనా డబ్బులు పంపాల్సి వచ్చినా..ఎమర్జెన్సీ సిచ్యువేషన్? ఎదురైనా, తీరా బ్యాంక్ అకౌంట్ చూస్తే బ్యాలెన్స్ నిల్ అని కనిపిస్తే ఆ పరిస్థితి ఎంత ఇబ్బందిగా ఉంటుందో అందరికీ ఏదో ఒక సమయంలో తెలిసిందే.చేతిలో స్మార్ట్ ఫోన్ ఉన్నా, యూపీఐ యాప్స్ అందుబాటులో ఉన్నా.. ఖాతాలో డబ్బులు లేకపోతే అవి కేవలం బొమ్మల్లాగే కనిపిస్తాయి. అయితే ఇప్పుడు ఆ కష్టాలకు కాలం చెల్లింది. మీ బ్యాంక్ ఖాతాలో ఒక్క రూపాయి లేకపోయినా సరే, మీరు దర్జాగా యూపీఐ ద్వారా స్కాన్ చేసి పేమెంట్స్ చేయవచ్చు. అవును, ఇది నిజం! ఆర్బీఐ మరియు ఎన్పీసీఐ సంయుక్తంగా తీసుకువచ్చిన ఒక సరికొత్త విప్లవాత్మక మార్పు వల్ల ఇప్పుడు ఇది సాధ్యమవుతోంది. అసలు అకౌంట్లో డబ్బులు లేకున్నా పేమెంట్ ఎలా జరుగుతుంది? ఈ సౌకర్యాన్ని మీరు ఎలా పొందాలి?

**యూపీఐ పే లేటర్..**

చాలా బ్యాంకులు ఇప్పుడు తమ వినియోగదారులకు 'పే లేటర్' అనే సౌకర్యాన్ని అందిస్తున్నాయి. ఇది ఒక రకమైన డిజిటల్ క్రెడిట్ కార్డులా పనిచేస్తుంది. మీరు గూగుల్ పే, ఫోన్ పే లేదా పేటీఎం వంటి యాప్స్ వాడుతున్నప్పుడు.. మీ బ్యాంక్ మీకు కొంత పరిమితి వరకు అప్పును మంజూరు చేస్తుంది. ఉదాహరణకు మీ అకౌంట్లో డబ్బులు లేకపోయినా, ఈ పే లేటర్ ఆప్షన్ ద్వారా మీరు షాపింగ్ చేయవచ్చు లేదా బిల్లులు చెల్లించవచ్చు. ఆ తర్వాత నిర్ణీత సమయంలోగా ఆ డబ్బును బ్యాంక్ కు తిరిగి చెల్లిస్తే సరిపోతుంది.

**ప్రీ-శాంక్షన్డ్ క్రెడిట్ లైన్..**

ఇది ఇటీవల అందుబాటులోకి వచ్చిన మరొక అద్భుతమైన ఫీచర్. దీని ద్వారా బ్యాంకులు తమ కస్టమర్ల లావాదేవీల హిస్టరీని బట్టి కొంత క్రెడిట్ లైన్ (అప్పుగా ఇచ్చే మొత్తం) కేటాయిస్తాయి.

**యాక్టివేషన్:** మీ బ్యాంక్ యాప్ లేదా యూపీఐ యాప్ ద్వారా ఈ క్రెడిట్ లైన్ ను మీరు యాక్టివేట్ చేసుకోవాలి.

వడ్డీ లేని కాలం: కొన్ని బ్యాంకులు 15 నుండి 45 రోజుల వరకు ఎటువంటి వడ్డీ లేకుండా ఈ డబ్బును వాడుకునే అవకాశం ఇస్తాయి.

ఫ్లెక్సిబిలిటీ: క్రెడిట్ కార్డు లేని వారికి ఇది ఒక వరప్రసాదం లాంటిది. అత్యవసర వైద్య ఖర్చులు లేదా సడన్ షాపింగ్ ప్లాన్స్ కు ఇది బాగా ఉపయోగపడుతుంది.

**ఎలా ఉపయోగించాలి?**

మీ యూపీఐ యాప్ (ఈఖఎ/ాఫ్రశీఅవూవ) ఓపెన్ చేయాలి.

అందులో 'ఖూ× ్రఖఎ ాఫ్‌వతీ' లేదా 'జతీవఎఱ్ ాఱఅవ' సెక్షన్ లోకి వెళ్లాలి.

మీ బ్యాంక్ ను ఎంచుకుని, కేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలి.

మీ అర్హతను బట్టి రూ. 5,000 నుండి రూ. 1,00,000 వరకు లిమిట్ మంజూరు అవుతుంది.


పేమెంట్ చేసే సమయంలో 'ధీఅఎ-ాఎఐశీబఙ్' బదులుగా 'ఖఎ ాఫ్‌వతీ' ఆప్షన్ ఎంచుకుంటే సరిపోతుంది.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..**

ఈ సౌకర్యం ఎంతో ఉపయుక్తంగా ఉన్నప్పటికీ, వినియోగదారులు బాధ్యతాయుతంగా ఉండాలి. ఇది బ్యాంక్ ఇచ్చే అప్పు అని గుర్తుంచుకోవాలి. నిర్ణీత గడువు లోగా చెల్లించకపోతే భారీగా జరిమానాలు పడే అవకాశం ఉంది. అలాగే ఇది మీ సిబిల్ (జ×దీ×ూ) స్కోర్ పై కూడా ప్రభావం చూపుతుంది. కాబట్టి అవసరానికి తగ్గట్టుగా వాడుకుంటూ, సకాలంలో రీపేమెంట్ చేయడం చాలా ముఖ్యం. యూపీఐ ఇప్పుడు కేవలం మన అకౌంట్లోని డబ్బును పంపడానికే కాదు, కష్టకాలంలో మనకు ఆర్థిక వెన్నుదన్నుగా నిలవడానికి కూడా సిద్ధమైంది. ఈ కొత్త టెక్నాలజీ వల్ల నగదు కొరత అనే సమస్యకు దాదాపు చెక్ పడినట్టే

## అదానీ గ్రూప్?కు భారీ షాక్?..! ఒక్క రోజులోనే

# రూ.1.4 లక్షల కోట్ల నష్టం! కారణం ఏంటంటే..?




అదానీ గ్రూప్‌కు భారీ షాక్..! ఒక్క రోజులోనే రూ.1.4 లక్షల కోట్ల నష్టం! కారణం ఏంటంటే..

లీగల్ నోటీసులు ఇవ్వడానికి కోర్టు అనుమతి కోరడంతో అదానీ షేర్లు తీవ్రంగా నష్టపోయాయి. సుమారు రూ.1.4 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ, అతని మేనల్లుడు సాగర్ అదానీలపై లీగల్ నోటీసులు అందించడానికి అనుమతి కోరుతూ ూజుజ ఖూ జిల్లా న్యాయమూర్తిని సంప్రదించింది.

అదానీ గ్రూప్ కు భారీ షాక్ తగిలింది. శుక్రవారం (జనవరి 23) అదానీ గ్రూప్ షేర్లు భారీగా నష్టపోయాయి. అదానీ గ్రూప్ సీనియర్ లీడర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి యుఎస్ మార్కెట్ నియంత్రణ సంస్థ, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ కోర్టు అనుమతి కోరిందనే వార్తతో ఈ షేర్లును షేర్?హోల్డర్లు భారీగా అమ్మేశారు. ఫలితంగా సుమారు రూ.1.4 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ, అతని మేనల్లుడు సాగర్ అదానీలపై లీగల్ నోటీసులు అందించడానికి అనుమతి కోరుతూ ూజుజ ఖూ జిల్లా న్యాయమూర్తిని సంప్రదించింది. ఈ వారం ప్రారంభంలో న్యూయార్క్ లోని బ్రూక్లిన్ లో ఖూ న్యాయమూర్తి నికోలస్ గరౌఫిస్ ముందు ఈ దరఖాస్తు దాఖలు అయింది.ఈ క్రమంలో ఆ కంపెనీ షేర్లను చాలా మంది అమ్మేశారు. దీంతో షేర్ల వాల్యూ 15 శాతం పడిపోయింది. అదానీ గ్రీన్ ఎనర్జీ అత్యధికంగా 7.7 శాతం తగ్గి, ఇంట్రాడే కనిష్ట స్థాయి రూ.835కి చేరుకుంది. అదానీ ఎంటర్?ప్రైజెస్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ రెండూ 5.7 శాతం తగ్గి వరుసగా రూ.1,968.20, రూ.872.10 కనిష్ట స్థాయిలను తాకాయి. అదానీ పోర్ట్స్ 4.5 శాతం తగ్గి రూ.1,351కి చేరుకోగా, అదానీ టోటల్ గ్యాస్ 4.1 శాతం తగ్గి రూ.525.60కి చేరుకుంది. అదానీ పవర్ 3 శాతం తగ్గి రూ.136.85 కనిష్ట స్థాయికి చేరుకుంది. సిమెంట్ స్టాక్స్ కూడా ఒత్తిడిలోకి వచ్చాయి. అంబుజా సిమెంట్స్ 2.5 శాతం, ాజజ 1.4 శాతం పడిపోయాయి. ఇది మొత్తం అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌పై పెట్టుబడిదారుల భయాలను సూచిస్తుంది.

**అదానీ గ్రూప్ వర్సెస్**

గౌతమ్, సాగర్ అదానీలకు ఇమెయిల్ ద్వారా అమెరికాలోని వారి న్యాయవాదుల ద్వారా లీగల్ నోటీసులు అందజేయడానికి ూజుజ ఖూ ఫెడరల్ కోర్టు నుండి అనుమతి కోరింది. ఖూ చట్టం సాధారణంగా వ్యక్తికి నేరుగా సమన్లు అందజేయవలసి ఉంటుంది. అయితే భారతదేశంలోని అధికారిక ప్రభుత్వ మార్గాల ద్వారా నోటీసులు అందజేయడంలో పదేపదే ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు చెబుతోంది. నియంత్రణ సంస్థ ప్రకారం గత 14 నెలల్లో రెండుసార్లు భారత న్యాయ మరియు న్యాయ మంత్రిత్వ శాఖ నుండి సహాయం కోరింది, కానీ రెండు అభ్యర్థనలు తిరస్కరణకు గురయ్యాయి. గౌతమ్, సాగర్ అదానీ ఇద్దరికీ ఈ విషయం పూర్తిగా తెలుసు కాబట్టి, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నోటీసు ఇవ్వడం సముచితమని ూజుజ కోర్టుకు తెలిపింది. గౌతమ్ అదానీ జూన్ 2025లో జరిగిన అదానీ గ్రూప్ తో సహా ఈ విషయం గురించి బహిరంగంగా మాట్లాడారు. ఈ కేసు 2020, 2024 మధ్య సౌర ప్రాజెక్టుల కాంట్రాక్టులను పొందేందుకు మొత్తం 250 మిలియన్ డాలర్లకు పైగా లంచం చెల్లించారనే నవంబర్ 20, 2024 నాటి ఆరోపణలకు సంబంధించినది. ఖూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ క్రిమినల్ దర్యాప్తు నిర్వహిస్తుండగా గౌతమ్ అదానీ, అదానీ గ్రీన్ ఎనర్జీ మాజీ వినీత్ జైన్‌లపై సివిల్ కేసును కొనసాగిస్తోంది.

# అతనంటే నాకు పిచ్చి ఇష్టం.. లవ్లీ బాయ్ అంటూ ప్రేమ కురిపించిన జబర్దస్త్ నటి



జబర్దస్త్ ద్వారా పాపులర్ అయిన వారిలో లేడీ కమెడియన్స్ కూడా చాలా మంది ఉన్నారు. జబర్దస్త్ షోలో స్కిట్స్ చేస్తూ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. వారిలో సత్య శ్రీ ఒకరు. జబర్దస్త్ లోనే కాదు పలు సినిమాల్లోనూ నటించింది ఈ చిన్నది. స్టార్ హీరోల సినిమాల్లో కీలక పాత్రల్లో, హీరోయిన్ ఫ్రెండ్స్ పాత్రల్లో నటించింది సత్య శ్రీ. రీసెంట్ గా రిలీజ్ అయిన నవీన్ పోలిశెట్టి నటించిన అనగనగా ఒకరాజు సినిమాలో హీరోయిన్ స్నేహితురాలిగా కనిపించింది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇప్పుడు జబర్దస్త్ నుంచి బయటకు వచ్చి సినిమాల్లో బిజీ అయ్యింది సత్య శ్రీ. కాగా ఈ అమ్మడు ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకుంది. సత్య శ్రీ మాట్లాడుతూ.. తనస్కూల్, కాలేజ్ రోజుల్లో చాలా మంది తనకు ప్రపోజ్ చేశారని, అయితే తాను వాటికి అంగీకరించలేదని ఆమె తెలిపారు. తన తండ్రి, అమ్మమ్మ చాలా స్ట్రిక్ట్, తన కుటుంబం గురించి తెలిసిన తర్వాత ఎవరూ తన వద్దకు వచ్చి మాట్లాడే సాహసం చేసేవారు కాదని సత్య శ్రీ చెప్పుకొచ్చింది. అయితే అప్పట్లో ఒక వ్యక్తి పదే పదే తన వెంటపడగా, తన తండ్రి జోక్యం చేసుకుని అతడిని పిచ్చి కొట్టుడు కొట్టారని, ఆ తర్వాత నుంచి ఆ వ్యక్తి తన జోలికి రాలేదని తెలిపింది. హైదరాబాద్?కు వచ్చిన తర్వాత తనకు ఎవరూ ప్రపోజ్ చేయకపోవడం తనకు ఆశ్చర్యాన్ని కలిగించిందని తెలిపింది.

ఎట్లా ఉండేవాడివి ఇలా మారిపోయావేంటన్న..!!

ప్రస్తుతానికి పెళ్లి చేసుకోవాలనే ఆసక్తి తనకు లేదని సత్య శ్రీ స్పష్టం చేసింది. తన స్నేహితులు , గ్రామీణ ప్రాంతాల్లో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులు తనని ఆలోచింపజేశాయని తెలిపింది. ఆడపిల్లల ఆశలను అణచివేసి పెళ్లిళ్లు చేయడం, చదువులను మధ్యలోనే ఆపేయడం, చిన్న వయసులోనే వివాహాలు చేయడం వంటి సమస్యలు తనని తీవ్రంగా కలిచివేశాయని, మగవాడు సంపాదించాలి, ఆడవాళ్లు పెళ్లి చేసుకోవాలి అనే పాతకాలపు ఆలోచనలను సత్య శ్రీ వెతిరేకించింది. ఆడపిల్లలు కూడా తమ తల్లిదండ్రులను పోషించగలరని, తన కుటుంబానికి తానే దిక్కై చూసుకుంటున్నానని తెలిపింది. పెళ్లిపైన ఆలోచన లేదని.. ప్రస్తుతం తన దృష్టి మొత్తం తన కెరీర్? పైనే ఉందని, ముఖ్యంగా తన చెల్లి పెళ్లి చేయడమే తన ప్రధాన లక్ష్యమని సత్య శ్రీ తెలిపింది. అలాగే తనకు ఇండస్ట్రీలో చాలా మందిలో రామ్ పోతినేని అంటే చాలా ఇష్టమని, ఆయన చాలా లవ్లీ బాయ్ అని తెలిపింది. పండగ చేస్కో సినిమాలో ఆయనతో కలిసి పని చేయడం తనకెంతో ఆనందాన్ని ఇచ్చిందని, ఆ సమయంలో ఒక ఫోటో అడగడానికి కూడా చాలా కష్టపడ్డానని సరదాగా గుర్తు చేసుకుంది.

# ఆ బ్లాక్ బస్టర్ సినిమాను అతను తప్ప మరెవరూ చేయలేరు.. ఓపెన్ గా చెప్పిన సుకుమార్



టాలీవుడ్ క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ ఇప్పుడు పాన్ ఇండియన్ డైరెక్టర్ గా మారారు. వరుసగా సినిమాలు చేస్తూ సక్సెస్ లు అందుకుంటున్నారు. పుష్ప , పుష్ప 2 సినిమాలతో సంచలన విజయాలను అందుకున్నారు సుకుమార్. ఇక ఇప్పుడు సుకుమార్ ఎవరోతో సినిమా చేయనున్నారా అని ఆసక్తి అందరిలో నెలకొంది. ఇదిలా ఉంటే సుకుమార్ ఓ హీరో గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఓ హీరో పై సుకుమార్ ప్రశంసలు కురిపించారు. ఇంతకూ సుకుమార్ చెప్పింది ఎవరి గురించంటే.. సుకుమార్ తెరకెక్కించిన సూపర్ హిట్ సినిమాల్లో రంగస్థలం సినిమా ఒకటి. రామ్ చరణ్ కెరీర్ లో ఈ సినిమా ఓ మైలు రాయిగా నిలిచింది. ఈ సినిమాలో చరణ్ నటనకు అందరూ ఫిదా అయ్యారనే చెప్పాలి. రంగస్థలం సినిమా విడుదలై ఏళ్లయినా, దాని ప్రభావం ఇంకా స్పష్టంగా కనిపిస్తుంది. సుకుమార్ ఓ ఇంటర్వ్యూలో రంగస్థలం సినిమాకు సంబంధించిన అనేక ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. రామ్ చరణ్ వంటి మాస్ హీరోకి కేవలం సైకిల్?పై సాధారణ ఎంట్రీ ఇవ్వాలనే నిర్ణయం వెనుక తన ఆలోచనను సుకుమార్ పంచుకున్నారు. అటువంటి ఇంట్రడక్షన్ వల్ల ప్రేక్షకులు నిరాశపడతారనే ఆలోచన తనకు రాలేదని, అది కథలో భాగంగా, హీరో దేనికోసం వెతుకుతున్నాడనే ఆసక్తి పెంచేలా ఉండాలని కోరుకున్నానని సుకుమార్ తెలిపారు. ఈ సినిమా రామ్ చరణ్ తప్పించి వేరే ఎవరూ చేయలేరు అని సుకుమార్ అన్నారు. చాలా మంది దర్శకులు తమ ప్రతి సినిమా గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటారని, అయితే తన విషయంలో అది వేరు అని ఆయన అన్నారు. ఒక దర్శకుడికి సినిమా పూర్తయిన తర్వాత కూడా, ఆ పాత్రకు మరెవరూ సరిపోలేరని, ఆ ఆర్టిస్ట్ తన మనసును పూర్తిగా ఆక్రమించేశాడని అనిపిస్తే, అది ఆ నటుడి గొప్ప విజయమని సుకుమార్ అభిప్రాయపడ్డారు. ఈ విధంగా రామ్ చరణ్ తనను పూర్తిగా ఆక్యుపై చేశారని ఆయన పేర్కొన్నారు. జూనియర్ ఎన్టీఆర్, మహేష్ బాబు, తారక్ వంటి ఇతర స్టార్లతో రామ్ చరణ్?ను పోల్చడం సరైనది కాదని ఆయన అన్నారు. వివిధ నటులు వివిధ స్క్రిప్ట్?లు, కథలలో పని చేస్తారని, ఒకరి పనిని మరొకరితో పోల్చుకోవడం కరెక్ట్ కాదని ఆయన స్పష్టం చేశారు. వారంతా అద్భుతమైన నటులని సుకుమార్ అన్నారు.



# అల్లు హీరో ఈసారి గట్టిగా ప్లాన్ చేయాల్సిందే..!

**అల్లు ఫ్యామిలీ హీరో అల్లు శిరీష్ కెరీర్ లో సరైన సక్సెస్ లేక సతమతమవుతున్నాడు.**

అల్లు ఫ్యామిలీ హీరో అల్లు శిరీష్ కెరీర్ లో సరైన సక్సెస్ లేక సతమతమవుతున్నాడు. ఓ పక్క అల్లు అర్జున్ హిట్టు మీద హిట్టు కొట్టడమే కాదు పుష్ప రాజ్ పాత్రతో తెలుగు చలన చిత్ర పరిశ్రమలో మొదటి ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డ్ కూడా తీసుకొచ్చాడు. అలాంటి హీరో ఇంట్లో ఉండి కూడా శిరీష్ హీరోగా సక్సెస్ అవ్వలేకపోతున్నాడు. గౌరవం సినిమాతో ఎప్పుడో 2013 లోనే తెరంగేట్రం చేసిన అల్లు శిరీష్ ఎంట్రీ ఇచ్చి పుష్కర కాలం అవుతున్నా కూడా ఇప్పటికీ కెరీర్ స్ట్రాంగ్ చేసుకోలేదు. వెనక అల్లు అరవింద్ లాంటి స్టార్ ప్రొడ్యూసర్ ఉన్నా కూడా శిరీష్ కెరీర్ సక్సెస్ ట్రాక్ ఎక్కకపోవడం విశేషం. రాజా సాబ్ రిలీజ్ డేట్ ఫిక్స్.. అంచనాలు పెంచేసిన మారుతి అల్లు శిరీష్ తన ప్రయత్నాలు తాను చేస్తున్నా కూడా అవేవి ఆడియన్స్ కి ఎక్కట్లేదు. కెరీర్ లో కొత్త జంటతో జస్ట్ ఓకే అనిపించుకున్న శిరీష్, శ్రీరస్తు శుభమస్తు సినిమాతో సక్సెస్ అందుకున్నాడు. ఆ తర్వాత ఒక్క క్షణం, ఏబిసిడి, ఊర్వశివో రాక్షసివో ఇలా చేసిన సినిమాలన్నీ కూడా ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. సినిమా సినిమాకు రెండు మూడేళ్లు గ్యాప్ తీసుకుంటున్నా కూడా సక్సెస్ ఫాం లోకి రావట్లేదు అల్లు శిరీష్. చివరగా లాస్ట్ ఇయర్ బడ్డీతో మరోసారి తన లక్ టెస్ట్ చేసుకున్నాడు అల్లు శిరీష్. ఐతే అల్లు శిరీష్ నెక్స్ట్ సినిమా ప్రయత్నాల్లో ఉన్నారని తెలుస్తుంది. ఈసారి ఒక డిఫరెంట్ అటెంప్ట్ తో ఆడియన్స్ అందరినీ తన వైపుకి తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నాడట. సినిమా స్క్రిప్ట్ దశలోనే సర్ ప్రైజింగ్ గా ఉందని ఫిల్మ్ నగర్ టాక్. ఐతే ఈ సినిమా దర్శకుడు ఎవరు ఎలాంటి కాంబినేషన్ లో సినిమా వస్తుంది అన్న విషయాలు త్వరలో తెలుస్తాయి. %ూశ్రీంశీ =ఝుం% - తెలుసు కదా... టిల్లు మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్ పక్కా..! అల్లు ఫ్యామిలీ హీరోగా శిరీష్ తను కూడా స్టార్ మెటీరియల్ అని ప్రూవ్ చేసుకోవాలని దాదాపు 12 ఏళ్లుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు. ఐతే కరెక్ట్ లైన్ అన్నది దొరక్క ఇన్నాళ్లు ఇబ్బంది పడ్డాడు. ఐతే నెక్స్ట్ సినిమా తన క్యారెక్టరైజేషన్ ఇంకా సినిమా అంతా వేరే లెవెల్ లో ప్లాన్ చేస్తున్నాడట. సో తప్పకుండా ఈ సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని తెలుస్తుంది. మరి అల్లు శిరీష్ నెక్స్ట్ ప్రాజెక్ట్ ఏం అవుతుంది అన్నది చూడాలి.

# నన్ను ఆ హీరో పాప అని పిలుస్తాడు.. చాలా మంది వ్యక్తి అతను.. శ్రీదేవి విజయ్ కుమార్ ఆసక్తికర కామెంట్స్



శ్రీదేవి విజయ్ కుమార్.. తెలుగు సినీప్రియులకు పరిచయం అక్కర్లేని హీరోయిన్. ఒకప్పుడు తెలుగులో విపరీతమైన క్రేజ్ ఉన్న హీరోయిన్. ప్రభాస్ హీరోగా పరిచయం అయిన సినిమా ఈశ్వర్. ఇందులో కథానాయికగా శ్రీదేవి విజయ్ కుమార్ కథానాయికగా నటించింది. ఫస్ట్ మూవీతోనే అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత తెలుగులో నిరీక్షణ సినిమాతో మరోసారి సినీప్రియులను మెప్పించింది. కానీ ఈ బ్యూటీకి అంతగా అవకాశాలు రాలేదు. దీంతో తమిళంలో వరుస సినిమాలు చేస్తూ అక్కడే సెటిల్ అయ్యింది. ప్రస్తుతం టీవీ షోలతో మెప్పిస్తుంది ఈ చిన్నది. పలు టీవీ షోల్లో జడ్జ్ గా కనిపిస్తూ ఆకట్టుకుంటుంది. అలాగే ఇటీవల సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చింది. గతంలో శ్రీదేవి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఈ ఇంటర్వ్యూలో ఆమె ప్రభాస్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ప్రభాస్ చాలా మంచి మనిషి, అందరిని ఆప్యాయంగా పలకరిస్తాడు. అందుకే అతన్ని డార్లింగ్ అని పిలుస్తారు అని శ్రీదేవి తెలిపింది. ప్రభాస్ ఇతరులకు వడ్డించడం అంటే చాలా ఇష్టం. ఆయన చిన్నతనం నుంచే ఉన్న లక్షణం, ఆయన కుటుంబ సభ్యులు కూడా ఇతరులు భోజనం తినడం చూసి సంతోషిస్తారని శ్రీదేవి తెలిపారు. ప్రభాస్ తాను ఎక్కువ ఆహారం తీసుకోకపోయినా, అతిథులు సంతృప్తిగా తినేలా చూస్తారని ఆమె తెలిపారు. ఆయన వంటకాల గురించి వివరించే తీరు చాలా ఆసక్తికరంగా ఉంటుందని శ్రీదేవి గుర్తు చేసుకున్నారు. ప్రభాస్ స్వయంగా నాన్?వెజ్ ప్రియుడని, ఆయనతో కలిసి భోజనం చేసిన రోజులు "కిడ్స్" లాగా చాలా సరదాగా గడిచాయని ఆమె చెప్పారు. ప్రభాస్?తో తనకున్న వ్యక్తిగత అనుబంధం గురించి మాట్లాడుతూ.. ప్రభాస్ తనను శ్రీ లేదా పాప అని పిలిచేవారని, శ్రీదేవి అని ఎప్పుడూ పిలవలేదని తెలిపారు. ప్రభాస్ బాహుబలితో ఒక పాన్ ఇండియా స్టార్?గా మారినప్పటికీ, తామింకా ఒకరితో ఒకరు టచ్?లోనే ఉన్నామని శ్రీదేవి అన్నారు. ఆయన ఎదుగుదల పట్ల ఆమె ఎంతో గర్వంగా ఉందని శ్రీదేవి అన్నారు. ఎవరూ ఊహించని స్థాయిలో ఆయన స్టార్?డమ్ సాధించారని, ఇది ఆయన మంచితనానికి దేవుడిచ్చిన ఆశీర్వాదమని ఆమె అన్నారు. ప్రభాస్ ప్రస్థానం ఒక అందమైన ప్రయాణమని, భవిష్యత్తులో ఆయన ఇంకా గొప్ప విజయాలు సాధిస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభాస్ సినిమాల ఎంపికపై మాట్లాడుతూ, ఆయన ఇమేజ్?ను మాత్రమే దృష్టిలో పెట్టుకోకుండా, సాహో వంటి విభిన్న పాత్రలను ప్రయత్నించడం చాలా గొప్ప విషయమని శ్రీదేవి ప్రశంసించారు ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

## వాళ్లు బ్రెయిన్ వాష్ చేయడం

# వల్లే మళ్లీ ఇండస్ట్రీకి వచ్చా




చైల్డ్ ఆర్టిస్ట్ నిత్యా శెట్టి అందరికీ పరిచయస్తురాలే. కోడి రామకృష్ణ తెరకెక్కించిన దేవుళ్లు సినిమాలో బాల నటిగా నటించి ఎంతో మంచి ప్రశంసలు అందుకున్న నిత్యా ఆ తర్వాత లిటిల్ హార్ట్స్, దాగుడు మూతలు దండాకోర్ తో పాటూ పలు సినిమాల్లో నటించింది. 3 జీబఅవ 2025 12:00 చైల్డ్ ఆర్టిస్ట్ నిత్యా శెట్టి అందరికీ పరిచయస్తురాలే. కోడి రామకృష్ణ తెరకెక్కించిన దేవుళ్లు సినిమాలో బాల నటిగా నటించి ఎంతో మంచి ప్రశంసలు అందుకున్న నిత్యా ఆ తర్వాత లిటిల్ హార్ట్స్, దాగుడు మూతలు దండాకోర్ తో పాటూ పలు సినిమాల్లో నటించింది. ఆ తర్వాత హీరోయిన్ గా మారి నువ్వు తోపురా, ఓ పిట్టకథ లాంటి సినిమాలు చేసింది. తెలుగులో పాటూ కోలీవుడ్ లో కూడా నిత్యా సినిమాలు చేసింది. అక్కడ కూడా బాలనటిగా కొన్ని సినిమాలు చేసింది. చిన్నప్పుడు బాలనటిగా పలు సినిమాలు చేసిన నిత్యా ఆ తర్వాత చదువుల కోసం తన యాక్టింగ్ కెరీర్ కు ఫుల్ స్టాప్ పెట్టింది. బాగా చదివి జాబ్ కూడా చేసిందట. ఈ విషయాన్ని స్వయంగా నిత్యా శెట్టి రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. - తెలుసు కదా... టిల్లు మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్ పక్కా..! తాను చిన్నగా ఉన్నప్పుడు మొదట్లో డాక్టర్ అవాలనుకుందట నిత్యా. కానీ తన చుట్టాల్లో ఒక డాక్టర్ ఉన్నారట. అతను డాక్టర్ అంటే లైఫ్ లాంగ్ చదువుతూనే ఉండాలని చెప్పడంతో దాన్ని వదిలేసి బిటెక్ లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ చేశానని చెప్పింది. చదువయ్యాక కూడా తనకు యాక్టర్ అవాలనే ఆసక్తి కానీ, ఆలోచన కానీ లేదని నిత్యా శెట్టి తెలిపింది. అందుకే స్టడీస్ అయిపోయాక ఇన్ఫోసిస్ లో జాబ్ వస్తే మైసూర్ వెళ్లి జాబ్ లో జాయిన్ అయ్యానని, జాబ్ చేస్తూనే ఇస్రో ఎగ్జామ్ కూడా రాసి పాసయ్యానని, ఇస్రోలో ఆఫర్ వస్తే వద్దనుకుని ఇన్ఫోసిస్‌లోనే ఉండిపోయానని, ఇన్ఫోసిస్ లో ఎంప్లాయ్ అవార్డ్స్ కూడా అందుకున్నానని, అక్కడ ఆఫీస్ లో ని కొలీగ్స్ నువ్వు ఒకప్పుడు ఆర్టిస్టువి కదా సినిమాలు చేసుకోవచ్చు కదా అని బ్రెయిన్ వాష్ చేయడంతో జాబ్ కు రిజైన్ చేసి ఇండస్ట్రీకి వచ్చానని చెప్పుకొచ్చింది నిత్యా.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 , vijethatelugudaily@gmail.com